ఆదివారం
గత వారం చిత్రం పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ  : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

31-8-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 213 పేజీలు: 12 వెల: 6.50

బిజెపిలో చేరిన మాజీ సిఎం చంపయ్ సోరెన్

9లో

మహిళాభద్రత చట్టాలు కఠినంగా అమలు: రాజ్‌నాథ్

# ప్రతి ఒక్కరు రెండు మొక్కలు

యేటా నాటితేనే ప్రకృతిసమతుల్యం

డ్రోన్ల ద్వారా విత్తనాలు చల్లుతాం

రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటడమే లక్ష్యం

ఎకోపార్కులో మొక్కలు నాటి వనమహోత్సవం ప్రారంభించిన సిఎం చంద్రబాబు

మొక్కలు నాటిన డి.సిఎం పవన్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



శుక్రవారం మంగళగిరి ఎకో పార్కులో మొక్కలు నాటే కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** మొక్కలు ప్రకృతి సమతుల్యతకు ఎంతగానో సహకరిస్తాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.ప్రతి ఒక్కరు విధిగా ఏటా రెండు మొక్కలు నాటాలన్నారు.రాజధాని ప్రాంతంలోని ఎకో పార్కు ప్రాంతం పర్యాటకంగాను అభివృద్ధి చెందాలన్నారు.మంగళగిరి ఎయిమ్స్ వద్ద ఎకో పార్కు వనమహోత్సవాన్ని సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి ప్రారంభించారు. ఎకో పార్కులో మొక్కలునాటి వన మహోత్సవాన్ని ప్రారంభించా >>2

## బాలికల హాస్టల్ వాష్‌రూమ్‌లో సీక్రెట్ కెమెరాలు!

# విద్యార్థినుల ఆందోళన

తక్షణమే విచారణకు సిఎం చంద్రబాబు ఆదేశం

విద్యార్థినుల నుంచి సమాచారం సేకరించిన మంత్రి కొల్లు రవీంద్ర

నిందితులను కఠినంగా శిక్షించాలని మంత్రి ఆదేశం

న్యూడ్ వీడియోలు విక్రయిస్తున్న ఓ విద్యార్థిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

విచారణ నిష్పాక్షికంగా జరగాలని ఆదేశించిన మంత్రి లోకేష్



శుక్రవారం గుడ్లవల్లేరులోని ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థినిలు

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా గుడ్లవల్లేరులోని ఇంజినీరింగ్ కళాశాలలో సీక్రెట్ కెమెరాలు ఉన్నాయనే అంశం సంచలనంగా మారింది.గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలోని బాలికల హస్టల్ వాష్‌రూమ్‌లో సీక్రెట్ కెమెరాలు పెట్టారని విద్యార్థినిలు ఆరోపిస్తున్నారు.వారు ఈ వ్యవహారంపై ప్రిన్సిపాల్,వార్డెన్‌కు సమాచారం అందించారు.అప్పటి నుంచి వారు ఆందోళన చేపట్టారు. శుక్రవారం ఉదయం వరకు కళాశాలల్లో ఆందోళన కొనసాగింది.ఆ తరువాత వారు కళాశాలలో నిరసనకు దిగారు.ఈ వ్యవహారం రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించింది.ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఈ విషయంపై స్పందించారు.హస్టల్‌లో రహస్య కెమెరాలు ఉన్నాయనే విద్యార్థినీల ఆందోళనపై విచారణ జరపాలని ఆదేశించారు.తక్షణమే జిల్లా మంత్రి కొల్లు రవీంద్రతో పాటు జిల్లా కలెక్టర్,ఎస్పీలను ఘటనా స్థలానికి వెళ్ళాలని ఆదేశించారు.ఈ విషయంలో పారదర్శకత లోపిస్తే తీవ్రంగా స్పందించాల్సి వస్తుందని ఆయన అధికారులను హెచ్చరించారు. నిందితులను వదిలిపెట్టవద్దని ఆదేశించారు. ఈ ఘటనపై ప్రతి మూడుగంటలకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.విద్యార్థినీల ఆవేదన,ఆందోళనను గుర్తించాలన్నారు.ఈ విషయంలో నేరం రుజువైతే నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.ఈ నేపథ్యంలో కళాశాలకు చెందిన >>2



కర్రి పద్మశ్రీ, బల్లి కల్యాణ్ చక్రవర్తి

## వైఎస్సార్సీకి మరో ఇద్దరు ఎమ్మెల్సీలు రాజీనామా?

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీకి మరో ఇద్దరు శాసనమండలి సభ్యులు రాజీనామా చేయనున్నట్లు కీలక సమాచారం,వారు తమ రాజీనామా పత్రాలను మాజీ సీఎం జగన్‌కు పంపించేందుకు సన్నద్ధమవుతున్నారు. శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ, బల్లి కల్యాణ్ చక్రవర్తి తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు సమాచారం.వీరితో పాటు వారి అనుచరులు రాజీనామా సిద్ధమయ్యారంటున్నారు.వారంతా ఈ సాయంత్రం,లేదా శనివారం ఏ పార్టీలో చేరేది వెల్లడిస్తారని సమాచారం.గురువారం వైకాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీలు మోపీదేవి వెంకటరమణ, బీదమస్తాన్‌రావులు తమ పదవులకు >>2



పిల్లి సుభాష్, అయోధ్య రామిరెడ్డి

## పార్టీ మారే ప్రసక్తి లేదు..

ఎంపీలు పిల్లిసుభాష్, అయోధ్య రామిరెడ్డి

**విజయవాడ,,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** తాము వైకాంగ్రెస్ పార్టీని వదిలిపెడుతు న్నట్లు వస్తున్న కథనాలు నిజంకాదని ఆ పార్టీకిచెందిన రాజ్యసభ సభ్యులు పిల్లి >>2

## తల్లిదండ్రుల అండగా..

# బడిబాట నిండుగా!



శుక్రవారం చంద్రంపాలెం జెడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

విశాఖ చంద్రంపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మంత్రి లోకేష్ మాటా మంతీ

విద్యార్థుల పురోగతిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం పెంచుతాం

మరుగుదొడ్ల నిర్వహణలో లోపాలను గుర్తించిన మంత్రి, వెంటనే అధికారులకు ఆదేశం

**విశాఖపట్నం,ఆగస్టు 30,ప్రభాతవార్త:** బడిబాట కార్యక్రమంలో భాగంగా విశాఖలోని చంద్రంపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారాలోకేష్ ఆకస్మికంగా తనిఖీ చేసారు.ముందుగా పాఠశాలకు విచ్చేసిన మంత్రికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పుష్పగుచ్చాలతోభారీగా స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలోని సరస్వతీదేవి విగ్రహానికి మంత్రి పూల మాల వేసారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. నెల్సన్ మండేలా గురించి తెలుసా? అని విద్యార్థులను మంత్రి ప్రశ్నించారు. చంద్రంపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతన్న వివిధసెక్షన్లను మంత్రి తనిఖీ చేసారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెల్సుకున్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద పాఠశాల అని, ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఐటివంటి ప్రముఖ విద్యాసంస్థల్లో సీట్లు పొందారని మంత్రివారిని ఉత్తేజపరిచారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలను ఈ సందర్భంగా మంత్రి పరిశీలించారు. ఓ విద్యార్థినిని టెక్స్ట్ బుక్ చూసి ఓ పేరా చదవమన్నారు. ఇంగ్లీషును చదవగలుగుతావా అని సదరు విద్యార్థినిని అడిగారు. దీంతో ఆ విద్యార్థి టెక్స్టుబుక్‌లోని ఓ పేరా చదివి వినిపించింది. చదివి ఏం అర్థం చేసుకున్నావని, అర్థం చేసుకున్నది తెలుగులోనైనా చెప్పాలని మంత్రి సూచించారు. తెలుగులో చదివేందుకు తాను ఇబ్బందులు పడ్డ విషయాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. పేరా >>2

## విషం చిమ్మే మొక్కలు నాటకండి..

కోనో కార్పస్ ప్రమాదకరం..

వాటిని నిషేధించేందుకు చర్యలు

వనమహోత్సవం సందర్భంగా పవన్ సందేశం


**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యావరణం. జనారోగ్యంపై తీవ్ర విషప్రభావం చూపిస్తున్న విదేశీ జాతుల మొక్కల పెంపకాన్ని మానేయాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.వనమహోత్సవాల సందర్భంగా ఆయన వీడియో ద్వారా ప్రజలకు సందేశాన్ని విడుదల చేసారు.రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వనమహోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన సూచించారు.దేశీయ మొక్కల పచ్చదనంతో రాష్ట్రం కళకళలాడాలన్నారు.అన్య జాతుల మొక్కలను పెంచడం మానేద్దామన్నారు.,దేశవాళీ జాతుల మొక్కలే పర్యావరణానికి నేస్తాలన్నారు.వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.అరబ్ దేశాలే కోనో కార్పస్ మొక్కలను వద్దనుకున్నాయి.పచ్చదనం కోసం ఆ జాతి మొక్కలను అక్కడ ఎక్కువగా పెంచారు. తరువాత వాటి వలన కలుగుతున్న అనర్థాలను, దుష్ప్రభావం అర్థం చేసుకొని ఈ మొక్కలను వద్దనుకుని నిషేదించాయి.దీని వల్ల జరిగే అనర్థాలు అధికంగా ఉన్నాయన్నారు.భూగర్భ జలసంపదను ఎక్కువగా వినియోగించుకోవడంతో పాటు చుట్టుపక్కల ఉన్నవారికి శ్వాస సంబంధ సమస్యలు వస్తాయి,కోనోకార్పస్ మొక్కను పశువులు తినవు,పక్షులు గూడు పెట్టుకోవు, చెట్లకు ఆశ్రయించే క్రిమికీటకాలు రావు,పక్షులే దూరంగా ఉండే ఈ మొక్కలను మనం పెంచుకోవడం సరికాదు. ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా ఈ మొక్కను నాటడం మానేయాలన్నారు.మన దేశంలోను తెలంగాణా, కర్ణాకట, గుజరాత్, అస్సాం ప్రభుత్వాలు సైతం కోనోకార్పస్‌పై నిషేదం విధించాయి.వాటిని మన దేశంలోను నిషేదించే దిశలో చర్యలు తీసుకుంటామన్నారు.అందరికి మేలు చేసే మొక్కలే మన నేస్తాలు అన్నారు.ప్రతి ఒక్కరు మొక్కలు పెంచడం బాధ్యతగా స్వీకరించాలన్నారు.విధిగా ప్రతి ఇంట్లో ఒక్క మొక్క ఉండాలన్నారు.వన మహోత్సవం రాష్ట్రమంతటా విజయవంతంగా జరుగుతుందన్నారు.

**పారదర్శక పాలనకు సాక్ష్యం జీఓఐఆర్ వెబ్‌సైట్**

పారదర్శక పాలనకు సాక్ష్యం జీఓఐఆర్ వెబ్‌సైట్‌ను పునరుద్ధరించామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రభుత్వంలో ఏం జరుగుతుందో, ఏ >>2

## అన్ని జిల్లాలకు ప్రత్యేక అధికారులు

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** జిల్లాల్లో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 26 జిల్లాలకు 26 మంది ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం నియమించింది. జిల్లాల వారిగా గమనిస్తే ఎన్టీఆర్‌కు జయలక్ష్మి, ఏలూరుకు శశిభూషణ్, అనంతపురానికి కాంతి లాల్‌దండే, విశాఖకు సౌరభ్‌గౌర్, పార్వతీపురం మన్యంకు కోన శశిధర్, పశ్చిమగోదావరికి బాబు.ఏ,సత్యసాయి జిల్లాకు యువరాజ్,చిత్తూరుకు ఎంఎం నాయక్,కర్నూలుకు హర్షవర్ధన్, నంద్యాలకు పోలా భాస్కర్, శ్రీకాకుళంకు ప్రవీణ్‌కుమార్, బాపట్లకు ఎంవీ శేషగిరిబాబు, అల్లూరికి కన్నబాబు, తిరుపతికి సత్యనారాయణ, విజయనగరానికి వినయ్‌చంద్, అన్నమయ్యకు సూర్యకుమారి, పల్నాడుకు రేఖారాణి, కాకినాడకు వీర పాండియన్, నెల్లూరుకు హరికిరణ్,అనకాపల్లికి చెరుకూరి శ్రీధర్, ప్రకాశంకు గంధం చంద్రుడు, కడపకు కేవీఎన్ చక్రధర్‌బాబు, తూర్పు గోదావరికి హరినారాయణ, కోనసీమ అంబేద్కర్‌కు లత్కర్ శ్రీకేష్ బాలాజీరావు, కృష్ణాకు విజయరామరాజు, గుంటూరు మల్లిఖార్జున నియమితులయ్యారు.



## సత్తా చాటిన సాదియా

ప్రపంచ జూనియర్ పవర్‌లిఫ్టింగ్‌లో ఎగిరిన తెలుగు బావుటా

**విజయవాడ.ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ సబ్ జూనియర్, జూనియర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఏపీ అమ్మాయి షేక్ సాదియా అల్మాస్ తెలుగుకేతనాన్ని ఎగురవేసింది. మాల్టాలో జరుగుతున్న ఈ పోటీల్లో గురువారం జూనియర్ అమ్మాయిల 57కిలోల విభాగంలో ఆమె స్వర్ణాన్ని స్వంతం చేసుకుంది. గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన ఆమె స్క్వాట్(190 కిలోలు)లో పసిడి ప్రదర్శన చేసింది. బెంచ్‌ప్రెస్‌లో 97.5కిలోలెత్తింది. డెడ్‌లిఫ్ట్(175)లో రెండవ స్థానంలో నిలిచింది. ఓవరాల్‌గా 462.5 కిలోల బరువెత్తి బంగారు పతకం దక్కించుకుంది.ఛాంపియన్‌గా నిలిచిన సాదియా ప్రదర్శనపట్ల విద్య, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ సంతోషం వ్యక్తం చేశారు. >>2




## జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని

**నెల్లూరు అర్బన్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** జిల్లాలోని తీరప్రాంత మత్స్యకారుల చిరకాల కోరికను నెరవేరుస్తూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను వర్చువల్ విధానంలో మహారాష్ట్రలోని పాల్ఘర్ నుండి శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జడ్పి ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, కావలి శాసన సభ్యులు డివి కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కె. కార్తిక్ కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో 288.8 కోట్ల వ్యయంతో 76.89 ఎకరాల్లో నిర్మించిన ఫిషింగ్ హార్బర్‌ను భారత ప్రధాని >>2



శుక్రవారం విజయవాడ సిపిని కలిసిన నటి కాదంబరి జత్వానీ

అప్పటి సిపి క్రాంతిరాణా, డిసిపి విశాల్ గున్నీ, అప్పటి ఇంటిలిజెన్స్ అధికారి సీతారామాంజనేయులుపై వెల్లువెత్తిన ఆరోపణలు

## నటి కాదంబరి కేసులో

# ఐపిఎస్‌ల చుట్టూ బిగుస్తున్న ఉచ్చు!

**విజయవాడ క్రైం,ఆగస్టు 30,ప్రభాతవార్త:** ముంబయి సినీ నటి కాదంబరి జత్వానీ కేసు విషయంలో ముగ్గురు ఐపిఎస్‌లకు ఉచ్చు బిగుస్తున్నట్లు సమాచారం.వీరిలో అప్పటి విజయవాడ సిపి క్రాంతి రాణా టాటా,డిసిపి విశాల్‌గున్ని,అప్పటి ఇంటలిజెన్స్ అధికారి సీతారామాంజనేయులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముంబాయి సినీ నటి కాదంబరి జత్వానీని వైసిపి పెద్దల ఆదేశాల మేరకు తప్పుడు కేసు సృష్టించి అరెస్ట్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం దీనిపై సమగ్ర విచారణకు ఆదేశించింది. విచారణాధికారిగా విజయవాడ ఎసిపి స్రవంతిరాయ్‌ను నియమించిన విషయం >>2

31-8pg2exHMNWJQE.qxd:31-8pg2exHMNWJQE.qxd 01/01/01 9:47 AM Page 1




గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినులను విచారిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

# విద్యార్థినుల ఆందోళన

>> బీటెక్ విద్యార్థి న్యూడ్ వీడియోలు విక్రయిస్తున్నాడంటూ విద్యార్థినిలకు మద్దతుగా విద్యార్థులు ఆరోపించారు. అంతే కాకుండా ఆ విద్యార్థిపైకి దాడికి దిగారు. ఈ లోగా అక్కడి చేరుకున్న పోలీసులు వారిని అదుపు చేసారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఫైనల్ బిటెక్ విద్యార్థి విజయ్‌ని అదుపులోకి తీసుకున్నారు. అతడి ల్యాప్‌ట్యాప్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. కెమెరా ఏర్పాటులో విజయ్‌కు మరో విద్యార్థిని సహకరిస్తోందంటే "ఎక్స్" వేదికగా విద్యార్థులు పోస్టులు పెట్టారు. వారం కితమే ఈ ఘటన వెలుగు చూసినా యాజమాన్యం పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు ఆదేశాలను అనుసరించి జిల్లా కలెక్టర్ డికే బాలాజీ, ఎస్పీ గంగాధర్‌రావు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంఎల్‌ఏ కాగిత కృష్ణప్రసాద్, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు వాస్తవ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలకు అండగా ఉంటామని వెల్లడించారు. ఈ ఘటనపై మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ స్పందించారు. విచారణాధికారులను నిష్పాక్షికంగా విచారణ జరపాలని ఆదేశించారు. డీజీపీ సిహెచ్ ద్వారకా తిరుమలరావు పోలీసుల అదుపులో వున్నవారిని క్షణంగా విచారించాలని ఆదేశించారు. ఈ అంశంపై ఎక్స్ వేదికగా పోస్టింగ్‌లు వచ్చిన సందర్భంలో ఎందుకు కళాశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం స్పందించలేదనే విషయంపై ఆరా తీయాలన్నారు. ఈ ఘటనపై విచారణకు గుడవాడ క్రైమ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమణమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటయింది. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసామని కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్‌రావు తెలిపారు. అయితే తమ పరిశీలనలో వాష్‌రూమ్‌లో రహస్య కెమెరాలు కన్పించలేదన్నారు. మూడు రోజులుగా విద్యార్థినీల ఈ విషయాన్ని వెల్లడి చేసిన క్రమంలో నిందితులు జాగ్రత్త పరచవచ్చునన్నారు. కొంతమంది అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తామన్నారు. ఇక ఈ కేసులో దోషులను వదిలేది లేదని, వారి చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు హామీతో విద్యార్థినీలు ఈ సాయంత్రం ఆందోళన విరమించారు.

**గుడ్లవల్లేరు ఘటనపై పాస్ట్ ట్రాక్ విచారణ జరపాలి: వైఎస్ షర్మిల**

గుడ్లవల్లేరు విద్యార్థినీలను హస్టల్లో రహస్య కెమెరాల పెట్టారన్న ఘటనపై ప్రభుత్వం స్పందించి వెంటనే పాస్ట్ ట్రాక్ విచారణ జరపాలని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల 'ఎక్' వేదికగా స్పందించారు. ఈ అంశంపై మూడు రోజులు ముందు నుంచే విద్యార్థినిలు యాజమాన్యానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం దారుణమన్నారు.

# పార్టీ మారే ప్రసక్తి లేదు..

>> సుభాష్ చంద్రబోస్, ఆళ్ళ ఆయోధ్య రామిరెడ్డి స్పష్టం చేసారు.

తాము ఎటువంటి పరిస్థితుల్లోనైనా తమ నేత జగన్‌తో ముందుకు అడుగులు వేస్తామన్నారు. చంద్రబాబు విష ప్రచారం, మరి కొన్ని కుట్రల వల్ల అధికారాన్ని తమ పార్టీ కోల్పోయిందన్నారు. రాజకీయాల్లో జయాపజయాలు సహజమన్నారు. రెండున్నర నెలల్లోనే చంద్రబాబు పాలనలో డొల్లతనం బయటపడిందన్నారు. ప్రజలు ఈ వాస్తవాన్ని గుర్తించారన్నారు. రఘునాధ్‌రెడ్డి, గొల్లబాబు రావులు తమతోనే ఉన్నారన్నారు. రాజకీయాల్లో తమందరికి వైఎస్సార్సీపీ రాజకీయ భవిష్యత్తును ఇచ్చిందన్నారు.

పార్టీకి వెన్నుపోటు పొడిచే అనైతికత తమకు లెదన్నారు.

రాష్ట్రంలో తమ పార్టీ బలీయంగా ఉన్న విషయం మరచిపోవద్దన్నారు.

# తల్లిదండ్రుల అండగా.. బడిబాట నిండుగా!

>> గ్రాఫ్‌లో ఏం అర్థమయ్యిందని తరగతిలోని విద్యార్థులను అడిగారు. సదరు పేరాలో ఉన్న సౌతాఫ్రికా అంటే ఏమిటని, నెల్సన్ మండేలా గురించి తెలుసా అని మంత్రి ప్రశ్నించారు. విద్యార్థులంతా సౌతాఫ్రికా అంటే దేశమని చెప్పారు. మనకు జాతిపత మహాత్మాగాంధీ ఎలానో నెల్లన్ మండేలా కూడా స్వాతంత్ర్య సమరయోధుడని మంత్రి వివరించారు. బ్యూటీ ఆఫ్ డెమోక్రసీ ఏమిటో తెలుసా అని ప్రశ్నించారు. విద్యార్థుల ప్రొగ్రేషన్‌లో తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి తల్లిదండ్రుల నుంచి కూడా ఫీడ్‌బ్యాక్ తీసుకుంటామన్నారు.

**విద్యార్థుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న మంత్రి:** పాఠశాలలో ఉన్న ఆటస్థలం సరిగా లేదనే విషయాన్ని మంత్రి గుర్తించారు. వర్షంకారణంగా నీరు నిలవడాన్ని గమనించారు. సదరు క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పాఠశాలలో మెరుగుపర్చాల్సిన సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెల్సుకున్నారు. పాఠశాలకు వచ్చేందుకు మెయిన్‌రోడ్డు దాటాల్సి వసో_ందని, ఫ్లైఓవర్ నిర్మించాలని ఓ విద్యార్థి అడిగారు. పరిశీలిస్తామని మంత్రి హామి ఇచ్చారు. కమ్యూనిటీ హాల్, పెద్ద లైబ్రరీ నిర్మించాలని మరో ఇద్దరు విద్యార్థులు అడిగారు. పాఠశాలలో సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ ఉన్నాయని, ఇంగ్లీషు ల్యాబ్ కావాలని విద్యార్థులు కోరారు సైన్స్ ల్యాబ్‌లో ఎక్విప్‌మెంట్స్ ఉన్నాయా, ప్రోగ్రామింగ్ ఎవరైనా నేర్చుకున్నారా, బైజూస్ కంటెంట్ ఎలాఉంది, టివిలు పనిచేసుతన్నాయా అని మంత్రి ఆరా తీశారు. ఉపాధ్యాయులు సరిగా పాఠాలు భోధిస్తున్నారా, స్కూల్ బ్యాగులు, పాఠ్యపుస్తకాలు, బూట్ల నాణ్యత ఏ విధంగా ఉందని అడిగి తెల్సుకున్నారు. బాగున్నాయని ముక్త కంఠంతో విద్యార్థులు సమాధానం ఇచ్చారు.

**మరుగుదొడ్ల నిర్వహణలో లోపాలను గుర్తించిన లోకేష్:** పాఠశాలలో బాలురు, బాలికలు వినియోగిస్తున్న మరుగుదొడ్లను మంత్రి స్వయంగా పరిశీలించారు. ఫ్లోర్ అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించారు. పాఠశాలలో తాగునీరు అందించడంతో పాటు మరుగుదొడ్లలోనీటి సరఫరా మెరుగుపర్చాలని, బాలిక మరుగుదొడ్లకు సరైన డోర్లు లేవనే విషయాన్ని విద్యార్థినిలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పారిశుధ్యకార్మికులను, ఆయాలను వివరాలు అడిగి తెల్సుకున్నారు. ఎంత మంది విద్యార్థులకు ఎన్ని మరుగుదొడ్లు ఉన్నాయని ఆరా తీశారు. బాురు మరుగుదొడ్లు సరిగా లేవన్నారు. సాధ్యమైనంత త్వరగా మరుగుదొడ్లకు మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు.

**పులిహోర కర్రీ గట్టిగా ఉంది:** మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులను మంత్రి నారాలోకేష్ వివరాలు అడిగి తెల్సుకున్నారు. పులిహోరాలో కర్రీ గట్టిగా ఉంటోందని, ఒక్కోసారి పులుపుగా వస్తోందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గుడ్లు కావాలా, రాగి జావ కావాల అని విద్యార్థులను సరదాగా అడిగారు. తరగతి గదిలో గోడలపై మెటీరియల్ ఎవరు తయారుచేశారని అడిగారు. తామే తయారుచేసామని విద్యార్థులు చెప్పగా వెరీగుడ్ అని కొనియాడారు. భవిష్యత్‌లో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా మంత్రి నారాలోకేష్ ఆకాంక్షించారు.

విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం పాఠశాల ఆవరణలోని ఎపిజె అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# వైఎస్సార్సీకి మరో ఇద్దరు ఎమ్మెల్సీలు రాజీనామా?

>> రాజీనామాలు ఇచ్చారు. వారి బాటలోనే ఆరుగురు వైకాంగ్రెస్ ఎంపీలు పార్టీకి పదవులకు రాజీనామా చేస్తున్నట్లు సమాచారం. వీరిలో కొందరు బిజెపి, టీడీపీపార్టీల్లో చేరే అవకాశం ఉందంటున్నారు. రాజ్యసభలో నిన్నటివరకు 12మందిఎంపీలు ఉండే వారు. ప్రస్తుతం ఆ సంఖ్యకు 10కి చేరింది. మరో ఆరుగురు వైకాంగ్రెస్‌ను వీడితే ఆ బలం నాలుగు పడిపోయే అవకాశం ఉంది.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

**విజయవాడ, ఆగస్టు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళాఖాతంలో గురువారం ఏర్పడిన అల్పపీడనం శుక్రవారం నాటికి మరింత బలపడనుంది. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాల వైపు పయనిస్తూ రెండు రోజుల్లో వాయుగుండంగా మారే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్ర సంచాలకులు స్టెల్లా పేర్కొన్నారు. దీని ప్రభావంతో శుక్ర, శని వారాల్లో ఉత్తర కోస్తాలో భారీ నుండి అతి భలారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు, రాయలసీమలో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని అంచా వేస్తున్నారు. ఆదివారం వరకు సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని హెచ్చరికలు జారీ చేశారు. కోస్తా తీరం వెంబడి గంటకు 44 నుండి 55 కి.మీల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర సహాయం కోసం 1070,112,18004250101 నెంబర్లలో సంప్రదించాలన్నారు.


శుక్రవారం మొక్కల సంరక్షణపై ప్రతిజ్ఞ చేస్తున్న సీఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ తదతరులు

# ప్రతి ఒక్కరు రెండు మొక్కలు

>> రు. ఎకో పార్కుకు చేరుకున్న సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్వాగతం పలికారు. చెట్ల మధ్య డిప్యూటీ సీఎం, కేంద్ర మంత్రితో కలిసి సీఎం చంద్రబాబు నడిచారు. వారితో కలిసి చంద్రబాబు వేప, రావి చెట్లును నాటారు. చెట్లు, మొక్కల జాతులను అడిగి సీఎం, డిప్యూటీ సీఎంలు అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఎకో పార్కులో ఏర్పాటు చేసిన వివిధ పక్షిజాతుల ఫోటోలను తిలకించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మొక్కల పెంపకాన్ని బాధ్యతగా స్వీకరిస్తామని, హరిత వనాలను పరిరక్షిస్తామని ప్రతిన కార్యక్రమంగా జరిగింది. సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ వనమహోత్సవం ఎంతో మహత్తరమైన కార్యక్రమం అన్నారు. పచ్చదనం ఆవశ్యకతను విద్యార్థులంతా గ్రహించాలన్నారు. రాష్ట్రంలో పచ్చదనం 50 శాతానికి పెరగాలన్నారు. తనకు ఎంతో ఇష్టమైన కార్యక్రమం వనమహోత్సవం అన్నారు. ఒకప్పుడు ఇంకుడు గుంతలు తవ్వితే చాలా మంది ఎగతాళి చేసారన్నారు. భూగర్భజలాలు పెరగాలంటే ఇంకుడు గుంతలు చాలా అవసరమన్నారు. పవన్ కల్యాణ్ వద్ద అటవీ, నరేగా శాఖలు ఉన్నాయి. రెండు శాఖల సాయంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అటవీ ప్రాంతం క్రమంగా తగ్గుతుంది. మొక్కలు పెంపకాన్ని ప్రోత్సహించే విద్యార్థులకు అవార్డులు ఇస్తామన్నారు. పర్యావరణంలో పెను మార్పులు వస్తున్నాయి. భూతాపం, కాలుష్యం బాగా పెరుగుతున్నాయి. పర్యావరణ పరిరోణపై అందరు అవగాహన పెంచుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయంలో నదులు, చెరువులు, కొండలను ధ్వంసం చేసారు. బ్రహ్మంగారు నివసించిన రవ్వలకొండను కుడా తవ్వేశారు. గత ప్రభుత్వం వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేసింది. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంగా తీసుకెళ్తాం. మిషన్ హరితాంధ్రప్రదేశ్‌కు 2014లోనే శ్రీకారం చుట్టామన్నారు. డ్రోన్స్‌తో సీడ్ బాల్స్ వేసే కార్యక్రమాలు చేపడతామన్నారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలో నగరవనాలు ఏర్పాటు చేస్తామన్నారు. జపాన్‌లోని మియావకీ విధానంలో పచ్చదనం పెంచుతామన్నారు. రాష్ట్రంలో 37 ఎకో కేంద్రాలను పెంచుతామన్నారు. గత ప్రభుత్వంలో రాక్షసత్వం పెచ్చుమీరి సాగిందన్నారు. బాధ్యతాయుతమైన ఐపిఎస్ అధికారులు, కేబినేట్‌హోదా కలిగిన వారు ఒక ముంబాయినటిని వేధించారన్నారు. అన్నింటికి మూల్యం చెల్లిస్తారన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ సహజ అందాలతో వచ్చే అనుభూతి ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. చెట్లు పెంచడాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని కోరారు, దాదాపు కోటి మొక్కలు నాటే ప్రయత్నాన్ని శాఖాపరంగా చేస్తున్నామన్నారు. ప్రస్తుతం 29శాతం ఉన్న పచ్చదనాన్ని50 శాతానికి తీసుకుని వెళ్ళే దిశగా కృషిచేస్తున్నామన్నారు. ఈ మహాయజ్ఞాన్ని సామాజిక బాధ్యతగా తీసుకుని, ప్రతి ఒక్కరు కలిసి రావాలన్నారు. గత ప్రభుత్వం ఇష్టారీతిన చెట్లు నరికేసిందన్నారు. చెట్టుని కూల్చటం తెలిక, పెంచడం కష్టమని ప్రతి ఒక్కరు గ్రహించాల ని కేంద్రమంత్రిపెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఏ తెనాలి శ్రావణ్ కుమార్, ఎమ్మెల్సీ ఏసురత్నం, అటవీశాఖ ప్రత్యేక కార్యదర్శి అనంతరాము, అటవీశాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శిచిరంజీవి చౌదరి. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**రాష్ట్రమంతటా ఘనంగా వనమహోత్సవాలు**

రాష్ట్రమంతా ఘనంగా వనమహోత్సవాలు జరిగాయి, ఆయా జిల్లాలో మంత్రులు కొలసుపార్ధ సారధి, సవిత, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, కింజరపు అచ్చెన్న నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, సంధ్యారాణి. రాంప్రసాద్. గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# విషం చిమ్మే మొక్కలు నాటకండి..

>> ఉత్తర్వులు వెలువడుతున్నాయో తెలుసుకోవడం ప్రజల హక్కు అన్నారు. ఎక్స్ సామాజిక వేదికగా ఆయన ఈ విషయం వెల్లడిస్తూ ప్రభుత్వ శాఖలు వెలువరించే ఉత్తర్వులను ప్రజలకు ఎప్పటికప్పుడు చూసుకోవచ్చునన్నారు. గత పాలకులు వాటిని రహస్యంగా ఉంచి ప్రజలకు సమాచారం లేకుండా చేసారు. మన ప్రభుత్వం ఈ నియంతృత్వ పాలనను తోసిపుచ్చింది.

# ఎగిరిన తెలుగు బావుటా

>> ప్రపంచ వేదికపై మంగళగిరి ఖ్యాతి నిలిపినఆమె మరిన్ని పతకాలు సాధించిలని ఎక్స్‌లో అబినందించారు. క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సాధియాను ప్రత్యేకంగా అభినం దించారు. ఆమెకు ప్రభుత్వపరంగా మరింత ప్రోత్సాహం ఇస్తామని ప్రకటించారు.

# వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని

>> జాతికి అంకితం చేశారన్నారు. అదే విధంగా ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం (పిఎంఎంఎస్‌వై) ద్వారా స్థానికంగా ఉన్న మత్స్యకారులు జాయిన్ లయబిలిటీ గ్రూప్‌గా ఏర్పడితే, కేవలం 10 శాతం లబ్ధిదారులు భరించేలా మిగిలిన మొత్తం బ్యాంకుల ద్వారా రుణాలు అందించే ఏర్పాటు చేసామని, ఇందులో 40 శాతం సబ్సీడీ ఉంటుందన్నారు. దీని ద్వారా మేకనైజ్డ్ బోట్లు కొనుగోలు చేయవచ్చున్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని తీర ప్రాంతంలో ఉన్న తొమ్మిది మండలాల మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు 36 మంది మత్స్యకారులు మాత్రమే తమ ఆసక్తిని వ్యక్తం చేశారన్నారు. గతంలో అనుభవం లేకపోవడంతో మత్స్యకారులు భయపడుతున్నారని, వారు అపోహలు వీడి ముందుకు వస్తే అందరికీ అందించడానికి సాధ్యమవుతుందన్నారు. అదే విధంగా బయటివారు ఫిషింగ్ చేయకుండా స్థానికంగా ఉన్నటువంటి మత్స్యకారులతోనే ఫిషింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కావలి శాసన సభ్యులు డివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతూ, నూతన శకానికి నాంది పలికిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులకు కావలి నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలన్నారు. మత్స్యకారులు వేటకు సుదూర ప్రాంతాలకు పోనవసరం లేకుండా వలసలు నివారిస్తూ, స్థానికంగానే చేపల వేట సాగించేందుకు ఇన్నాళ్లుగా పడుతున్న ఇబ్బందులు నేటితో ముగిశాయన్నారు. కావలి నియోజకవర్గానికి మణిహారం లాంటి జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. ఈ హార్బర్ నిర్మాణం ద్వారా సంవత్సరానికి 40 వేల టన్నుల మత్స్య సంపదను వెలికి తీయవచ్చునన్నారు. హార్బర్ ఆధారిత పరిశ్రమలు త్వరలోనే వస్తాయన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికత్వంతో రామాయపట్నం పోర్టు నిర్మాణం, ప్రతిపాదిత విమానాశ్రయ నిర్మాణంతో కావలి నియోజకవర్గం త్వరలోనే పారిశ్రామిక వాడగా అవతరిస్తుందన్నారు. ఈ సందర్భంగా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వర రావు, జువ్వలదదిన్నె సర్పంచ్ అంకమ్మ, బోగోలు జడ్పిటిసి సులోచనమ్మ, వందలాది మత్స్యకారులు పాల్గొన్నారు.

# ఐపిఎస్‌ల చుట్టూ బిగుస్తున్న ఉచ్చు!

>> విదితమే. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం విజయవాడకు చేరుకున్న సినీ నటి జత్వానీ అప్పటి పోలీసు అధికారులపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసారు. అప్పట్లో ప్రభుత్వ పెద్దల జోక్యంతో జత్వానీపై విజయవాడ పోలీసులు ఫోర్జరీ కేసును నమోదు చేశారు. ముంబయికి చెందిన ఒక వ్యాపారిపై జత్వానీ పెట్టిన కేసును ఉపసంహరించుకొనేలా చేసేందుకు విజయవాడలో పోలీసు అధికారులు ఒక తప్పుడు కేసును జత్వానీపై నమోదు చేసి, వెంటనే ముంబయి వెళ్ళి ఆమెతో పాటు ఆమె కుటుంబ సభ్యులను అరెస్ట్ చేయడంపై పలు అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో జత్వానీ తరపున న్యాయవాదిగా నర్రా శ్రీనివాసరావు తదితరులు వ్యవహరిస్తున్నట్లు సమాచారం. అప్పట్లోనే సదరు కేసులో పోలీసులు 7గురు సాక్షులను విచారించారు. వారిని మరల పిల్చి విచారించాలని ప్రస్తుతం పోలీసు ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు సమాచారం. జత్వానీతో పాటు ఆమె తల్లిదండ్రులు సుమారు 42 రోజుల పాటు ఫోర్జరీ కేసులో రిమాండులో ఉన్నారు.

**మాజీ ఐపిఎస్ అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులు మెడకు ఉచ్చు?**

సంచలనం సృష్టించిన జత్వానీ కేసులో అప్పటి ఇంటెలిజెన్స్ అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులు మెడకు కూడ ఉచ్చు బిగుస్తోంది. ఆయన చెబితేనే తాము జత్వానీని ఆమె కుటుంబ సభ్యులను వేధింపులకు గురి చేసామని క్రింది స్థాయి అధికారులు ఇచ్చిన సమాచారంతో ఉన్నతాధికారులు హతాశయులయ్యారు. అయితే ప్రభుత్వం ఈ విషయంపై సీరియస్‌గా ఉండటంతో సదరు సమాచారాన్ని ఆధారంగా తీసుకొని అధికారులు కేసును కూపీ లాగుతున్నారు. జత్వానీపై ఇబ్రహీం పట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన అనంతరం ముంబాయి వెళ్ళిన పోలీసు అధికారులు ట్రాన్సిట్ వారెంట్ లేకుండానే ఆమెను, ఆమె కుటుంబ సభ్యులను నగరానికి తీసుకురా వడంపై విచారణ అధికారులు లోతుగా విచారిస్తున్నారు. తెరవెనుక ఉన్న సూత్రధారులు, పాత్రధారులందరి గురించి ఉన్నతాధికారులు కూపీ లాగుతున్నారు.

**సిపిని కలిసిన జత్వానీ**

విజయవాడ సిపిని జత్వానీ శుక్రవారం కలిసారు. ప్రతేక దర్యాప్తు అధికారి అయిన ఎసిపి స్రవంతిరాయ్ జత్వానీ నుండి సిపి ఆదేశాల మేరకు స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. ఆ స్టేట్‌మెంటు ఆధారంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

## వారం - వర్జ్యం

తేది : 31-08-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి రా.3.41
పుష్యమి రా.7.39
వర్జ్యం తె.2.29-4.12,
దు.ఉ.6.00-7.40
శుభసమయం : ఉ.7.50-8.30,
సా.6.00-7.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** పట్టుదలతో ముందుకు సాగుతారు. నూతన వ్యాపారాలు ప్రారంభించి సకాలంలో పూర్తి చేస్తారు.

**వృషభం:** సంతానం అప్రయత్న కార్య సిద్ధి పొందుతారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మిథునం:** కొత్త పనులకు శ్రీకారం చుడతారు. ఆప్తులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు.

**సింహం:** సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. కాంట్రాక్టులు దక్కించుకొంటారు.

**తుల :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. వివాహ యత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**ధనుస్సు:** రుణాలు తీరి ఊరట చెందుతారు. నూతన అవకాశాలు పొందుతారు.

**మకరం:** సోదరుల నుండి ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఇంటా బయటా ప్రోత్సాహం.

**మీనం :** విద్యార్థులకు, నిరుద్యోగులకు అనుకోని అవకాశాలు లాభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 30/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 958366
2nd Prize Rs.7000/- 46826
3rd Prize Rs.3500/-
18787 24236 28904 46327 46641
50003 50126 53798 81472 93408
4th Prize Rs.200/-
0495 0784 1214 1240 1375
2956 4212 4879 6306 6522
5th Prize Rs.100/-
1873 3829 4224 5215 5369
5768 6446 7064 7285 8765
6th Prize Rs.50/-
0004 1595 2812 4933 6396 8484
0079 1643 2855 4988 6397 8537
0109 1666 2947 4989 6457 8595
0168 1765 3017 4993 6757 8659
0275 1811 3021 5005 6759 8693
0528 2027 3720 5244 6877 8796
0609 2121 3811 5248 7191 8966
0666 2293 3917 5280 7202 9215
0710 2342 4148 5727 7263 9349
0731 2428 4161 5745 7345 9432
0781 2456 4360 5748 7632 9545
1147 2542 4368 5875 7724 9692
1150 2575 4407 5981 8006 9761
1193 2602 4768 6011 8143 9869
1244 2647 4857 6022 8165 9912
1318 2660 4880 6235 8256
1545 2781 4924 6351 8361

KUIL SERIES Dr No:9
1st Prize Rs.100000/- 161227
2nd Prize Rs.7000/- 43165
3rd Prize Rs.3500/-
18999 23460 37095 37526 65060
65479 66372 71447 90712 98965
4th Prize Rs.200/-
0001 0067 0379 2932 3732
4700 6028 7100 7880 8110
5th Prize Rs.100/-
0519 0922 3095 4651 4708
5263 6917 8227 8365 9193
6th Prize Rs.50/-
0051 1603 3308 4737 6308 8346
0132 1759 3409 4815 6605 8349
0259 1857 3745 4864 6687 8510
0426 1959 3774 4887 6697 8515
0459 2153 3932 4965 6884 8848
0494 2192 3966 5097 7301 8877
0572 2315 4054 5106 7450 9007
0606 2321 4084 5184 7452 9110
0621 2335 4225 5231 7562 9182
0752 2438 4240 5331 7761 9186
0754 2684 4299 5335 7765 9313
0848 2756 4303 5374 7837 9380
0927 2947 4320 5554 8007 9689
0979 3006 4321 5678 8021 9894
0992 3124 4327 5938 8124 9921
1078 3217 4471 6277 8325
1084 3303 4731 6283 8345

DEAR SERIES Dr No:9
1st Prize Rs.100000/- 629611
2nd Prize Rs.7000/- 56363
3rd Prize Rs.3500/-
16871 28745 32303 33617 41513
44049 50311 73942 93482 99135
4th Prize Rs.200/-
0722 1153 1943 2638 2686
4673 6007 6736 6965 8621
5th Prize Rs.100/-
0126 2746 2818 3068 3415
4975 5385 7449 7852 9844
6th Prize Rs.50/-
0020 1924 3194 4788 6586 8177
0143 2044 3356 4834 6666 8252
0206 2142 3365 4836 6680 8444
0462 2167 3456 4863 6686 8619
0654 2235 3573 4909 6938 8799
0664 2405 3593 4956 7157 8943
0698 2441 3675 4990 7325 8967
0996 2509 3737 5092 7351 8994
1136 2673 3769 5245 7381 8996
1197 2740 4197 5398 7414 9079
1204 2758 4244 5439 7440 9450
1259 2820 4254 5442 7469 9499
1308 2829 4297 5560 7506 9526
1353 2946 4364 5615 7787 9699
1410 2950 4496 6253 7854 9801
1770 2983 4614 6521 7946
1889 3003 4625 6584 8008

SINGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 234751
2nd Prize Rs.7000/- 52273
3rd Prize Rs.3500/-
01120 09740 22101 31821 46488
51107 80167 85216 86519 87397
4th Prize Rs.200/-
1004 2021 2053 3044 4779
6049 8103 8908 9210 9921
5th Prize Rs.100/-
0413 2256 3765 4780 7042
7867 7909 8746 9390 9443
6th Prize Rs.50/-
0159 1864 3761 5564 7418 9131
0178 1897 3768 5686 7452 9148
0198 2071 3824 5825 7560 9226
0254 2080 3859 5869 7571 9288
0325 2174 4030 5922 7724 9395
0347 2575 4069 5932 7795 9445
0505 2714 4267 5992 7952 9455
0650 2757 4472 6313 8246 9482
0869 2871 4492 6413 8340 9509
0926 2929 4537 6483 8423 9614
0957 2989 4737 6491 8719 9771
1047 3308 4867 6514 8839 9801
1059 3376 5119 6614 8899 9893
1065 3405 5134 6740 8918 9923
1311 3465 5282 6830 8920 9955
1680 3494 5369 6852 8951
1849 3534 5464 7114 9010

ROSA SERIES Dr No:9
1st Prize Rs.100000/- 553337
2nd Prize Rs.7000/- 23013
3rd Prize Rs.3500/-
05777 06592 08069 16413 17972
28235 47523 57353 67639 70976
4th Prize Rs.200/-
0840 1318 2725 4637 5900
6552 8361 9542 9749 9821
5th Prize Rs.100/-
1103 1329 1876 2288 3437
4000 5047 5146 5234 9123
6th Prize Rs.50/-
0101 1789 3178 4762 6369 8220
0211 1990 3224 4864 6398 8222
0227 2117 3468 4935 6475 8228
0235 2276 3542 4980 6485 8633
0247 2296 3632 5148 6581 8780
0434 2306 3660 5189 6674 8966
0475 2411 3749 5411 6708 9291
0544 2456 3785 5510 6863 9314
0741 2531 3791 5611 6978 9340
0752 2565 3908 5745 7206 9413
0909 2624 3934 5771 7279 9428
0912 2644 4133 5873 7501 9693
0985 2732 4208 5899 7628 9737
1325 2977 4285 6070 7824 9751
1529 3053 4453 6095 7923 9964
1651 3078 4490 6182 8107
1661 3161 4516 6207 8200

THANGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 971546
2nd Prize Rs.7000/- 34336
3rd Prize Rs.3500/-
08462 08646 09025 20834 25228
27540 30180 45210 57163 80738
4th Prize Rs.200/-
0105 0146 0568 0656 2939
3157 5605 5641 6256 8552
5th Prize Rs.100/-
1426 1814 4493 4605 5231
5358 5853 5860 7918 8748
6th Prize Rs.50/-
0174 2007 3852 5044 6552 8708
0401 2071 3912 5198 6606 8710
0438 2196 3981 5244 7259 8904
0475 2222 3987 5251 7503 8957
0514 2406 3997 5266 7553 8973
0570 2551 4040 5342 7564 9054
0608 2656 4117 5375 7691 9174
0676 2710 4166 5417 7924 9186
0878 3023 4269 5601 7968 9314
1019 3066 4271 5834 7970 9422
1242 3103 4371 6033 8082 9579
1372 3289 4439 6133 8124 9790
1568 3447 4472 6192 8290 9800
1615 3477 4574 6426 8319 9845
1684 3706 4614 6431 8324 9848
1763 3724 4825 6454 8344
1764 3765 4853 6486 8419

THE GOVERNMENT OF BODOLAND
Results of 30/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 394847
2nd Prize Rs.7000/- 93260
3rd Prize Rs.3500/-
02168 08183 18258 30016 63000
67588 77069 83887 95529 98919
4th Prize Rs.200/-
3975 4295 5299 5513 6847
7113 8544 8622 9494 9754
5th Prize Rs.100/-
2439 2621 2897 3016 3097
3850 4742 5228 6574 9613
6th Prize Rs.50/-
0137 1427 3527 5847 7582 8841
0140 1560 3703 6084 7762 8847
0190 1573 3821 6155 8125 8875
0289 1751 4080 6758 8157 8961
0344 2032 4214 6868 8201 9017
0525 2148 4467 7010 8221 9141
0542 2275 4621 7080 8251 9179
0715 2288 4700 7127 8317 9305
0772 2299 4739 7216 8349 9328
0835 2700 4904 7257 8373 9343
0904 2852 5047 7363 8542 9502
0977 2859 5406 7467 8561 9508
1019 2879 5510 7473 8579 9659
1111 3041 5561 7528 8588 9704
1174 3162 5606 7548 8677 9923
1297 3171 5637 7552 8754
1404 3352 5740 7564 8778

KUMARAN SERIES Dr No:9
1st Prize Rs.100000/- 133948
2nd Prize Rs.7000/- 70240
3rd Prize Rs.3500/-
01326 13138 27933 28357 34119
44137 64933 86833 89375 89730
4th Prize Rs.200/-
0995 1737 1803 2209 3957
4250 4346 5478 8539 9370
5th Prize Rs.100/-
0338 0994 2258 2287 3938
6386 7284 8403 9402 9726
6th Prize Rs.50/-
0210 2045 4246 5864 6957 8667
0230 2252 4311 6039 7049 8670
0423 2324 4408 6050 7159 8760
0630 2632 4420 6053 7258 8767
0659 2863 4495 6082 7394 8834
0693 2900 4734 6240 7585 8855
0725 3046 4799 6260 7725 8980
0790 3177 4913 6290 7778 9280
0836 3206 5035 6356 7833 9310
0886 3330 5155 6371 7944 9318
1063 3331 5214 6446 8031 9515
1069 3709 5225 6450 8201 9552
1237 3714 5274 6616 8282 9588
1239 3904 5379 6710 8367 9677
1344 4010 5674 6750 8377 9702
1596 4011 5825 6826 8562
1620 4020 5826 6870 8568

SWARNALAXMI SERIES Dr No:9
1st Prize Rs.100000/- 952334
2nd Prize Rs.7000/- 63806
3rd Prize Rs.3500/-
17246 17649 17906 28300 39384
41545 63259 74688 85516 85713
4th Prize Rs.200/-
0247 0550 1932 4272 5156
5647 5965 6001 6208 9447
5th Prize Rs.100/-
1894 2937 3724 4247 4927
6757 7325 7522 8962 9230
6th Prize Rs.50/-
0022 1525 2955 4731 6392 8741
0036 1569 3071 4903 6597 8820
0089 1594 3196 5038 6647 8827
0314 1605 3403 5043 6760 9344
0359 1638 3564 5129 6923 9345
0372 1747 3616 5140 6930 9380
0529 1866 3640 5184 7147 9396
0694 1913 3696 5318 7282 9488
0722 1943 3964 5646 7332 9621
0841 1959 4082 5710 7444 9631
0982 1979 4108 5734 7525 9661
1004 2202 4213 5800 7666 9669
1047 2296 4298 6075 7825 9693
1158 2517 4378 6144 7894 9896
1361 2595 4446 6172 8328 9945
1400 2670 4511 6275 8534
1462 2807 4630 6312 8649

NALLANERAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 997926
2nd Prize Rs.7000/- 33365
3rd Prize Rs.3500/-
05356 28317 43130 46206 51727
75907 79312 82679 83143 86394
4th Prize Rs.200/-
0972 2288 2577 2774 2905
3477 5416 8703 8787 9425
5th Prize Rs.100/-
1336 2691 6132 6790 7779
7881 8111 8866 9000 9188
6th Prize Rs.50/-
0026 2872 4119 5724 7502 8475
0273 2877 4175 5727 7512 8641
0284 2921 4265 6026 7571 8690
0686 2969 4312 6642 7635 8889
0749 3150 4361 6735 7721 8943
1518 3185 4394 6753 7829 9067
1744 3316 4503 6852 7865 9234
1834 3574 4671 6891 7987 9280
1848 3623 4725 6953 8039 9429
1867 3653 4871 6998 8057 9544
1881 3781 5199 7098 8154 9672
2071 3835 5333 7151 8192 9688
2115 3908 5415 7158 8217 9841
2201 3959 5431 7298 8249 9855
2432 3996 5478 7299 8323 9939
2497 4011 5561 7339 8426
2608 4042 5661 7460 8430

VISHNU SERIES Dr No:9
1st Prize Rs.100000/- 842655
2nd Prize Rs.7000/- 24744
3rd Prize Rs.3500/-
05314 10399 20395 26070 37374
38026 41650 97291 97799 98233
4th Prize Rs.200/-
0007 1376 2584 3674 3806
3957 5735 8930 9333 9426
5th Prize Rs.100/-
1070 2524 3288 3643 3842
3998 5325 6198 7122 7180
6th Prize Rs.50/-
0175 2065 3141 4667 6510 8102
0330 2134 3155 4981 6546 8172
0341 2217 3322 5137 6725 8174
0354 2273 3342 5185 6726 8319
0392 2575 3369 5244 6997 8745
0712 2601 3372 5432 7027 8881
0864 2613 3393 5433 7049 8887
0959 2750 3397 5715 7116 8983
1033 2772 3439 5882 7249 9038
1047 2773 3598 6004 7319 9261
1189 2783 3615 6170 7368 9304
1209 2865 3751 6173 7470 9353
1696 3007 4019 6253 7581 9514
1704 3030 4042 6301 7584 9776
1783 3058 4348 6394 7612 9988
1908 3059 4524 6397 7620
1967 3072 4592 6413 7781

LION SERIES Dr No:9
1st Prize Rs.100000/- 351118
2nd Prize Rs.7000/- 84101
3rd Prize Rs.3500/-
16217 16843 27582 38284 49135
51734 62747 73679 84554 95770
4th Prize Rs.200/-
0696 1605 1716 4467 5214
6163 7111 7406 8463 9136
5th Prize Rs.100/-
0312 2130 2253 2474 4048
5005 5601 6830 7715 7926
6th Prize Rs.50/-
0165 1458 3380 5570 7255 8375
0354 1506 3521 5722 7311 8403
0390 1522 3637 5737 7358 8571
0444 1650 3871 6289 7409 8737
0517 1698 3967 6355 7418 8801
0622 1717 4029 6357 7436 8832
0644 1777 4164 6537 7519 8875
0805 1896 4213 6549 7529 8923
0884 2489 4414 6655 7572 9217
0923 2518 4482 6664 7585 9287
1117 2597 4665 6893 7788 9316
1123 2757 4739 6914 7993 9455
1164 2777 4761 7031 8045 9585
1376 2876 4873 7055 8074 9616
1395 3085 4901 7088 8143 9665
1406 3121 5276 7090 8322
1446 3227 5291 7191 8374

31-8Pg3exHMNWJQEC111VJA.qxd:31-8Pg3exHMNWJQEC.qxd 01/01/01 9:17 AM Page 1





కాణిపాకం వరసిద్ధి వినాయకుని బ్రహ్మోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

# కాణిపాకం వరసిద్ధి వినాయకుని బ్రహ్మోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** కాణిపాకం వరసిద్ధి వినాయకుని బ్రహ్మోత్సవాల సందర్భంగా రూపొందించిన పోస్టర్లను శుక్రవారం సచివాలయంలోని తన బ్లాక్‌లో ఏపీ దేవాదాయశాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలను భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఉత్సవాలను స్వామివారి విశిష్టతకు అనుగుణంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. సెప్టెంబర్ 7 నుంచి 27వ తేది వరకు కాణిపాకం వరసిద్ధి వినాయకుని ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. దక్షిణాదికి చెందిన నాలుగు భాషల్లో ఉత్సవాల పోస్టర్లను రూపొందించారు. వీటినే మంత్రి ఆనం నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ కమీషనర్ సత్యనారాయణ, పూత్తలపట్టు ఎంఎల్‌ఏ మురళీమోహన్, అదనపు కమీషనర్

రాంచంద్రమోహన్, కాణిపాకం దేవాలయం కార్యనిర్వాహణాధికారి వాణి చిత్తూరు జిల్లాకు చెందిన వేదపండితులు, నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల బదలీల గడువును పొడిగించిన ప్రభుత్వం

విజయవాడ,ఆగస్టు 30,ప్రభాతవార్త ప్రతినిది:ఉద్యోగుల బదిలీలు చేపట్టేందుకు మరో 15 రోజుల పాటు గడువును పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సెప్టెంబరు 15 వరకు బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సెప్టెంబరు 16 నుండి బదిలీలపై మళ్ళీ నిషేధం అమల్లోకి వస్తుందని స్పష్టం చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

ఇప్పటికీ ప్రభుత్వ శాఖలు బదిలీల విధివిధానాలను రూపొందించుకోకపోవడంతో గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## పరిశ్రమలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి : సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్

**విజయవాడ,ఆగస్టు30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిలో కీలకమైన విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్(వీసీఐసీ)లో ఏర్పాటవుతున్న వివిధ పరిశ్రమలకు అవసరమైన భూమి,మౌలిక సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఆయనఅధ్యక్షతన వీసిఐసీ 5వ స్టీరింగ్ కమిటీ సమావేశం సచివాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ 'కారిడార్‌లో రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేయాలని,పెద్ద ఎత్తున పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. నెలవారీ ప్రణాళికతో ఎప్పటికప్పుడు సమీక్షించాలని, భౌతిక ఆర్థిక లక్ష్యాల ప్రగతి నివేదికలను సిద్ధం చేసి పంపాలని, ఈ ప్రాజెక్ట్ రుణాన్ని సమకూర్చిన ఆసియా అభివృద్ధి బ్యాంకుకు ఆ నివేదికలను పంపాల్సి ఉందన్నారు. అప్పుడే మిగిలిన నిధులు విడుదలవుతాయని ఆయన పేర్కొన్నారు. వీసీఐసీ ప్రాజెక్ట్ పురోగతిని పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.

## బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సాఫీగా గ్యాలరీల్లోకి ప్రవేశ నిష్క్రమణ మార్గాలు



**తిరుమల,ఆగస్ట్ 30ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తులు వాహనసేవల వీక్షణకు సాఫీగా గ్యాలరీల్లోకి చేరుకునేలా ద్వారాలు ఏర్పాటు ఉండాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. అక్టోబర్ 4నుండి 12వతేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు వాహనసేవల్లో పాల్గొనేలా భక్తులు మాఢవీధుల్లో లోపలకు, వెలుపలకు వెళ్ళేలా మార్గాలను పరిశీలించారు. గ్యాలరీల్లో వేచివుండే భక్తులకు భద్రత, తాగునీరు, అన్నప్రసాదాలు, అల్పాహారం అందించేలా చూడాలన్నారు. ఇందుకు అవసరమైన శ్రీవారిసేవకులను సిద్ధం చేసుకోవాలన్నారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, సౌకర్యాలపై శుక్రవారం మధ్యాహ్నం తిరుమలలోని ఆలయ మాఢవీధులను టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అదనపు ఎస్పీ వెంకట్రావు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, టిటిడి సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 సత్యనారాయణ , విఎస్ఒ అల్లం సురేంద్ర, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి పరిశీలించారు. ఆలయముందు తూర్పుమాఢవీధిలో వాహన మండపం నుండి దక్షిణమాఢవీధిలోకి భక్తులు సులభంగా చేరుకునేలా మార్గాలను పరిశీలించారు. సూచనలు చేశారు. భక్తులకు టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ, పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# తిరుమలలో క్యాంటీన్ సబ్‌లీజ్‌పై విచారణను సెప్టెంబర్4కు వాయిదా వేసిన హైకోర్టు

**విజయవాడ,ఆగస్టు 30,ప్రభాతవార్త ప్రతినిది:** తిరుమలలో క్యాంటీన్ నిర్వహణకు ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ అనుమతి పొందింది. దానిని సబ్‌లీజుకిచ్చేందుకు నిర్ణయం తీసుకుని టెండర్స్ ఆహ్వానించింది. తిరుమలలో క్యాంటిన్ నిర్వహణనుఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థకు టీటీడీ అనుమతించిందని,, దానిని తిరిగి సబ్‌లీజుకు ఇవ్వబోతున్నారంటూ సికింద్రాబాద్‌కు చెందినసురవం ప్రతాప్‌రెడ్డి ఏపీ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. పిటీషనర్ తరపు న్యాయవాది పీఆర్‌కే అమరేంద్రకుమార్ వాదనలు వినిపించారు. మూడో పక్షానికి సబ్‌లీజ్ ఇచ్చేందుకు పర్యాటకాభివృద్ధి సంస్థ గత జులైలో ప్రకటన జారీ చేసిందని, సబ్‌లీజ్‌పై నిషేధం ఉందని హైకోర్టు దృష్టికి తెచ్చారు. దీన్ని పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం పూర్తి వివరాలు సమర్పించాలని ఈఓను ఆదేశించింది. టెండర్ పిలవడాన్ని హైకోర్టు ఆక్షేపించింది. సబ్‌లీజు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తూ, పూర్తి వివరాలు సమర్పించాలని టీటీడీ ఈవోను ఆదేశించింది. విచారణను సెప్టెంబరు 4కు వాయిదా వేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈ ఉత్తర్వులిచ్చింది.

## బ్రహోత్సవాలకు చీఫ్ సెక్రటరీ నీరబ్‌కు ఆహ్వానం

**కాణిపాకం, ఆగస్టు 30 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌ను ఆహ్వానిస్తూ గురువారం రాత్రి దేవస్థానం తరపున ఆహ్వానపత్రాలను అందజేశారు. దేవస్థానంలో సెప్టెంబర్ 7 నుండి 27 వరకు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు 21 రోజుల పాటు జరుగనున్నాయి. అమరావతిలోని సచివాలయంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, దేవాదాయశాఖ కమీషనర్ సత్యనారాయణ, కాణిపాకం ఆలయ ఈఓ కె.వాణిలు స్థానిక టీడీపీ నాయకులతో కలసి చంద్రబాబును కలసి బ్రహ్మోత్సవాలకు సీఎస్‌ను ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రాలను అందజేశారు. అనంతరం దేవస్థానం తరపున అర్చకులు, వేపదండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటాన్ని, శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, మాజీ సర్పంచ్ మధుసూధన్‌రావు, ఐరాల మండల టీడీపీ అధ్యక్షుడు గిరధర్‌బాబు, నాయకులు హేమాద్రినాయుడు, నరసింహులునాయుడు, హరిబాబునాయుడులతో పాటు ఆలయ అర్చకులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌ను బ్రహ్మోత్సవాలకు ఆహానిస్తూ ఆహ్వానపత్రికను అందజేస్తున్న ఎమ్మెల్యే మురళీ, కమీషనర్ సత్యనారాయణ, ఈఓ వాణిలు

# తిరుమలలో 12వేల మొక్కలు నాటడం లక్ష్యం

## - వనమహోత్సవంలో టిటిడి ఇఒ,అదనపు ఇఒ

**తిరుమల,ఆగస్ట్ 30ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలంఅడవుల్లోని సప్తగిరులపై 12వేల మొక్కలు నాటడం లక్ష్యంగా తీసుకున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. టిటిడి అటవీవిభాగం పరిధిలో 2వేలు, రిజర్వుఫారెస్ట్ ప్రాంతం లో 12వేల మొక్కలు నాట నున్నట్లు తెలిపారు. రాష్ట్రప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా తీసు కున్న "వనమహోత్సవం" కార్యక్రమంలో శుక్రవారం ఉదయం తిరుమలలోని హరి సదన్ వద్ద మానుసంపంగి స్థలవృక్షం మొక్కలు టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నాటారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ తిరుమలలో "సీడ్ బౌల్ కాన్సెప్ట్"ద్వారాఆదునిక సాంకేతికతను ఉపయోగించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని శాశ్వతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. టిటిడి ఆయుర్వేద కళాశాల, ఆస్పత్రి ఉన్నందున ఈ సంస్థలకు అవసరమైన ఔషధ మొక్కలను ప్రత్యేకంగా తిరుమలలోని కాటేజీల సమీపంలో అబివృద్ధి చేస్తామన్నారు. తిరుమలలో టిటిడి అటవీశాఖ ఆద్వర్యంలో వందలాదిమానుసంపంగి ,చందనం, సీతా అశోక మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిసిఎఫ్ శ్రీనివాసులు, డిప్యూటీ ఇఒలు భాస్కర్, ఆశాజ్యోతి,ఆరోగ్య అదికారి డాక్టర్ మధుసూదన్ పాల్గొన్నారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.14/VMC/CDB/2024-25, Dt.30-08-2024
Repairs, Roads, Water supply, UGD lines, sewer pumping main(Total 30 works)-Est. Amount.536.33 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.
S/d-
For COMMISSIONER

दिल्ली विश्वविद्यालय
ఢిల్లీ విశ్వవిద్యాలయం
ప్రకటన నం. R&P/304/2024 తేది: 31.07.2024
వివిధ నాన్ టీచింగ్ ఉద్యోగాలకు శాశ్విత ప్రాతిపదికపై నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి నిర్దేశిత దరఖాస్తు ఫారంలో ఆన్‌లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి. దరఖాస్తు స్వీకరణకు చివరి తేది ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ప్రకటన ప్రచురణ తేదీ నుండి రెండు వారాలలో. వివరాలకు దయచేసి యూనివర్శిటీ వెబ్‌సైట్ www.du.ac.in చూసి "Work with DU" హెడ్ క్రింద "Jobs and Opportunities" క్లిక్ చేయండి.
ఏ చేర్పు/సవరణ ఏవైనా యూనివర్శిటీ వెబ్‌సైట్‌పై మాత్రమే ఉంచబడును.
CBC 21231/12/0007/2425 రిజిస్ట్రార్

వార్తా పత్రికా ప్రకటన
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, దాంపత్య బాంధవ్యం దెబ్బతినడం వలన భార్యాభర్తలలో ఒకరి అనుమతి లేకుండా వారిలో ఒకరు పిల్లల్ని తీసుకుపోవడం లేదా గృహ హింస కారణంగా, ఇతర దేశాల నుంచి ఇండియా వైస్ వెర్సా పిల్లల సంబంధిత కేసుల పరిష్కారం నిమిత్తం పిల్లలకు అత్యంత రక్షణ కల్పించడానికి మరియు మధ్యవర్తిత్వ ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని పిల్లల సంక్షేమానికి 'మీడియేషన్ సెల్' నెలకొల్పినట్టుగా ప్రకటిస్తోంది.
ఈ విషయంలో సాధారణ ప్రజానీకానికి తదుపరి ప్రకటించునది ఏమనగా శిశు సంక్షేమ విభాగం శాస్త్రి భవన్ నుండి మొదటి అంతస్తు, జీవన్ తారా బిల్డింగ్, పార్లమెంట్ స్ట్రీట్, న్యూఢిల్లీ-110001కి మార్చబడింది. అందువలన భార్య లేక భర్త లేదా ఎవరైతే అటువంటి బిడ్డకు స్వాధీన సంరక్షకునిగా ఉన్నారో వారు గానీ, లేదా బిడ్డ అతడు/ఆమె స్వయంగా గానీ ఇప్పుడు INAకు దరఖాస్తును, నిర్దేశిత దరఖాస్తు నమూనా ప్రకారం సెక్షన్ ఆఫీసర్, చైల్డ్ వెల్ఫేర్-1 సెక్షన్, ఫస్ట్ ఫ్లోర్, జీవన్ తారా బిల్డింగ్, పార్లమెంట్ స్ట్రీట్, న్యూఢిల్లీ-110001 చిరునామాకు లేదా ఇ-మెయిల్ ina.childcustody-wcd@nic.inకు పంపవచ్చును. మరింత ఎక్కువ సమాచారానికి మహిళా & శిశు అభివృద్ధి వెబ్‌సైట్ https://wcd.nic.in దయచేసి దర్శించండి.
CBC 46101/11/0003/2425

# రాష్ట్రం మీదుగా తూర్పుకు పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 30 ప్రభాతవార్త** రానున్న పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రజలు సౌకర్యార్థం రైల్వే శాఖ తూర్పు ప్రఖ్యాత పట్టణాలైన విశాఖపట్నం-చెన్నై-విశాఖపట్నం మధ్య హుబ్లీ-షాలిమార్-హుబ్లీల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడపడంతోపాటు, మరిన్ని రైలు సర్వీసులను పొడిగించిటన్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి చెన్నై ఎగ్మోర్‌ల మధ్య తిరిగే నెంబర్ సెప్టెంబర్ 07 నుంచి నవంబర్ 30 వరకు ప్రతి శనివారాల్లో సాయంత్రం 7:00 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8:45 గంటలకు చెన్నై ఎగ్మోర్‌కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో చెన్నై ఎగ్మోర్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08558 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 08 నుంచి డిసెంబర్ 01 వరకు ప్రతి ఆదివారం ఉదయం 10:30 గంటలకు చెన్నై ఎగ్మోర్ నుంచి బయల్దేరి, అదే రోజు రాత్రి 10:35 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మద్యంలో దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, తుని, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు స్టేషన్లలో నిలుస్తాయి.

**హుబ్లీ-షాలిమార్-హుబ్లీ ప్రత్యేక రైళ్లు :** హుబ్లీ నుంచి షాలిమార్ వెళ్లే ప్రత్యేక రైలు సెప్టెంబర్ 07 నుంచి నవంబర్ 09 వరకు ప్రతి శనివారాల్లో రాత్రి 9:35 గంటలకు హుబ్లీ నుంచి బయల్దేరి, బళ్లారి 02:10/15, విజయవాడ ఆదివారం మధ్యాహ్నం 12:25/35, భద్రక్ సోమవారం తెల్లవారుజామున 4:38/40, షాలిమార్‌కు అదే రోజు ఉదయం 10:00 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో షాలిమార్ నుంచి హుబ్లీ వెళ్లే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 09 నుంచి నవంబర్ 11 వరకు ప్రతి సోమవారం మధ్యాహ్నం 12:15 గంటలకు బయల్దేరి భద్రక్ సాయంత్రం 4:38/40, విజయవాడ మంగళవారం ఉదయం 7:45/55, బళ్లారి సాయంత్రం 6:45/50, హుబ్లీకు అదేరోజు రాత్రి 11:55 గంటలకు చేరుకుంటుంది.

**పలు రైళ్ల పొడిగింపు :** విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 08579 ప్రత్యేక రైలు సర్వీసును సెప్టెంబర్ 04 నుంచి నవంబర్ 27 వరకు, సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08580 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 05 నుంచి నవంబర్ 28 వరకు పొడిగించారు. విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 08583 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 02 నుంచి నవంబర్ 25 వరకు పొడిగించారు. తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08584 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 03 నుంచి నవంబర్ 26 వరకు పొడిగించామన్నారు. పొడిగించిన ఈ రైళ్లు మార్గ మద్యంలో ప్రస్తుతం నిలుస్తున్న రైల్వే స్టేషన్‌లలో యధావిధిగా నిలుస్తాయని రైల్వే వర్గాలు తెలిపాయి.

# రైలు పట్టాలకు బలిచేసిన ప్రేమపాశం ప్రేయసిని రక్షించి ప్రియుడు ఆత్మహత్య

**పాలకొల్లు,నరసాపురం,ఆగష్టు 30 ప్రభాతవార్త.** పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు సమీపంలోని రైల్వే ట్రాక్‌పై ప్రేమజంట ఆత్మహత్య విషాదంగా ముగిసింది. ప్రేయసి, ప్రియుడు ఆత్మహత్య చేసుకుందామని నిర్ణయించు కున్నారు. అయితే మృత్యకౌగిటిలోకి వెళ్ళే క్షణంలో ప్రియుడు తన ప్రేమను మరోసారి నిరూపిచుకుని అనంతలోకాలకు చేరుకు న్నాడు. రైలు మీదకు వచ్చే సమయంలో ప్రేయసిని పట్టాల పైనుండి బలంగా బయటకు గెంటాడు మరుక్షణం అతను విగతజీవుడయ్యాడు. ప్రేయసి మృత్యువుతో పోరాడు తోంది. సాధారణంగా ప్రేమించలేదనో తన ప్రేమను కనికరించి పెళ్లి చేసుకోలేదనో కక్షకట్టి కంఠాన్ని కోస్తున్న ఈరోజుల్లో మృగాలలో కూడా మగాడు వున్నాడని ప్రియుడు రాజేష్ చాటిచెప్పాడు. పాలకొల్లు రైల్వే ట్రాక్‌పై గత రాత్రి భీమవరం సమీపంలోని దుర్గాపురానికి చెందిన వెన్నెల రాజేష్, పాలకోడేరు మండలం ఎస్. కొండేపాడుకు చెందిన శీతల సత్యశ్రావణి గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఇద్దరు భీమవరంలోని ప్రైవేట్ మాల్‌లో పనిచేస్తున్నారు. రాజేష్‌కు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం కానీ రాజేష్ శ్రావణిల మధ్య గాఢమైన ప్రేమ నెలకొనడం పెళ్లికి పరిస్థితి అనువుగా లేకపోవడం కుటుంబాల మధ్య సంఘర్షనకు దారితీస్తుందని మృత్యువును సమాధానంగా ఎంచుకున్నారు. ఇరువురు కలిసి ద్విచక్ర వాహనంపై పాలకొల్లు వచ్చి సమీపంలో రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యకు సిద్దమయ్యారు కానీ కొద్దిసేపటికి ప్రియురాలు సత్యశ్రావణి స్పృహలోకి వచ్చి రక్తపు మడుగులో వున్న రాజేష్‌ను చూసి బావురమంది శ్రావణీని చూసిన స్థానికులు అంబులెన్స్‌కు, పోలీసులకు సమాచారం అందించారు. ఆమె తలపై బలమైన గాయం తగలడంతో పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స జరిపి అనంతరం మెరగైన వైద్యంకోసం తణుకు పంపినట్లు ఆస్పత్రి సూపరింటెండ్ రవికుమార్ తెలిపారు. శ్రావణి చెవి నుండి రక్తం రావడంతో సిటీ స్కాన్ చేయివల్సిన అవసరం ఉందని తెలిపారు.



చికిత్సపొందుతున్న సత్యశ్రావణి

# విఘ్నేశ్వరుని పండగకు సిద్ధమౌతున్న శ్రీకాళహస్తి

**శ్రీకాళహస్తి, ఆగస్టు 30 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పట్టణం వినాయక చవితి సంబరాలకు సిద్ధమౌతుంది. సెప్టెంబర్ 7న జరిగే ఉత్సవాలకు దక్షిణ కైలాసం చక్కగా ముస్తాబౌతుంది. శ్రీకాళహస్తిలోని మూల మూలల్లోనూ, నాలుగుమాడావీధుల్లోనూ వినాయచవితి సంబరాలకు భారీ ఎత్తున వినాయక చవితి సంబరాలు నిర్వహించా లని నిర్వాహాకులు నిర్ణయించారు. శ్రీకాళహస్తి పట్టణంలో హైదరాబాదు తరహాలో వినాయక చవితి సంబరాలు భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించుటకు ఉత్సాహం చూపుతున్నారు. ఏర్పాట్లలో యువకులు చురుగ్గా చందాలు వసూలు చేసుకూంటూ ఏర్పాట్లలో తలమునలక య్యారు. పరిచయాలున్న చోట్లల్లా వసూలు చేసుకుంటున్నారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళ హస్తిలో పండగలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అంతేకాక పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో దేవస్థానమే నెల నెలా ఒక్కొక్క ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ హిందూ పండగలకు సంబంధించి ఈ తరం వారికి అవగాహన కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత 25 సంవత్సరాలుగా వినాయకచవితి సంబరాల్ని హైదరాబాదును మరిపించే విధంగా నిర్వహిస్తున్నారు. ఇందులో ప్రధానంగా పట్టణ నడిబొడ్డులోని బేరివారి మండపం ,పెండ్లి మండపం వద్ద ప్రత్యేక కమిటీలుగా ఏర్పడి యువకులు నాలుగుమాడావీధుల్లోని వ్యాపారస్తుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు. చవితి సంబరాలు 5 నుంచి 11 రోజులు నిర్వహించటం ఆనవాయితిగా మారింది. అంతేకాక పట్టణంలోని సుమారు వంద చోట్ల వినాయక విగ్రహాల్ని ఏర్పాటు చేసి మూడు,ఐదు, ఏడు రోజులు సంబరాలు జరిపి నిమజ్జనం చేయటం జరుగుతుంది. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా ప్రైవేటు వ్యక్తులు తాము వసూలు చేసిన మేరకు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అంతేకాక పట్టణంలో నెలకొన్న పరిస్థితి దృష్ట్యా గతంలో 'వినాయక చవితి సంబరాల నిర్వహణ' కమిటి ఏర్పాటు చేశారు. బేరి వారి మండపం వద్ద లోకకల్యాణార్థం హోమాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ ఏడాది ఇక్కడ మట్టి వినాయక ప్రతిమను బెంగుళూరు నుంచి తెప్పిస్తున్నారు. ఇక పెండ్లిమండపం వద్ద ప్రత్యేకంగా వినాయ కుని రూపాన్ని ఏర్పాటుకు రూపకల్పన చేస్తున్నారు .శ్రీకాళహస్తి పట్టణంలోనూ, నియోజకవర్గంలో సుమారు 200చోట్ల వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి సంబరాలు నిర్వహిస్తారు. ఈ మేరకు వీధి వీధికి వినాయక చవితి నిర్వహణకు, వినాయకుని ప్రతిమను ప్రతిష్టించుటకు పందిళ్ళు సిద్ధమౌతున్నాయి. వినాయక చవితి సందర్భంగా నాలుగుమాడా వీధుల్లో వెలసిన నవసంధి వినాయక ఆలయాలకు శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సారె అందించే సంప్రదాయం ఉంది. హిందువులకు మొదటి పండగ పిళ్ళారి పండుగ కాబట్టి యువకులు అనందోత్సాహాలతో నిర్వహించుటకు పరుగులు తీస్తున్నారు.

భారత ప్రభుత్వం
ఆర్థిక మంత్రిత్వ శాఖ, రెవెన్యూ విభాగం
సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ & కస్టమ్స్
నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ & నార్కోటిక్స్, పాలసముద్రం
ప్రకటన
2025, కస్టమ్స్ బ్రోకర్స్ పరీక్ష కొరకు ప్రకటన
ఆగస్టు, 2024
1. సవరించిన ప్రకారం కస్టమ్స్ బ్రోకర్స్ లైసెన్సింగ్ రెగ్యులేషన్స్ (CBLR), 2018 ప్రకారం దాని అధీనంలో కస్టమ్స్ బ్రోకర్‌గా వ్యవహరించడానికి లైసెన్స్‌ల జారీ కోసం ఆన్‌లైన్ వ్రాత పరీక్షకు హాజరు కావడానికి భారతీయ పౌరుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. నిబంధనల కాపీ www.cbic.gov.in మరియు www.nacin.gov.inలో అందుబాటులో ఉంది.
2. అన్ని దరఖాస్తులను CBLMS పోర్టల్ (https://cblms.gov.in)లో ఆన్‌లైన్ పద్ధతిలో మాత్రమే సమర్పించాలి. దరఖాస్తుదారులు ఇప్పటికీ రిజిస్టర్ కాకపోతే CBLMS పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. CBLMS పోర్టల్‌లోకి లాగిన్ అయిన తర్వాత, దరఖాస్తుదారులు "F కేటగిరీ పరీక్ష & లైసెన్స్" అప్లికేషన్‌ను సమర్పించాలి. CBLMSలో నమోదు మరియు "F కేటగిరీ పరీక్ష & లైసెన్స్" దరఖాస్తు ఫారమ్‌ను పూరించడానికి వివరణాత్మక వినియోగదారు మాన్యువల్‌లు CBLMS పోర్టల్‌లో https://cblms.gov.in -> Knowlege Center -> హెల్ప్ మాన్యువల్ & FAQs తరచుగా అడిగే ప్రశ్నలు" పేజీలో అందుబాటులో ఉన్నాయి "F కేటగిరీ పరీక్ష మరియు లైసెన్స్ అప్లికేషన్ కోసం వినియోగదారు మాన్యువల్ (పార్ట్ I)" మరియు "F కేటగిరీ పరీక్ష మరియు లైసెన్స్ అప్లికేషన్ కోసం వినియోగదారు మాన్యువల్ (పార్ట్ II)" శీర్షికలు.
3. దరఖాస్తు ఫారమ్‌ను నింపేటప్పుడు దరఖాస్తుదారులు జాగ్రత్తగా పాలసీ విభాగాన్ని ఎంచుకోవాలి. దరఖాస్తు ఫారమ్ పూర్తి మరియు ఖచ్చితమైన సమాచారంతో నింపబడిందని నిర్ధారించుకోవడం చాలా అవసరం, ఎందుకంటే ఇది ఒక్కసారి మాత్రమే సమర్పించబడుతుంది. పూర్తి "F కేటగిరీ పరీక్ష & లైసెన్స్" దరఖాస్తును తప్పనిసరిగా 22.10.2024 నుండి 21.11.2024, 2400 గంటల వరకు సమర్పించాలి.
4. దరఖాస్తుదారు తప్పనిసరిగా రూ.500/- (రూ. ఐదు వందలు మాత్రమే) "F కేటగిరీ పరీక్ష & లైసెన్స్" దరఖాస్తు ఫారమ్‌లో ఆన్‌లైన్‌లో లేదా పై పారా 3లో సూచించిన విధంగా పాలసీ విభాగంలో మాన్యువల్ చలాన్ ద్వారా చెల్లించాలి మరియు అప్‌లోడ్ చేయండి "F కేటగిరీ పరీక్ష & లైసెన్స్" అప్లికేషన్‌లో ఈ మాన్యువల్ చలాన్ కాపీ ఉండాలి. రుసుము సఫలవంతంగా చెల్లించకుండా ఏ దరఖాస్తు అంగీకరించబడదు.
5. దరఖాస్తు చేయడానికి ముందు, దరఖాస్తుదారులు అప్లికేషన్ యొక్క సంపూర్ణతను నిర్ధారించుకోవాలి. అసంపూర్ణ దరఖాస్తులు మొత్తానికి తిరస్కరించబడతాయి.
6. దరఖాస్తుదారు సమర్పించిన ఏదైనా సమాచారం తప్పు అని తేలితే, దరఖాస్తు తిరస్కరించబడుతుంది లేదా లైసెన్స్ (జారీ చేసినట్లయితే) రద్దు చేయబడుతుంది.
7. CBLMS పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ లేదా దరఖాస్తు ఫారమ్‌ను పూరించడానికి సంబంధించి ఏవైనా సాంకేతిక సమస్యల కోసం, దయచేసి పైన పేర్కొన్న పారా 3లో పేర్కొన్న విధంగా సంబంధిత పాలసీ విభాగాన్ని వెంటనే సంప్రదించండి. CBLMS పోర్టల్‌లోని "https://cblms.gov.in- మమ్మల్ని సంప్రదించండి" పేజీలో అన్ని పాలసీ విభాగాల సంప్రదింపు వివరాలు అందించబడ్డాయి.
8. వ్రాత పరీక్ష కోసం సిలబస్ CBLR, 2018 యొక్క రెగ్యులేషన్ 6(7) ప్రకారం ఉంటుంది.
9. పరీక్షలో హాజరు కావడానికి అర్హులైన దరఖాస్తుదారుల పేర్లు 08.12.2024 నాటికి సంబంధిత కమిషనరేట్ యొక్క నోటీసు బోర్డు మరియు/లేదా వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడతాయి.
10. రోల్ నంబర్లు, అడ్మిట్ కార్డులు మరియు పరీక్షా వేదికలకు సంబంధించిన సమాచారం అందుబాటు చేయబడుతుంది CBIC మరియు NACIN వెబ్‌సైట్‌లలో <GSTP/CBLR Exam> చిహ్నం/టాబ్ క్రింద అందుబాటులో ఉంటుంది. అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్ చేసుకోవడానికి లింక్ కూడా అందులో అందించబడుతుంది. అడ్మిట్ కార్డులు కూడా ఉండాలి పరీక్ష తేదీకి 12 రోజుల ముందుగానే అర్హత గల దరఖాస్తుదారులకు ఇమెయిల్ ద్వారా పంపబడుతుంది. రాత పరీక్ష మార్చి 2025లో జరుగుతుంది.
11. అభ్యర్థులు హిందీలో లేదా ఇంగ్లీషులో ఆన్సర్ చేసే అవకాశం ఉంది.
12. ఉత్తీర్ణులైన అభ్యర్థులు మౌఖిక పరీక్ష కోసం పిలవబడతారు ప్రత్యేక కమ్యూనికేషన్ పంపబడుతుంది.
13. అర్హత మరియు దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన ఏవైనా సందేహాల కోసం, దయచేసి చూడండి. వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉన్న నిబంధనలు (www.cbic.gov.in మరియు www.nacin.gov.in) లేదా సమీపంలోని కస్టమ్స్ కమిషనరేట్‌ను సంప్రదించండి. ఇ-మెయిల్ చిరునామా cblr-nacinpsm@gov.inలో దరఖాస్తు సమర్పణ ప్రారంభ తేదీ నుండి పరీక్ష తేదీ వరకు హెల్ప్‌లైన్ పని చేస్తుంది
ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్
NACIN, పాలసముద్రం
CBC 15502/11/0002/2425

వార్త


చదవడం వల్ల ప్రయోజనం ఏమంటే నలుమూలల నుండి వచ్చే విజ్ఞానాన్ని పొందడం, దాన్నుండి గుణపాఠాలు నేర్చుకోవడం.

-ఆర్.షోకాల్డ్

# పెరుగుతున్న వైట్‌కాలర్ నేరాలు!


కుల, మత, వర్గ, లింగ బేధాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు మన రాజ్యాంగ నిర్మాతలు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అవి అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో, దక్షిణాలకు ప్రలోభపడో, చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమోననిపిస్తున్నది. ఫలితంగా వేలాది కరుడు కట్టిన నేరస్తులు కోట్లాదిరూపాయలు దోచుకుంటూ తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతపు దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి అవసరమైన సాక్ష్యాలను కోర్టుముందు నిలబెట్టి నేరాన్ని రుజువుచేయడంలో కొందరు అధికారులు ఘోరంగావిఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తు సక్రమంగా ముందుకు నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో అధికారులే కేసులు వీగిపోయేలా రికార్డులు తయారు చేస్తున్నారు. ఇంకొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టుల ముందు రుజువుకు సర్వం సిద్ధం చేసినప్పుడు కొందరు పాలక పెద్దలే మోకాలొడ్డుతున్నారు. ఇలాంటి ప్రభుత్వ చర్యలు సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారుల్లో నిస్పృహ,నిరుత్సాహం పెంచుతున్నది. అయితే ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను కాలానుగుణంగా సవరించాలనే పోలీసు అధికారుల వాదన కూడా సమంజసమే. ఇటీవల కేంద్రం కొన్ని సవరణలు చేసింది.మూడు కొత్త చట్టాలను తీసుకువచ్చింది.అయినా అది అటుఉంచుదాం.ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిస్పక్ష పాతంగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న. ధనిక, పేదతేడాలు లేకుండా ఎంత వరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండాలేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ప్రధానంగా దేశవ్యాప్తంగా అనేక బోగస్ ఫైనాన్స్‌కంపెనీలు, చిట్‌ఫండ్‌లు పెట్టి కోట్లాదిమందిఅమాయకుల కష్టార్జితాన్ని కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేసే జీవితకాలంపాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారులేక, బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు కూడా చేసుకున్న సందర్భాలున్నాయి.గత దశాబ్దకాలంగా దేశవ్యాప్తంగా ఎన్నో ఫైనాన్స్ కంపెనీలు ప్రజలను మోసం చేసి కోట్లాదిరూపాయలు దోచుకున్నాయి. ఇందులో రికవరీ మాట ఎలాఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపై కూడా పటిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఎలాంటి భయం, భక్తిలేకుండా బహిరంగంగానే నిస్సిగ్గుగా తిరుగుతున్నారు. ఇక ఒకే ప్లాట్‌ను ఇద్దరి ముగ్గురికి అమ్ముతూ, కొన్నిసార్లయితే అయితే లేని ప్లాట్లను కాగితాలపై చూపించి విక్రయించడం, ఇళ్లస్థలాల అమ్మకాల్లో ఘరాన మోసంచేసిన ఎందరో పెద్దలు నిర్భయంగా తిరుగుతున్నారు. చాలావరకు వారిపై కఠినచర్యలు తీసుకోలేకపోతున్నారు. ఇప్పుడు హైదరాబాద్‌లో హైడ్రా చెరువుల కబ్జాల్లో తొలగిస్తున్న ఇళ్లల్లో కొందరు పేదవారు కూడా ఉన్నారు.అన్నీ అనుమతులు ఉన్నాయని, పైగా మున్సిపల్ పర్మిషన్, కరెంట్, వాటర్ కనెక్షన్ ఏర్పాటు చేసిరికార్డు చూపెట్టడంతో కొనుగోలుచేసుకున్నారు.ఇప్పుడు ఒక్కసారిగా ఎలాంటి నోటీసు లేకుండా వచ్చి హైడ్రా కూలుస్తుండడంతో అలాంటి నిరుపేదలకు దిక్కులేకతాము మోసపోయామని తెలిసి కుప్పకూలిపోతున్నారు. పేదల విషయంలో ఆలోచించాల్సిన అవసరం ఉందనిపలువురు రాజకీయనేతలు కూడా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు. ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరూ ఏమీచేయలేరనే భావన రోజురోజుకు పెరిగిపోతున్నది.అందుకే ఒకరినిచూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసంచేసి కోటీశ్వర్లు అయిపోతున్నారు. ఈ విషయంలో బాధితులు కొందరు పోలీసుస్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి అటుంచి అసలు కేసులునమోదు చేసుకోవడానికి కూడా కొందరు అధికారులు ఇష్టపడడం లేదు.మమ్మల్ని అడిగి ఇచ్చావా?ఇచ్చేటప్పుడు తెలివిలేదా? లాభం వస్తే మావద్దకు వచ్చేవాడివా అంటూ పలురకాల ప్రశ్నల వర్షం కురిపించి బాధితుడు మళ్లీ పోలీసు స్టేషన్ మెట్లెక్కకుండా చేసి పంపుతున్నారు. అంతేకాదు సివిల్ తగాదా అని జోక్యం చేసుకోవడానికి వీల్లేదని న్యాయస్థానాలకు వెళ్లాల్సిందిగా సలహాలు ఇస్తారు. ఒకవేళ ఏదైనా కారణంతో కేసు నమోదు చేయాల్సివస్తే సాక్ష్యాధారాలున్నాయా? లేవా? తదితర రికార్డులన్నీ పరిశీలించి దర్యాప్తులో సంతృప్తి చెందితేనే కేసు నమోదు చేస్తున్నారు. ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదు చేస్తే తాము వేరే పని చేయలేమని పోలీసుల వాదనను కూడా తోసిపుచ్చలేం. పెరిగిన నేరాలతోపాటు పోలీసుల బాధ్యతలుకూడా పెరిగిపోయాయనడంలో సందేహం లేదు. ముఖ్యంగా విఐపిల బందోబస్తులోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. ఆయాప్రాంతాల్లో దోపిడీలు జరుగుతున్నా అరాచక శక్తులు విజృంభించడంతో శాంతిభద్రతలు క్షీణించినా పర్యాలేదుకానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు దొర్లినా తమ ఉద్యోగానికి ముప్పు తప్పదన్న భావనతోనే ప్రజాసమస్యలను విస్మరించి నేతల సేవవైపు మొగ్గుచూపుతున్నారు. ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదు చేసుకోవడానికి వారు ఇష్టపడడం లేదు. దీనితోపాటు సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఒకపక్క అదే సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను పట్టుకోగలుగుతున్నా మరొకపక్క కొత్తకొత్త వ్యూహాలు, పరికరాలు,పరిజ్ఞానంతో ఈ సైబర్‌నేరాలకు అదుపులేకుండాపోతున్నది. ఈ దగాలో మోసపోతున్నది, నష్టపోతున్నది సామాన్య, మధ్యతరగతి ప్రజలే. ఇప్పటికైనా పాలకులు అమాయక ప్రజలను మోసం చేస్తున్న దగాకోరులపై ఉక్కుపాదం మోపాలి.

ఏదైనా మంచి సాధించాలనుకున్నప్పుడు శ్రమించే భారం, విమర్శలను భరించే సహనం ఉండాలి.



షేక్స్పియర్

ఇతరుల్ని కష్టపెడుతూ నువ్వు కష్టపడకపోవచ్చు. కానీ సంతోష పెట్టేటప్పుడు మాత్రం నువ్వు తప్పక సంతోషంగా ఉంటావు.



సిసిరో

## ప్రజావాక్కు



### ఈ-దర్శన్ కేంద్రాలను పునఃప్రారంభించాలి

తిరుమల శ్రీవారి దర్శనానికి సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనం, ఆర్జిత సేవటికెట్‌లు, వసతిగదులు బుకింగ్‌లను మూడు నెలల ముందుగానే,ఆన్‌లైన్‌లో కేటాయించడంతో సామాన్య భక్తులు శ్రీవారి దర్శనానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. రెండు తెలుగురాష్ట్రాల్లోని జిల్లా కేంద్రాల్లోని ఈ-దర్శన్ కేంద్రాల ద్వారా ఆఫ్‌లైన్ విధానంలో దర్శనం, సేవ టికెట్‌లు, వసతిగదులు భక్తులు సులభంగాపొందేవారు. గత ఐదుసంవత్సరాలుగా వీటిని పూర్తిగా మూసివేయడం వలన భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. టిటిడి అధికారిక వెబ్‌సైటు యాప్ ద్వారా స్వయంగా టికెట్‌లు బుక్ చేసుకోలేని భక్తులు బయట ఇంటర్నెట్ కేంద్రాలనుసంప్రదించి అధికమొత్తంలో డబ్బులు చెల్లించి దర్శనటికెట్‌లు కోసంతీవ్రసమస్యలు ఎదుర్కొంటున్నారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### హోటళ్లలో లోపించిన పరిశుభ్రత

వెనుకటి కాలంలో స్త్రీలకు వివాహం సమయంలో వంట చేయడం వచ్చా అని తప్పనిసరిగా అడిగేవారు. కానీ నేడు వంటఆర్డర్ పెట్టుకోవడం వస్తే చాలనుకుంటున్నారు. చాలా మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు, ఇతరత్రా ప్రైవేటు ఉద్యోగాలు చేసే దంపతులు వంటకు సమయం వెచ్చించలేకపోతున్నారు.నాన్ వెజిటేరియన్‌కాకుండా వెజిటేరియన్ వంటలుకూడా రకరకాల పద్ధతుల్లో మనకు తెలియనిపేర్లతో, కల్తీ పొడర్లతో తయారైనాణ్యతలేని మసాలా వంటకాల తాత్కాలి కరుచికి అలవాటుపడి అపరిశుభ్రాన్ని కడుపులో నింపుతున్నారు.

-జి.వేణుగోపాల్, హైదరాబాద్

### కొత్త చట్టాలపై అవగాహన ఏది?

కొత్త న్యాయ, నేర చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్‌సురక్షా సంహిత, భారతీయసాక్షా అధినియమ్ అమలు ప్రారంభమైంది. స్వదేశీ న్యాయవ్యవస్థ ఉండాలనే ఉద్దేశ్యంతో బ్రిటిష్ కాలంనాటి చట్టాలకు స్వస్తి పలికి కేంద్రం వీటిని అమల్లోకి తెచ్చింది. ఇదివరకే ఉన్న జీరో ఎఫ్‌ఐఆర్ మరింత పక్కాగా కొనసాగించడంతోపాటు పోలీసు స్టేషన్‌కు వెళ్లకుండానే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయ దంపౌరులకు ఎంతోఉపయోగకరం. కొత్తచట్టాలలో సెక్షన్ల కుదింపు వల్ల గందరగోళ పరిస్థితికి తెరదించారు. త్వరితగతిన కేసులు పరిష్కారానికి ఇవి దోహదపడనున్నాయి.

-ఎన్. నాగరాజు, నాగర్ కర్నూల్‌జిల్లా

### దిగజారుతున్న యూనివర్సిటీల స్థాయి

మన దేశంలో ఎన్నో అత్యుత్తమ యూనివర్సిటీలు ఉన్నాయి. వాటిలో ఎందరో విద్యార్థులు ఉన్నత విద్యలు అభ్యసించి ఉన్నత స్థానాల్లో ఉన్నారు. ఇది ఎంతో గర్వించే అంశం. కానీ నేడు ఆ ఉన్నత విద్యాలయాలు ర్యాంకులు దిగజారడం కడు విచారకరం.యువతకు మంచి చదువులు చెప్పాల్సిన ఈ యూనివర్సిటీలు ఇకనైనా తమని తాము ప్రక్షాళన చేసుకోవాలి. యూనివర్సిటీలో రాజకీయ ఇతర శక్తులకు నివారించాలి. తమ పతనానికి కారణాలు వెతుకుని సరిదిద్దుకోవాలి. విద్యార్థులకు ఉత్తమ నాణ్యమైన విద్యను అందించాలి. అందుకు ప్రభుత్వాల సహాయం తీసుకోవాలి. మళ్లీ తమ ర్యాంకులను పెంచుకుని దేశం గర్వించేలా ఎదగాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### స్మార్ట్‌సిటీలను ఏర్పాటు చేయాలి

జహీరాబాద్ మాత్రమే ఎందుకు స్మార్ట్‌సిటీ కావాలె. గోదావరికి జన్మను ఇచ్చే ఆదిలాబాద్ లేదా కృష్ణను తనలో ఒంపుకొని ఉండే మహబూబ్‌నగర్,నల్గొండ ఎందుకు స్మార్ట్ సిటీలు కాకూడదు. ఎదులాపురంగా ప్రసిద్ధిగాంచిన కరీంనగరం చుట్టుముట్టు ప్రాంతాలలో ఎందుకు అభివృద్ధి పరుగులు తీయకూడదు. ఆదిలాబాద్‌లోని ఇంద్రవెల్లి ఎందుకు ఎమర్జింగ్ మార్కెట్ కాకూడదు. మెతుకు సీమలోని సిద్ధుడు తిరిగిన పేట సిద్ధిపేట ఒకస్మార్ట్‌సిటీగా అవతరిస్తే బాగుంటుంది. అలాగే ప్రాణహిత పరవళ్లు తొక్కే కరీంనగర్ కూడా స్మార్ట్ సిటీకి అర్హమైనది. 2015లో ప్రారంభించిన స్మార్ట్‌సిటీల మిషన్‌లో ఇప్పటికి 30 శాతం పట్టణాలు మాత్రమే ఆ రీతిలో ముందు అడుగు వేశాయి.మరి గడిచిన దశాబ్దకాలంలో ఈ మిషన్ ఎందుకు సఫలం కాలేకపోయింది అనేది పెద్ద ప్రశ్న.

-భారత అవినాష్, జనగామ

### గట్టి చర్యలు చేపట్టాలి

ప్రపంచవ్యాప్తంగా అనేక నగరాలు, పట్టణాలు కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నాయి. మానవ చర్యల వల్ల వాయుకాలుష్యం అంతకంతకు పెచ్చుమీరుతున్నది. ఒక్క వాయుకాలుష్యం కారణంగానే యేటా సుమారు 67 లక్షలమంది మృత్యువాత పడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది. ఇప్పటి కైనా కాలుష్య నియంత్రణ కోసం ప్రభుత్వాలు, వ్యవస్థలు, ప్రజలు చురుగ్గా కృషి చేయకపోతే భవిష్యత్తు అంధకారమే అవుతుంది. కనుక కాలుష్యాని అరికట్టే చర్యలు చేపట్టాలి.

-ఎ. పవన్‌కుమార్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# 'హైడ్రా' తిలాపాపం తలాపిడికెడు

**ఇకపోతే తెలంగాణా వ్యాప్తంగా కొందరు అధికారులు తమ అవినీతి పాపం ఎక్కడ బయటకు వస్తుందేమోనని ముందుగనే కూల్చివేసే కార్యక్రమం మొదలు పెట్టారు మహబూబ్‌నగర్‌లో మొన్న బుధవారం అర్ధరాత్రి కూల్చి వేశారు. ఇలాగే ఈ లక్ష్యం నెరవేరాలంటే ఎన్నో లక్షల కుటుంబాలు నిరాశ్రయులౌతారు. అందులో ముఖ్యం నాలాలపక్కన నివసిస్తున్నవారిలో అధికశాతం సన్నజనం, మధ్యతరగతి ప్రజలే.పెద్దలన్నట్టూ చట్టం తనపని తాను చేసుకొంటే ఇన్ని దశాబ్దాలపాటు ఇంతపెద్దఎత్తున ఆక్రమణలు జరిగే అవకాశమే లేదు.తిలాపాపం తలా పిరికెడు అన్నట్టు ఇందులో అందరూ భాగస్వాములే. వారందరిపై చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుందా?.అందుకే అన్నికోణాల్లో ఆలోచించి అడుగులు వేయాలి.ఎవరో చేసిన తప్పుకు మరొకరిని బలిచేయడం ఏమాత్రం సమంజసం కాదు.**

దామెర్ల సాయిబాబ

చట్టాలకు సామాన్యులు లోకువ, సమర్థులకు చట్టాలు లోకువంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారో కానీ మారిన కాలమాన పరిస్థితుల్లో అది అక్షరాల నిజమనిపిస్తున్నది.ఆర్థిక అంగ అధికార రాజకీయ బలం ఉన్నవారు తప్పుచేస్తే చర్యలు అటుంచి వేలెత్తి చూపడానికి కూడా జంకే దురదృష్ట పరిస్థితులు దాపురించాయి.గత నెల రోజులుగా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఆక్రమణలపై నూతన ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో వెలుగు చూస్తున్న అక్రమాలు విస్తుగొలుపుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఏకంగా చెరువులకు చెరువులనే ఆక్రమించుకొని ప్లాట్లు చేసి సొమ్ము చేసుకొంటే, మరి కొన్నిప్రాంతాల్లో చెరువుల శిఖం భూములను, బఫర్ జోన్‌లోని భూములను కబ్జా పెట్టి,కాలనీలుగా ఏర్పాటుచేసి అమాయకుల నుండి కోట్లాది రూపాయలు కొల్లగొట్టిన సంగతులు బయటపడుతున్నాయి. ఇది ఇప్పటికిప్పుడు ప్రారంభం కాలేదు. ఏనాటి నుండో మొదలైనా గత రెండు, మూడు దశాబ్దాలుగా జోరందుకున్నది. ఇది హైదరాబాద్‌కో లేక తెలంగాణా రాష్ట్రానికో పరిమితం కాలేదు, పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌తోసహా దేశమంతా విస్తరించిందనే చెప్పచ్చు. బడిత కలవాడిదే బర్రె అన్నట్లు ఈ ఆక్రణదారులు తమ ఆర్థిక, అంగ రాజ కీయ బలంతో కుంటలు, చెరువులతోపాటు వాటికి నీరు, వచ్చివేళ్లే కాలువలను కూడా ఆక్రమించుకొన్నారు. ఫలితంగా ఎంతో ఆహ్లాదకరంగా సుందరీయింగా ఉన్న వందలాది చిన్ననీటి వనరులు అధిక శాతం ఆక్రమణలకు గురికాగా మరికొన్ని మురికినీటి కూపాలుగా మారిపోయాయి. వీటికి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నడుంకట్టింది. చెరువులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను 'హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్' (హైడ్రా) తొలగించే కార్యక్రమం చేపట్టింది. ఇప్పటికే చిన్న, పెద్ద అన్నీకలిపి రెండు వందలకుపైగా నిర్మాణాలను తొలగించి చెరువులకు కొంతవరకు చెరవిడిపించింది. అయితే ఇక్కడ అనేక సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి. ఈ ఆక్రమణలు ఒక్క రోజో, రెండు రోజుల్లోనో మూడోకంటికి తెలియకుండా జరిగినవి కాదు. జరిగే అవకాశంకూడా లేదు. బహిరంగంగా పట్టపగలు పెద్ద పెద్ద యంత్రాలను పెట్టి కుంటలను చెరువులను మట్టితో పూడ్చుతున్నప్పుడు సంబంధిత అధికారగణం ఏం చేస్తున్నట్లు? అనుమతులు ఎలా ఇచ్చారు? పన్నులు ఎలా ఫిక్స్‌చేశారు? ఎలా వసూలు చేస్తున్నారు? ఇదంతా ఒక ఎత్తు అయితే ఆ అక్రమకాలనీలకు ప్రభుత్వ ధనంతో రోడ్లు ఎలా వేశారు? మంచినీటి, మురుగునీరు కనెక్షన్లు ఎలాఇచ్చారు? కొన్ని కాలనీల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమాలకు ఆనాటి మంత్రులు, ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఆనాటి శిలాఫలకాలు ఆయా కాలనీల్లో సజీవ సాక్ష్యాలుగా దర్శనమిస్తున్నాయి. ఇన్నేళ్ల తరువాత ఇప్పుడు ఏకంగా కూల్చివేయడం ఎంత వరకు సమంజసమో పెద్దలు ఆలోచించాలి. పరి మితిలేని ఆదాయం ఉన్న నల్లధనస్వాములకు ఇబ్బంది ఉండకపోవచ్చునేమో రెక్కాడితే కాని డొక్కాడని నిరుపేదలు, మధ్య పరిస్థితి మాటల్లో వర్ణించలేం. సొంత ఇల్లు అనేది ఈ వర్గాలకు జీవితకాల స్వప్నం. ఆ కలనెర వేర్చుకొనేందుకు ఆ వర్గాలు పడిన, పడుతున్నపాట్లు అన్నీ ఇన్నీకావు. జీవిత చివరి అంకంలో ఓ ఇల్లు సమకూర్చుకొని ప్రశాంతంగా ఉంటున్న వారికి తాముంటున్న ఇళ్లు అక్రమ కట్టడం అని, కూల్చివేస్తారనే వార్తలు కలవరపరుస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో మళ్లీ దళారులు ప్రవేశించి తాము ఏదో రకంగా కాపాడుతామని డబ్బులు వసూల్ చేసుకొంటున్నారనే వార్తలను ప్రభుత్వం ఖండించింది. అలాంటి వారిపై చర్యలు తీసుకొంటామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఇప్పటికే

## ఒక్క మాట

కొందరు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. ముఖ్యంగా నిరుపేదలు, మధ్యతరగతి వారిని దృష్టిలో పెట్టుకో వాలి. చెరువులను ఆక్రమించి ప్లాట్లు చేసి అమాయకులను మోసం చేసి అమ్మినవారిని, వారికి చేయూత నిచ్చిన అధి కారుల భరతం పట్టాలి.పర్యావరణాన్ని కాపాడేందుకు చిన్న నీటి వనరులను కాపాడాల్సిందే. అందులో మరోవాదనకు తావు లేదు. కానీ అందుకు చట్టాలున్నాయి. ఆ పరిధిలో వ్యవహరించాలి. అంతేకాని అర్ధరాత్రో, అపరాత్రో పోలీసులు, బుల్డోజర్లతో వెళ్లి, న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశం ఇవ్వకుండా కూల్చివేయడం ధర్మం కాదు. న్యాయస్థానాలకు వెళ్లడం వల్ల కొంత జాప్యం కావొచ్చేమో కానీ ఎవరి వాదన వాస్తవమో తేటతెల్లమౌతుంది. మరొకపక్క కాలుష్యకూపంగా తయారైన మూసీనదికి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభం కావడం హర్షించదగ్గ పరిణామం. వాస్తవానికి తారాస్థాయికి చేరిన నీటికాలుష్యం కొంతవరకైనా నివారించేందుకు నాలుగు దశాబ్దాల క్రితమే ప్రయత్నాలు ఆరంభమయ్యాయి. కోట్లాది రూపాయలు వెచ్చించినా పాలకుల్లో త్రికరణశుద్ధి లేకపోవడం వల్ల సమస్య జటిలంగా మారిందని చెప్పొచ్చు. నాలుగైదు దశాబ్దాల క్రితం మూసీ పరిస్థితి ఇలా లేదు. ఈ పరివాహక ప్రాంతాల్లో ఉన్న చిన్న నీటి వనరుల్లోని నీరు తాగేవారు. అంతకంటే ముందు చరిత్ర చూసినా ఇక్కడి చెరువుల నుండి కాకతీయ ప్రభువులు మంచినీటిని వరంగల్‌కు తీసుకుపోయేవారని చెప్తారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఘట్కేసర్ మండలం, ఎదులాబాద్‌లో ఉన్న చెరువును ఇందుకు ఉదహరించవచ్చు. మంచినీటికేకాక వందలాది మత్స్యకారుల కుటుంబాలకు అది జీవనాధారంగా ఉండేది. ఈ ఒక్క చెరువే కాదు ఆ ప్రాంతంలోని అనేక చెరువులు వ్యవసాయంతోపాటు చేపల పెంపకానికి వనరులుగా ఉండేవి. స్వాతంత్ర్యం అనంతరం పాలకుల నిర్వాకం ఫలితంగా మూసీతోపాటు ఇలాంటి చెరువులెన్నో ఆక్రమణలకు గురికాగా, మరికొన్ని కాలుష్యకాసారాలుగా మారిపోయాయి. ఈ కాలుష్యం విస్తరించే కొద్దీ ముందుగా జలచరాలు, పశుపక్ష్యాదులతోపాటు మానవ జీవనం కూడా ప్రశ్నార్థకంగా మారుతున్నది. ప్రస్తుతం మూసీలో కానీ, ఈ చెరువుల్లో కానీ నీటిని పశువులు కూడా ముట్టలేని పరిస్థితి. బట్టలు ఉతకడానికి, స్నానం చేయడానికి కూడా పనికిరావడంలేదు. పొలాలకు నీరుపారిస్తే పంట తాలుగా మారిపోతున్నది. చివరకు తాటి చెట్ల కల్లులో కూడా రసాయనికాలు చేరుకుంటున్నాయి. పరిస్థితి ఇంత తీవ్రరూపం దాల్చినా పాలకులు దీనిపై నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోయారు. అప్పుడప్పుడు జరగరాని సంఘటనలు జరిగి ప్రాణనష్టం జరిగినప్పుడు మాత్రం అంతో ఇంతో హడావుడి చేసి ఆ తర్వాత మరిచిపోయేవారు. 2009 మే నెలలో ఒకసారి హైదరాబాద్ నడిబొడ్డులో కలుషిత నీరు తాగి ఎనిమిది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోగా మరో రెండువందల మంది వరకు ఆస్పత్రులపాలయ్యారు. ఈ కాలుష్యానికి కారకులెవరు? కారణాలు ఏమిటి? స్పష్టంగా తెలిసినా మూలాల్లోకి వెళ్లడం లేదు. కలుషిత నీటితో ఉత్పత్తయ్యే కోట్లాది క్రిమికీటకాలు నిత్యం వేలాదిమందిని అనారోగ్యం పాలు చేస్తున్నాయి. హైదరాబాద్ నగర పరిధిలో ప్రతిరోజూ వెలువడుతున్న కోట్లాది లీటర్ల మురుగునీటిలో అందులో అధికశాతం వ్యర్థజలాలు శుద్ధికి నోచుకోకుండానే మూసీలోకి చేరుకుంటున్నాయి.ముఖ్యంగా ఈ నీరు ప్రవహిస్తున్న పలు ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. కిలోమీటర్ల కొద్దీ దుర్గంధభరితమైన వాసన వెదజల్లుతూ నీరు ప్రవహిస్తున్నా పట్టించుకునే నాథుడే లేడని చెప్పొచ్చు. కొన్నిప్రాంతాల్లో కామన్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఉన్నా అక్కడ సరైన రీతిలో శుద్ధికాకపోవడంతో పరిశ్రమలకు చెందిన నీరు పలురసాయనికాలతో మూసీలోకి చేరుకుంటున్నాయి. ఇష్టానుసారంగా వెలిసిన కొన్ని బహుళ అంతస్తుల నుండి వెలువడుతున్న మురికినీరు,వ్యర్థపదార్థాలు అన్నీ మూసీలోకి వదులుతున్నారు. ఏదిఏమైనా అటు చెరువుల ఆక్రమణలను తొలగించడం,మూసీని కాలుష్యం బారినుండి బయటపడేసి అందంగా తీర్చిదిద్దేందుకు పథకాలు సిద్ధం చేయడం ఆహ్వానించదగిన పరిణామం. ఇకపోతే తెలంగాణా వ్యాప్తంగా కొందరు అధికారులు తమ అవినీతి పాపం ఎక్కడ బయటకు వస్తుందోనని కూల్చివేసే కార్యక్రమంమొదలు పెట్టారు. మహబూబ్‌నగర్‌లో మొన్న బుధవారం అర్ధరాత్రి కూల్చి వేశారు. ఇలాగే ఈలక్ష్యం నెరవేరాలంటే ఎన్నోలక్షల కుటుంబాలు నిరాశ్రయులౌతారు. అందులో ముఖ్యంగా నాలాల పక్కన నివసిస్తున్న వారిలో అధికశాతం సన్నజనం, మధ్యతరగతి ప్రజలే. పెద్దలన్నట్టూ చట్టం తనపని తాను చేసుకొంటే ఇన్ని దశాబ్దాలపాటు ఇంతపెద్దఎత్తున ఆక్రమణలు జరిగే అవకాశమే లేదు. తిలాపాపం తలా పిడికెడు అన్నట్టు ఇందులో అందరూ భాగస్వాములే. వారందరిపై చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుందా? అందుకే అన్నికోణాల్లో ఆలోచించి అడుగులు వేయాలి. ఎవరో చేసిన తప్పుకు మరొకరిని బలిచేయడం ఏమాత్రం సమంజసం కాదు. ●

# వాయు కాలుష్యాన్ని అరికట్టేదెలా?

డా.కృష్ణ కుమార్ వేపకొమ్మ

చికాగో యూనివర్సిటీ, ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ (ఎపిక్) సమర్పించిన 'ఎయిర్ క్వాలిటీ లైఫ్ ఇండెక్స్-2024' నివేదిక ఆధారంగా, దేశంలో వాయుకాలుష్యం 2022లో 19.3 శాతం తగ్గిందని, దీంతో భారతీయుల సగటు ఆయుర్దాయం ఏడాదిపాటు పెరిగిందని అర్థమవుతుంది. భారత్‌లో కాలుష్యం తగ్గినా, పట్టణాల్లో మాత్రం కాలుష్యం పెరుగుతోంది. ఇది ఆందోళన కలిగించే విషయం. ఢిల్లీ విషయానికివస్తే అక్కడ గాలి కాలుష్యం కారణంగాప్రజల జీవితకాలం 12 సంవత్సరాలు తగ్గిపోతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలను మించిపోయిన స్థాయిలో,ఢిల్లీలో 1.8 కోట్ల మంది ప్రజలు అధిక కాలుష్యానికి గురవుతున్నారు. ఇది ఢిల్లీని ప్రపంచంలోనే అత్యంత కాలుష్యంగా ఉన్న నగరంగా పరిగణిస్తున్నదని సూచిస్తుంది.ప్రస్తుత కాలుష్య స్థాయిలు కొనసాగితే, భారతదేశపు జాతీయ ప్రమాణాల ప్రకారం,ఢిల్లీ నివాసితుల జీవిత కాలం కనీసం 8.5 సంవత్సరాలు తగ్గిపోవచ్చని అంచనా. పిఎమ్ 2.5 అనే సూక్ష్మకణాలు ఊపిరితిత్తుల లోతుల్లోకి చేరి, స్ట్రోక్, గెండు జబ్బులు, సిపిఓడి, ఊపిరితిత్తుల కేన్సర్, శ్వాస సంబంధిత ఇన్ఫెక్షన్ల వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. తాత్కాలిక కాలుష్యంతో కళ్లలో కలకలం, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు లక్షణాలు ఏర్పడవచ్చు. ఢిల్లీలో కాలుష్యానికి ప్రధాన కారణాలు వాహనాల ఎగ్జాస్ట్ వాయువులు, గ్యాస్ లేదా బొగ్గు కాల్చడం, పొగాకు పొగ, వ్యవసాయ కార్యకలాపాలు. నిపుణులు గాలి కాలుష్యాన్ని తగ్గించేందుకు జాగ్రత్తగా ఉండాలని సూచి




స్తున్నారు. ఎందుకంటే ఇది తాత్కాలిక, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. ఢిల్లీ ప్రభుత్వం ఈ యేడాది 'వింటర్ యాక్షన్ ప్లాన్'పై దృష్టి సారించింది. ముఖ్యంగా గాలి కాలుష్యాన్ని తగ్గించడంపై దృష్టిసారిస్తూ ప్రజల ప్రవర్తనలో మార్పు కలిగించడానికి చర్యలు తీసుకుంటోంది. ఈ పథకంలో వాహనాలు, పరిశ్రమలు, కదలిక ధూళి, పొగాకు కాల్చడం, పటాకులు పేల్చడం వంటి అంశాలపై దృష్టిపెట్టనుంది. ప్రభుత్వం పనిచేసే ఉద్యోగులను ఇంటి నుంచే పనిచేయమని ప్రోత్సహించాలని, వాహనాల వినియోగాన్ని పరిమితం చేసే స్వచ్ఛంద నిబంధనలను అమలు చేయాలని యోచిస్తోంది. వివిధ కార్యాలయాలకు భిన్నసమయాలు ఇవ్వడం, కాలుష్య స్థాయి ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి మార్గాలను కూడా పరిశీలించనున్నారు. ప్రముఖ నిపుణులు గాలికాలుష్యాన్ని తగ్గించేందుకు కృత్రిమవర్షం సాధానాన్ని కీలక సిఫారసుగా సూచించారు.నిపుణుల సూచనలమేరకు, కేంద్ర పర్యావరణ మంత్రితో సమావేశం కోసం లేఖను రాయలని నిర్ణయించారు. వివిధ ప్రాంతాల్లో కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి 14 ప్రధాన అంశాలపై దృష్టి పెట్టనున్నారు. వీటిలో వాహన కాలుష్యం, పరిశ్రమల కాలుష్యం, గార్బేజ్ కాల్చడం, పటాకుల వాడకం వంటి అంశాలు ఉన్నాయి. సెప్టెంబర్‌లో అన్ని శాఖలతో సమీక్షా సమావేశం నిర్వహించి, సంయుక్త కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నారు. ఈ చర్యలు ఢిల్లీలో గాలి నాణ్యతను మెరుగుపరచడం, ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడం కోసం కీలకమవుతాయి. ●

# యూపిఎస్ కంటే పాత పెన్షన్ విధానమే మేలు!

జి.కిషోర్ కుమార్

కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుతం ఉన్న 'జాతీయ పెన్షన్ పథకం'లో పదవీ విరమణ తరువాత 'ఫిక్సిడ్ పెన్షన్' రాదు అనే ఆందోళనకు పరిష్కారంగా, 23 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు చివరి జీతంలో 50 శాతం కచ్చితంగా పెన్షన్‌గా ఇచ్చేలా ప్రధాన మంత్రి నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం యూనిఫైడ్ పెన్షన్ స్కీం పేరుతో కొత్త పెన్షన్ పథకాన్ని రూపొందించి ఆమోదించడమైనదని ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఉద్యోగ సంఘాలు తిరిగి అమలుచేయాలని పోరాడుతున్న 'పాత పెన్షన్ పథకం'కు పెన్షన్ సంస్కరణలలో భాగంగా, ప్రభుత్వాలకి పెన్షన్ చెల్లింపులు భారమవుతున్నాయన్న నెపంతో ఆమోదయోగ్యం కాని విధంగా రూపొందించి ప్రస్తుతం అమలు చేస్తున్న 'జాతీయ పెన్షన్ పథకం'కి, పెన్షన్ అంశంపై పెరుగుతున్న దేశవ్యాప్త పోరాటాల వెల్లువను నిలువరించి ఉద్యోగవర్గాన్ని ప్రసన్నం చేసుకోవాలనే ప్రయత్నంలో భాగంగా ఎన్‌డిఏ 3.0 ప్రభుత్వం ప్రకటించిన ఏకీకృత పెన్షన్ పథకంకు మధ్య ఉన్న తేడాలను విశ్లేషించాల్సిన అవశ్యకత ఉంది. ఏకీకృత పెన్షన్ పథకం ఏప్రిల్ 1, 2025 నుండి అమలులోకి వస్తుందని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు నేషనల్ పెన్షన్ స్కీమ్ లేదా యూనిఫైడ్ పెన్షన్ స్కీంలలో దేనినైనా ఎంచుకోవచ్చని ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వ ఎన్‌పిఎస్ చందాదారులు కూడా యుపిఎస్‌కి మారే వెసులుబాటు కూడా ఉంటుందని కేంద్ర కేబినెట్ నిర్ణయాలలో భాగంగా పేర్కొన్నారు. యూనిఫైడ్ పెన్షన్ స్కీంలోని కొన్ని ముఖ్యాంశాలను పరిశీలించినట్లయితే, హామీ ఇవ్వబడిన కచ్చితమైన 50శాతం పూర్తి పెన్షన్ కోసం 25 సంవత్సరాల మధ్యకనీస సర్వీస్ చేసి ఉండాలి. పది నుండి 25 సంవత్సరాల మధ్య సర్వీస్ చేసిన వారికి ప్రపోర్షనేట్‌గా పెన్షన్ ఇస్తారు. రిటైర్మెంట్‌కు ముందు 12 నెలలలో తీసుకున్న సగటు ప్రాథమిక వేతనంలో 50శాతం పెన్షన్‌గా ఇస్తారు. పెన్షనర్ మరణానికి ముందు చివరిగా తీసుకున్న పెన్షన్‌లో 60శాతం పెన్షన్ కచ్చితంగాకుటుంబ పెన్షన్‌గా ఇవ్వడంతోపాటు కనీసం 10 సంవత్సరాల సర్వీసు తర్వాత సూపర్ యాన్యుయేషన్‌పై నెలకు కనీస పెన్షన్ రూ.పదివేలు హామీ ఇవ్వబడుతుంది. హామీ ఇవ్వబడిన పెన్షన్‌పై, కుటుంబ పెన్షన్‌నూ హామీ ఇవ్వడిన కనీస పెన్షన్‌పై సర్వీస్‌లో ఉన్న ఉద్యోగులులాగే పారిశ్రామిక కార్మికులకు ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఆధారంగా డియర్‌నెస్ అలవెన్స్ ఇస్తారు. కానీ వేతనసవరణ జరిగినప్పుడు కమిషన్ సిఫార్సుల మేరకు పెన్షన్, కుటుంబ పెన్షన్, కనీసపెన్షన్ సవరించటమనే అంశంపై యూపిఎస్‌లో స్పష్టత లేదు. అలాగే పూర్తయిన ప్రతి ఆరు నెలల సర్వీస్‌కు విరమణ తేదీ వరకు నెలవారీ వేతనంలో1/10వ వంతు మొత్తాన్ని గ్రాట్యూటీకి అదనంగా సూపర్ యాన్యుయేషన్‌లో ఒకేసారి మొత్తం చెల్లింపుచేస్తారు. ఈ చెల్లింపు హామీ ఇవ్వబడిన 50 శాతం పెన్షన్ పరిమాణాన్ని తగ్గించదు. కేంద్ర కేబినెట్ సెక్రటరీ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ వివిధ సంస్థలు, అన్ని రాష్ట్రాలలో వందకిపైగా సమావేశాలను నిర్వహించిందని, ఈ కమిటీ సూచనలు మేరకు ఈ యుపిఎస్ పెన్షన్ పథకం తయారు చేశామని పేర్కొన్నారు. అనేక కార్మిక సంఘాలు, స్వతంత్ర్య ఫెడరేషన్లు ఈ కమిటీ మీటింగ్‌ను బహిష్కరించాయనేది గమనార్హం. పాత పెన్షన్ పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తమ చివరి జీతంలో 50 శాతం కచ్చితంగా పెన్షన్, అలాగే సర్వీస్‌లో ఉన్న ఉద్యోగస్తులు లాగే దాని మీద డిఎ కూడా ఇస్తున్నారు. ఈమొత్తాన్ని పూర్తిగా కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లలో నుండి మాత్రమే చెల్లించేవారు. దీనికోసం ప్రత్యేక పెన్షన్ నిధి అంటూ లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతంలో ఎటువంటి మినహాయింపులులేకుండా పాత పెన్షన్ స్కీమ్ అమలయ్యేది. పదవీ విరమణ నాటికి బేసిక్ వేతనంలో 50శాతం ప్రతినెలా పెన్షన్‌గా నిర్ధారించడంతోపాటు వినియోగదారుల ధరల సూచీ పెరుగుదల ఆధారంగా డిఏను, వేతన సవరణ అనంతరం వివిధ వేతన సంఘాలు ఇచ్చిన నివేదికల ప్రకారం,పెరిగిన వేతన సవరణ సిఫార్సులను అమలు చేయడం అనేది పాతపెన్షన్ విధానంలో అనుసరిస్తున్న పద్ధతి. ఫలితంగా రిటైర్ అయిన ఉద్యోగికి పెన్షన్ మొత్తం కాలానగుణంగా మెరుగుపరచడంతో పాటు సాధారణ భవిష్యత్ నిధి, గ్రాట్యుటీ వంటివి ఉద్యోగ విరమణ సదుపాయాలు ఉండేవి. వీటితోపాటుగా పెన్షన్ తీసుకుంటున్న రిటైర్ అయిన ఉద్యోగి మరణిస్తే కుటుంబ సభ్యులకు పెన్షన్ ప్రయోజనాలు కల్పించే విధంగా ఫ్యామిలీ పెన్షన్ పథకం అమలయ్యేది. పాత పెన్షన్ పథకంలో పెన్షనర్ లేదా ఫ్యామిలీ పెన్షనర్‌కు 80 సంవత్సరాలు నిండినట్లయితే అదనంగా 20 శాతం 85 సంవత్సరాలు దాటితే 30 శాతం,తొంభై సంవత్సరాలు పైబడితే 40 శాతం, 95 సంవత్సరాలు దాటితే 50 శాతం, వంద సంవత్సరాలు దాటితే 100శాతం అదనపు పెన్షన్ ఇవ్వబడుతుంది. యూపిఎస్‌లోఅదనపు పెన్షన్ అంశానికి ఆస్కారం లేదు.ఓపిఎస్, ఎన్‌పిఎస్ పథకాలలో ఉన్న ఉమ్మడి అంశాల ప్రాతిపదికగా ఏకీకృత పెన్షన్ పథకాన్ని రూపొందించామని, అదనంగా 4.5 శాతం కంట్రిబ్యూషన్‌ను ఇస్తున్నామని ప్రభుత్వం పేర్కొంటున్నప్పటికీ జులై నాటికి జాతీయ పెన్షన్ పథకంలో ఉన్న 99,77,165 మంది ఉద్యోగుల పెన్షన్ నిధులు మొత్తం 10,53,850 కోట్లు అసెట్ అండ్ మేనేజ్‌మెంట్‌గా ఉన్న పెన్షన్ నిధులను స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టే ప్రయత్నాలకు కొనసాగింపుగానే ఏకీకృత పెన్షన్ పథకం రూపొందించబడింది. 2004 నుంచి వివిధ ప్రభుత్వరంగ సంస్థలలో నూతనంగా రిక్రూటైన ఉద్యోగులు ఓల్డ్ పెన్షన్ పథకం అమలుకోసం తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.వివిధ జాతీయ కార్మికసంఘాలు, ఇతర అన్నిసంఘాలు ధర్నాలను నిర్వహిస్తున్నాయి.ఉద్యమ తీవ్రత దృష్ట్యా కొన్ని రాష్ట్రాలలో ఓపిఎస్‌ను పునరుద్ధరించడం కూడా జరిగింది. ●



MN 5 PAGE-vjaff:MN 5 PAGE-vjaff 01/01/01 10:54 AM Page 1



# మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా స్వీకరించాలి

## మంత్రి నాదెండ్ల మనోహర్

**తెనాలి, ఆగస్టు 30 (ప్రభాతవార్త :** సామాజిక బాధ్యతతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర



వ్యాప్తంగా చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా తెనాలి మండలం ఎరుకలపూడి గ్రామంలో శుక్రవారం మంత్రి మనోహర్ గ్రామస్తులతో కలసి మొక్కలు నాటారు. కార యక్రమంలో పాల్గొన్న విద్యార్థులతో మంత్రి మనోహర్ మొక్కలు నాటించి వనమహోత్సవం వివరించారు. అనంతరం మంత్రి మనోహర్ మీడియాతో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం సంతోషకర మన్నారు. సమాజంలోని పౌరులందరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక బాధ్యతగా తీసుకుని ముందుకెళ్ళాలన్నారు. సెప్టెంబర్ రెండో తేదిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. యుద్ధ ప్రాతిపధికన తెనాలి మండలంలో పది వేల మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి మనోహర్ తెలిపారు. ఎరుకలపూడి గ్రామంలో నిర్వహించిన వనమహోత్సవంలో అధికార యంత్రాంగం, గ్రామస్తులు అందరూ కలసి విజయ వంతం చేసినందుకు అభినందనలు తెలిపారు. అనంతరం విద్యార్ధులకు స్కూలు యూనిఫామ్, బట్టలను మంత్రి మనోహర్ పంపిణీ చేశారు. కార్యక్రమం లో పసుపులేటి సామ్రాజ్యం, పసుపులేటి మురళీకృష్ణ, చందు సుబ్బారావు, అన్నదాసు నాగేశ్వరరావు, బొంత వెంకట స్వామి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సాదనాల సాయి ఉదయ్, మరియు జనసేన తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా వనమహోత్సవం

**ఎ కొండూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా చేపట్టిన వనం మనం కార్యక్రమంలో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు జడీ ్ర హైస్కూల్లో తెలుగుదేశం, జనసేన పార్టీల నేతలు శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తిరువూరు నియోజకవర్గ జెఎస్‌పి ఇన్‌చార్జ్ మనుబోలు శ్రీనివాసరావు, టిడిపి ప్రెసిడెంట్ బెజవాడ శంకర్ పాల్గొని మాట్లాడుతూ మానవ మనుగడకు వాతావరణ సమతుల్యానికి కాలుష్య నివారణకు మొక్కే ఆధారమని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని వీరు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ మోర్ల లక్ష్మీ



సాంబశివరావు, ఎస్ఎంసి ఛైర్మన్ ఎస్‌కె నాగుల్ మీరా మండల మైనార్టీ లీడర్ షేక్ ఆదం షరీఫ్, జనసేన గ్రామ అధ్యక్షుడు వల్లారపు పూర్ణ,హరి, షేక్ ఖాదర్ బాబు, పంచాయతీ సెక్రటరీ బి.గోపీకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ జంపాని ఏసురత్నం, హైస్కూల్ హెచ్ఎం స్వర్ణ కుమార్, జయరామ్, సిఆర్‌పి ఎన్ ప్రసాద్, కూటమి సభ్యులు, హైస్కూలు సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు.

# డోంగీ బాబాను వెంటనే అరెస్ట్‌చేసి శిక్షించాలి

## ముస్లీం సోదరుల నిరసన శాంతి ప్రదర్శన

**ఎ కొండూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త :** ఇస్లాం మత చివరి ప్రవక్త హజరత్ ముహమ్మద్ ముస్తఫా సల్లాలాహు అలైహివసల్లాంపై వ్యాఖ్యలు ముస్లీంల మనోభావాలను దెబ్బతీసే విధంగా మనసులను గాయపర్చే విధంగా ఉన్నాయని ఇటువంటి వ్యాఖ్యలు చేసిన డోంగీ బాబాని




మహారాష్ట్రకు చెందిన డోంగీ బాబారామ్ గిరి మహరాజ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ భవానీపురం హజరత్ గాలీబ్ షహిద్ బాబా దర్గా ప్రాంగణంలో శుక్రవారం ప్రత్యేక ప్రార్ధనల అనంతరం దర్గా మస్జీద్ ఖతీబో ఇమామ్ సయ్యద్ ముహమ్మద్ హాషిం అలీ హనఫీ ఖాద్రీ వారి ఆధ్వర్యంలో నిరసన శాంతి ప్రదర్శన (జులూస్) నిర్వహించారు. ఈ సందర్భంగా జగత్ ప్రవక్తపై డోంగీ బాబా రామ్ గిరి మహారాజ్ చేసిన వెంటనే అరెస్ట్ చేసి చట్టపరంగా శిక్షించి ముస్లీం మనోభావాలను కాపాడాలని ఖతీబో ఇమామ్ సయ్యద్ ముహమ్మద్ హాషి అలీ హనఫి ఖాదరీ, షేక్ ముహమ్మద్ సల్మాన్‌లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. హిందూ ముస్లీంల ఐక్యతతో ప్రపంచశాంతి వర్ధిల్లాలి హిందూ ముస్లీం భాయ్ భాయ్ అంటూ వీరు ఈ ప్రదర్శన (జులూస్)లో భారతదేశ సెక్యులరిజాన్ని లౌకిక వాదాన్ని కాపాడాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# భారతీయ రైల్వేలతో అమేజాన్ ఒప్పందం

**విజయవాడ, ఆగస్టు 30, ప్రభాత'వార్త' :** రవాణా వ్యవస్తను మరింత పెంచుకుని బలోపేతం చేసే దిశగా బారతీయ రైల్వేతో తాము ఒప్పందం (ఎంఒయు) చేసుకున్నట్లు అమేజాన్ ఇండియా ప్రతినిథులు ప్రకటించారు. భారతీయ రైల్వేకున్న ధృడమైన ప్రాంతీయ నెట్వర్క్ ద్వారా అమేజాన్ ఇండియా ప్యాకేజీలను విశ్వసనీయతతో, మరింత వేగవంతంగా రవాణా చేసేందుకు అమేజాన్ ట్రాన్స్‌పోర్టేషన్ సర్వీసెస్ ప్రై లిమిటెడ్, భారతీయ రైల్వేమంత్రిత్వ శాఖ లకు ఈ ఎంఒయు కుదిరిందన్నారు.

# ఎమ్మెస్సెస్ భవన్‌లో నందమూరి బాలకృష్ణ సినీ స్వర్ణోత్సవ వేడుకలు

**మంగళగిరి,ఆగస్టు 30,ప్రభాతవార్త :** నందమూరి బాలకృష్ణ సినీరంగ ప్రవేశం చేసి 50వసంతాలుపూర్తిచేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.టిడిపి కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో కేక్ కట్‌చేసి బాలకృష్ణ 50ఏళ్ళ సినీ ప్రయాణాన్ని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పట్టణ నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ సినీహీరో బాలకృష్ణ తనదైన నటనతో టాలీవుడ్‌లో టాప్ హీరో,ఓ లెజండ్‌గా నిలిచారన్నారు.1987లో బాలకృష్ణ నటించిన 8సినిమాలు విడుదల కాగా అవన్నీ మంచి విజయం అందుకోవడం ఓ రికార్డు అని చెప్పారు.జానపదం, పౌరాణికం, సాంఘీకం,ఇలా ఎన్నో వైవిద్యమైన సినిమాలు,పాత్రలు బాలకృష్ణ చేసినట్లు




తెలిపారు.రాజకీయాలో ్లనూ,బసవ తారకం క్యాన్సర్ ఆస్పత్రి చైర్మన్‌గా సేవలోనూ తానేమిటో చాటి చెప్పారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి,మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్లరాజు,మంగళగిరి మండల అధ్యక్షుడు తోట పార్ధసారధి,పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,కొమ్మా సుకుమార్,మహ్మద్ ఇబ్రహీం,ఎర్రగుంట్ల భాగ్యరావు,బాలకృష్ణ ఫ్యాన్స్ పట్టణ కార్యదర్శి మల్లెల నాగయ్య,బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ మెంబర్ జంజనం వెంకట సాంబశివరావు,నియోజకవర్గ ఎస్సీసెల్ అధికార ప్రతినిధి వెలగపాటి విలియం,బైరబోయిన శంకర్,షేక్ జిలానీ,షేక్ నజీర్,రంగిశెట్టి పెద్దబ్బాయి,మెడకాయల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వార్త

# ఎర్రమడు గ్రామంలో వనం మనం

**తిరువూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త :** వనం మనం కార్యక్రమం క్రింద మొక్కలను నాటే కార్యక్రమంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ బొర్ర మాధవి అధ్యక్షతన గ్రామ పెద్దలు మరియు గ్రామ సచివాలయ సిబ ్బంది అందరు పాల్గొని మొక్కలు నాటడం జరిగినది.



# హరితాంధ్రప్రదేశ్ కోసం అడుగేద్దాం

**వన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**మంగళగిరి,ఆగస్టు 30,ప్రభాతవార్త :** "హరితాంధ్ర కోసం అడుగేద్దాం...ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం" అన్న సమున్నత లక్ష్యంతో భవిష్యత్‌లో రాష్ట్రంలో 50శాతం విస్తీర్ణం గ్రీన్ కవర్ వచ్చేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని వనమహోత్సవం-



2024 సందర్భంగా సీఎం చంద్రబాబు వెల్లడించారు.శుక్రవారం మంగళగిరి ఎయిమ్స్ వద్ద ఏక పార్కులో ఏరా ్పటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్,కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు. వనమహోత్సవంలో చిన్నారుల చేత సిఎం చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు.చిన్నారుల భవిష యత్తే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని, ఈ నేపధ్యంలోనే వన మహోత ్సవ ప్రతిజ్ఞ చిన్నారుల చేత చేయించడం జరిగిందని సీఎం అన్నారు.ప్రతిఇల్లు ,ప్రతి ఊరు పచ్చదనంతో సింగారిద్దామని ప్రతిజ్ఞ చేశారు.ఇక నుంచి ఎక్కువ మొక్కలు నాటిన వారిని గుర్తించి అలాంటి వారికి ఆగస్టు 15,జనవరి 26న అవార్డులు అందించి ప్రోత్సహిస్తామని సభాముఖంగా ముఖ్యమంత్రి తెలిపారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు సీఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్,కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మొక్కలు నాటారు.కేంద్రమంత్రి, గుంటూరు ఎంపి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ మనం ఒక విత్తనం నాటినప్పుడు విత్తనం భూమిలో ఉంటుంది,డార్క్‌నెస్‌లో ఉంటుంది,అన్నింటిని చీల్చుకొని బయటకు వస్తుంది,ఇది మన జీవితానికి ఒక పోలిక చెట్టు సూర్యుడివైపు ఎదుగుతుంది,అంటే ప్రగతి వైపు కాంతి వైపు వెళుతుంది.జీవితం కూడా అలాంటిదే.. చెట్లవేర్లు బాగా విస్తరిస్తాయి.కనపడవు కాని చెట్టును బలంగా నిలబెడుతుంది.అలాగే మన వెనకుండే వారిని ఎప్పుడు మరవద్దన్నారు.కార్యక్రమంలో అటవీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అనంత రాము, ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రధ్యుమ్న,జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ,గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ చిరంజీవి చౌదరి, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ, అసిస్టెంట్ కలెక్టర్ పవార్



స్వప్నిల్ జగన్నాధ్,శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్‌కుమార్,జిల్లా అటవీ శాఖాధికారి మహబూబ్ భాష,విద్యార్థులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమగ్ర సర్వే

**ఎ కొండూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమగ్ర నివేదిక నిర్వహించినట్లు మండల పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ వి.స్వాతి, డాక్టర్ దివ్య శుక్రవారం మీడియాకు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో సర్వే నిర్వహించి రక్తనమూనాలు సేకరిస్తున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. ఇప్పటికే కిడ్నీ ప్రభావిత గిరిజన తండా గ్రామాల్లో సర్వే పూర్తయిం దని,



మిగిలిన గ్రామాల్లో సెప్టెంబరు 5వరకు రక్త నమూనాలు సేకరించడం జరుగుతుందని, శుక్రవారం రామ చంద్రాపురం గ్రామంలో 32మందికి రక్తనమూనాలు సేకరించినట్లు డాక్టర్లు స్వాతి, దివ్య తెలిపారు. ఈ కార్యక్ర ్మంలో ఎంఎల్‌హెచ్‌పి. దీప, ఎఎన్ఎం అరుణ, ఎంపిహెచ్ఎ సువర్ణరాజు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి :జడ్జి

**ఎ కొండూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త :** ఎపి హైకోర్టు ఆదేశానుసారం ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎఫ్ సిఎం మెజిస్ట్రేట్ కమ్ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె.మోతీలాల్ ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల / పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఈ కళాశాల / పాఠశాలలో విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు.



అందుకున్న ప్రభుత్వ పథకాలు సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో తిరువూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకధాని లక్ష్మీనారాయణ, సీనియర్ అడ్వకేట్స్ సంకురాత్రి జనార్ధన్‌రావు, మేకల నాగేంద్రప్రసాద్, చిలకా హేమంత్, అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ మళావత్ రాము, కళాశాల / పాఠశాల ప్రిన్సిపాల్ సిద్ధయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# సువాసినులచే శ్రావణ శుక్రవారం కుంకుమ పూజలు

**గుంటూరు కల్చరల్,ఆగష్టు 30,ప్రభాతవార్త :** స్థానిక సిద్దార్ధ నగర్‌లోని శ్రీకనకమహాలక్ష్మీ మందిరం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ ఘంటసాల విజయస్వామి ఆధ్వర్యంలో శ్రావణమాస పూజల సందర్భంగా చివరి శ్రావణమాస శుక్రవారం శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారిని లక్ష్మీదేవిగా విశేషంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో వేదమంత్రాల నడుమ సువాసినులచే కుంకుమ పూజలు, పారాయణాలు విశేష పూజలు నిర్వహించారు. మహాహారతి, మంత్రపుష్పం



అనంతరం తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఘంటసాల విజయ స్వామి మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం తొలుత శ్రీచక్రపూజ,లింగాభిషేకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# వాసవి అమ్మవారికి విశేష పూజలు

**సత్తెనపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రావణమాసం నాల్గవ శుక్రవారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

# సెప్టెంబర్ 1న అవగాహన...లో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్,ఆగస్టు 30,ప్రభాతవార్త : అవగాహన సంస ్థ గత 15సంవత ్సరాలుగా ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం ఎముకలు,కీళ్ళు,కండరాల వ్యాధులపై సభ నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.సెపె ్టంబర్ 1 ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభకు ప్రధానవక ్తగా డాక్టర్ సిహెచ్ విజయ్‌కుమార్ పాల్గొంటారన్నారు.కావున ఆరోగ్యాభిలాషులందరూ ఈ ఆరోగ్యసభకు హాజరు కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# సువాసినులచే శ్రావణమాస చివరి శుక్రవారం వ్రతాలు

**గుంటూరు కల్చరల్,ఆగస్టు 30,ప్రభాత వార్త :** స్థానిక శ్యామలా నగర్‌లోని శ్రీసీతారామ దేవస్థానంలో ప్రధానపూజారి నరేంద్ర కృష్ణమాచార్యులు నిర్వహణలో శ్రావణమాస చివరి శుక్రవారం ఉదయం 10గంటలకు సువాసినులచే శ్రావణ శుక్రవార వ్రతాలను వేదమంత్రాల నడుమ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. విశేషహారతి, మంత్ర పుష్పం అనంతరం తీర్థ ప్రసాదాలను అందించారు.



# నగరంలో వనం మనం ప్రకృతి పిలుస్తోంది

**తిరువూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త :** తిరువూరు నగర పంచాయతీ పరిధిలో ప్రభుత్వం చేపట్టిన "వనం మనం ప్రకృతి పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆర్డీవో కార్యాలయములో శ్రీ పొట్టిశ్రీరాములు పార్క్‌లో



మొక్కలు నాటిన రెవెన్యూ డివిజినల్ అధికారి కె.మాధవి మున్సిపల్ చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయి, మున్సిపల్ కమీషనర్ జి.లోవరాజు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ వెలుగోటి విజయలక్ష్మి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లావణ్య త్రిపాఠి ప్రారంభించిన ఫియోనా రిఫైన్డ్ ఆయిల్

**విజయవాడ, ఆగస్టు 30, ప్రభాత'వార్త' :** ఫియోనా రిఫైన్డ్ ఆయిల్‌ను ప్రముఖ నటి లావణ్య త్రిపాఠి విజయవాడలో శుక్రవారం ప్రారంభించారు. రిఫైన ్డ స్కివర్ ఆయిల్లో పౌష్టికాహారానికి కీలకమైన విటమిన్ ఏడిఇలతో కూడిన ఈ ఆయిల్‌ను కొత్త ఒ్రపటియో ఫార్ములాతో సియోనాను వంటచేయడానికి ఒక అత్యుత్తమ ఎంపిక అని ఉత్పత్తిదారు



బంగీ ఇండియా వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ వినయ్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. విశిష్టమైన వంటనూనెలకు ప్రాధాన్యతనిచ్చేతెలంగాణ, ఆంధ్రప్రజలకు తమ ఫియోనా రిఫైన్డ్ ఆయిల్ కు మంచి ఆదరణ లభిస్తుందని విశ్వసిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిథులు, నగర ప్రముఖులు, నగర ప్రజలు పాల్గొన్నారు.

# ఫుల్లీ లోడెడ్ ది ఐక్యూ జెడ్9ఎస్

**విజయవాడ, ఆగస్టు 30, ప్రభాత'వార్త' :** ఐక్యూ అధిక పనితీరుగల స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ జెడ్9ఎస్ ప్రో 5జి, ఐక్యూ జెడ్ఎస్ 5జితో సహా పూర్తిగా లోడ్‌చేయబడ్డ ఐక్యూ జెడ్9ఎస్ సిరిస్ పరిశ్రమ బెంచ్‌మార్క్ ను సెట్‌చేస్తుందని సంస్థ సిఇఒ నిపున్ మరియా ప్రకటించారు. అమేజాన్‌లో నేటినుండి అందుబాటులోకి వచ్చే ఈ ఫోన్లు జెడ్9ఎస్ 5జి, 8జిబి+128జిబి, 8జిబి, 256జిబి, 12జిబి+256జిబి వేరియంట్లతో టైటానియం, 2 పిఎం రెండు రంగుల్లో ఆకుపచ్చ రంగు వేరియంట్లు తో అందుబాటులో వుంటుందన్నారు.

# 91ఏళ్ళ క్యాన్సర్ రోగికి ఏఓఐ లో చికిత్స విజయవంతం

**విజయవాడ, ఆగస్టు 30, ప్రభాత'వార్త' :** నాలుక క్యాన్సర్‌తో తీవ్రస్తాయిలో బాధపడుతున్న 91 ఏళ్ళ వయస్సుగల రాధాకృష్ణమూర్తి అనే రోగికి అమెరికన్ అంకాలజి ఇన్‌స్టిట్యూట్‌లో (ఏఐఒ)లో విజయవంతంగా డా సాయి స్నేహిత్ సంరక్షణలో విజయవంతంగా చికిత్స నందించినట్లు సిటిఎస్ఐ దక్షిణాసియా సిఇఒ హరీష్ త్రివేది, ఏఓఐ ఆర్సీవోవో మహీందర్‌రెడ్డిలు వెల్లడించారు. విజయవాడలో ప్రపంచస్థాయి క్యాన్సర్ సంరక్షణకు ఉన్న అవకాశాలను ఏఓఐ నిరూపించిందన్నారు. తమ డాక్టర్ల బృందం అందించిన అసాధారణ చికిత్స పట్ల తాము ఎంతోగర్విస్తున్నామన్నారు.

# శాంసంగ్ టివి ప్లస్ ఛానెల్ ఆఫరింగ్ విస్తరణ

**విజయవాడ, ఆగస్టు 30, ప్రభాత'వార్త' :** తమ పోర్ట్‌ఫోలియోలో ఆజ్‌తక్ హెచ్‌డి, ది లాలాన్‌టాప్‌ను తీసుకొచ్చినట్లు సాంసంగ్ టివిప్లస్ ప్రతినిథులు ప్రకటించారు. సామ్‌సంగ్ టివిప్లస్, టివి టుడే నెట్వర్క్ మధ్య భాగస్వామ్య, అత్యదిక నాణ్యత గల ప్రోగ్రామింగ్‌ను అందించడానికి అధికంగా కనెక్ట్‌చేయబడ్డ భారత్‌లోని మిలియన్లమంది వీక్షకుల అభివృద్ధి చెందిన అవసరాలను తీర్చడానికి 100కి పైగా వేగవంతమైన ప్రసార చానెల్స్‌తో సామ్‌సంగ్ టివిషోలు, డిమాండ్ చలనచిత్రాలను అందించడంద్వారా తమ నిబద్ధతను నొక్కి చెబుతుందన్నారు.

# 1100బంగారు పుష్పాలు, కలువపూలతో విశేష పూజలు

గుంటూరు కల్చరల్,ఆగస్టు 30,ప్రభాతవార్త : స్థానిక అరండల్‌పేటలోని శ్రీఅష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి దేవస్థానంలో ప్రధాన అర్చకులు మర్రిపాటి ప్రసాద్,బృందం ఆధ్వర్యంలో శ్రావణ మాస కోటి కుంకుమార్చన మహోత్సవాల్లో భాగంగా చివరి శ్రావణ శుక్రవారం ఉదయం గోపూజ,శ్రీ చక్ర మేరుకు విశేషాభిషేకార్చనలు జరిగాయి.అనంతరం వరలక్ష్మీ అమ్మవారికి 1100బంగారు పుష్పాలు, కలువపూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష హారతులు,మంత్రపుష్పం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ సందర్భంగా మర్రిపాటి ప్రసాద్ మాట్లాడుతూ అమ్మవార్లకు లక్ష గాజుల పూజ,శాంతిహోమం పూర్ణాహుతి అన్నప్రసాద వితరణ జరుగుతుం దన్నారు.



# విద్యార్థి దశ చాలా కీలకం : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త :** విద్యార్థి దశ చాలా కీలకమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిండ్‌బాబు అన్నారు. శుక్రవారం జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో మీట్ విత్ స్టూడెంట్స్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్దేశించుకునే సమయంలో మంచి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. పేద కుటుంబాల నుండి వచ్చినవారు తమ కుటుంబాలను పేదరికం నుండి బయటకు తీసుకువచ్చేందుకు చదువు మాత్రమే ఉపయోగపడుతుందని గుర్తించాలన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సమయాన్ని వృధా చేసుకోవద్దన్నారు. అబ్దుల్ కలాం వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.



చదువులో నిర్లక్ష్యం వద్దని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిండ్‌బాబు పేర్కొన్నారు. జెఎన్‌టియు ఇన్‌చార్జి వైస్ ఛాన్స్‌లర్ కె.వి.ఎస్.జి. మురళీకృష్ణ, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

**క్రీడాకారులకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే అరవిండ్‌బాబు...**

స్థానిక బరంపేటలో ఉన్న కాసు బ్రహ్మానందరెడ్డి మున్సిపల్ పాఠశాలలో విజేతలైన విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిండ్‌బాబు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవిండ్‌బాబు మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క విద్యార్థి తమకు ఇష్టమైన ఏదో ఒక క్రీడలో పాల్గొనాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిండ్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.జిలానీమాలిక్, అబ్దుల్ గఫార్, డానియేలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య లోపం తలెత్తకుండా చూడాలి

## -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, ఆగస్టు 30,ప్రభాతవార్త:** ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పట్టణంలో



పట్టణంలో పర్యటిస్తూ పారిశుధ్య లోపంపై అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

పారిశుధ్య సమస్య తలెత్తకుండా చూడాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం పట్టణం లోని పలు వార్డుల్లో రమేష్ బాబు పర్యటించి కలువలను, చెత్తాచెదారాల ను పరిశీలించారు. స్థానిక సహస్రలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద కాలువను పరిశీలించారు. కాలువల్లో సిల్ట్‌ను తొలగించాలని ఆదేశించారు. ఇటీవల మేజర్ డ్రైయిన్‌లలో పూడిక తీసిన వాటిని పరిశీలించారు. గృహాల వారు కూడా తడి, పొడి చెత్తను రోడ్ల పై వదవేయకుండా మునిసిపల్ పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని సూచించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎమినిటీస్ కొంత మంది విధులకు సక్రమంగా హాజరుకాక పోవడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ నిర్ణీత సమయానికి విధుల్లోకి రావాలని ఆదేశించారు. ప్రతి ఉద్యోగి ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. అనంతరం మునిసిపల్ కార్యాలయంలోని ప్రతి బ్రాంచ్‌ను పరిశీలించారు. మునిసిపల్ కార్యాలయం పరిసరాలను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. సిబ్బంది కూడా పైళ్ళను సక్రమంగా సర్ది ఉంచుకోవాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు న్నాయా..? అని అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ టివిఎస్‌ఎన్ ప్రసాద్, పలువురు శానిటేషన్ సెక్రటరీలు ఉన్నారు.

# డాక్టర్ కందిమళ్లకు తెలుగుభాషా పురస్కారం

**చిలకలూరిపేట,ఆగస్టు30,ప్రభాతవార్త:** తెలుగుభాషా వికాసానికి నాటక ప్రక్రియద్వారా విశేష కృషిచేస్తున్న పట్టణానికి చెందిన డాక్టర్ కందిమళ్ల సాంబశివరావుకు తెలుగు భాషా పురస్కారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు గురువారం ప్రధానం చేశారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన తెలుగుభాషా దినోత్సవ వేడుకలలో చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సభకు రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షత వహించారు.




ప్రముఖ నాటక రచయితగా, పరిశోదకునిగా గుర్తింపు పొందిన డాక్టర్ కందిమళ్ల సాంబశివ రావు స్థానిక డిఆర్‌ఎన్‌ఎస్‌సివిఎస్ కళాశాలలు అధ్యాపకునిగా, రీడర్‌గా, ఫ్రొపెసర్ గా 39 సంవత్సరాలు పనిచేశారు. కందిమళ్ల 17నాటకాలు, నాటికలను రచించగా అవి పరిషత్తులలో వందలాది బహుమతులను పొందాయి. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాల యం నుండి తెలుగు నాటకరంగం నూతన ధోరణులు-ప్రయోగాలు అనే అంశంపై పరిశోధన చేసి కందిమళ్ల పిహెచ్‌డి పట్టాను పొందారు. బరంపురం విశ్వవిద్యాలయం నుండి గుంటూరుజిల్లా నాటకరంగ పరిశోధన చేసి డి లిట్ పట్టాను పొందారు. భారతీయ నాటకరంగ చరిత్రలో ఈ పట్టాను పొందిన పరిశోధకుడు డాక్టర్ కందిమళ్ల ఒక్కరే. ప్రకాశం జిల్లా రైతు మాండలికంలో కందిమళ్ల రచించిన సైసై జోడెడ్లబండి నాటకం బంగారు నంది పురస్కారాన్ని పొందింది. ఈ నాటకం అన్నదాత సుఖీభవా పేరుతో కన్నడ భాషలోకి అనువదించబడింది. తెలుగు నాటకరంగంపై 10 గ్రంథాలను రచించగా రెండు గ్రంథాలకు ఉత్తమ నాటక గ్రంథాలుగా నంది అవార్డులు లభించాయి. 1997లో వావిలాల అధ్యక్షులుగా ఆచార్య గంగప్ప కార్యదర్శిగా గుంటూరులో తొలిసారిగా నిర్వహించిన తెలుగు భాషా పరిరక్షణ సమితి రాష్ట్రస్థాయి సదస్సుకు నిర్వాహకునిగా వ్యవహరించారు. 2002లో నెలకొల్పిన తెలుగు భాషోద్యమ సమాఖ్య సాంస్కృతిక విభాగం కన్వీనర్‌గా తెలుగు భాషా పరిరక్షణ కోసం పనిచేశారు. మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల విశ్వవిద్యాలయాలు నిర్వహించిన జాతీయ సదస్సులో 40 పరిశోధన పత్రాలను సమర్పించారు.తెలుగు నాటకరంగంపై 200వ్యాసాలను రచించారు. తెలుగుభాషా భోదనతోపాటు నాటకరచన పరిశోధనతో భాషా వికాసానికి డాక్టర్ కందిమళ్ల విశేష కృషి చేస్తున్నారు.

# ఎయంజి పాఠశాలకు రాష్ట్రస్థాయి క్రీడా ప్రతిభా పురస్కారం

**చిలకలూరిపేట,ఆగస్టు30,ప్రభాతవార్త:** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా 2023-24 విద్యా సంవత్సరంలో పాఠశాల క్రీడలలో అత్యంత ప్రతిభ కనపరిచిన ఎయంజి విద్యార్ధులకు క్రీడా ప్రతిభా పురస్కారాలు దక్కాయి. 963 పాయింట్లు సాధించిన ఎయంజి పాఠశాల విద్యార్ధులు రాష్ట్రస్థాయిలో మూడవస్థానం, పల్నాడు జిల్లా స్థాయిలో ప్రథమస్థానం సాధించారు. ఈ సందర్భంగా వారు పల్నాడుజిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు చేతులమీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈకార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎయంజి పాఠశాలలో జరిగిన అభినందన సభకు ముఖ్యఅతిధిగా ఎయంజి ఇండియా ఇంటర్నేషనల్ డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతి పాల్గొని క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో వరుసగా



మూడుసార్లు ఈ అవార్డును కైవసం చేసుకోవడం ఎంతో ఆనందించదగ్గ విషయంఅని క్రీడాకారులను కొనియాడారు. రాష్ట్రస్థాయిలో స్పోర్ట్స్‌ఎక్స్‌లెన్స్ అవార్డును కైవసం చేసుకున్న పల్నాడుజిల్లా వ్యాయామఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఖాదర్‌మస్తాన్, చిలకలూరిపేట వ్యాయామ ఉపాధ్యాయసంఘం అధ్యక్షులు ఖాసీం బుడే, కార్యదర్శి ఫిలిప్‌రాజు, సంఘ సభ్యులు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు వేణు, ఇస్మాయిల్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, అమీర్, సివిఎస్‌రాజు, గురునాధ్, డైరక్టర్లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె కృపాదానం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్ధిని, విద్యార్ధులు, క్రీడాకారులను మరియు వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, రాజేష్ లను అభినందించారు.

# భక్తులకు కనువిందు చేసిన అలంకరణ

**పొన్నూరు, ఆగస్టు 30,ప్రభాతవార్త:** శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని శ్రీ కనకదుర్గమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో అలంకరణ చేశారు. అమ్మవారి అలంకరణ భక్తులకు కనువిందు చేసింది. శ్రావణ శుక్రవారం అమ్మవారిని దర్శించుకుంటే సర్వ సుఖాలు, సుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. దీంతో అమ్మవారిని దర్శించుకునేందుకు వేకువ జామునుంచే భక్తులు క్యూ కట్టారు. కుంకుమార్చనలు, వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో అమ్మవారికి విశేషాలంకరణ నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వ్రతాలను ఆచరించారు. భక్తులకు ఎలాంటి అవసౌకర్యం కలుగకుండా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ ఏర్పాట్లు చేశారు.



# భక్తి శ్రద్ధలతో విజ్ఞాన్స్‌లో వరలక్ష్మీ వ్రత వేడుకలు

పొన్నూరు, ఆగస్టు 30,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని వరలక్ష్మీ వ్రతాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ యూనివర్సిటీ సిబ్బంది, పలువురు విద్యార్థులు సామూహిక



వ్రత పూజలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ వ్రతమంటే నియమబద్ధమైన నడవడిక, క్రమశిక్షణతో కూడిన ఆచరణ, వ్యక్తిగత, వృత్తిగత జీవితాల్లో ప్రాముఖ్యాన్ని తెలియజెప్పడమే వ్రతంలోని ఆంతర్యమన్నారు. వరం అంటే శ్రేష్ఠతని, మనకు దక్కేది ఏదైనా అత్యుత్తమైనదిగా ఉండాలని కోరుకుంటామన్నారు. అలాగే జీవితంలో ఏ బాధ్యతల్ని స్వీకరించినా ఉత్తమంగా నిర్వర్తించాల న్నారు. శ్రద్ధ, ఆసక్తులతో చేస్తేనే సత్ఫలితాలు వస్తాయన్నారు. కాబట్టి చదువైనా, ఇతర పనులైనా మనసుపెట్టి పూర్తి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆహ్లాదానికి, ఉత్సాహానికి, ప్రసన్నతకు, చిరునవ్వుకు అమ్మవారు ప్రతీక అని తెలిపారు. ప్రసన్నంగా, కారుణ్యంతో సౌమ్యలక్ష్మిగా కనిపించే ఆ తల్లే ఆగ్రహిస్తే వీరలక్ష్మిగా మారుతుందన్నారు. ఆశావహ దృక్పథంతో విజయం సాధిస్తే జయలక్ష్మిని, తలపెట్టిన కార్యానికి కావాల్సిన విజ్ఞానం, సమయస్ఫూర్తి, నిర్ణయ శక్తులను సంపాదించడం ద్వారా విద్యాలక్ష్మిని ఆరాధించవచ్చునన్నారు. మిగిలిన లక్ష్మీ పూజలకంటే వరలక్ష్మీ పూజ శ్రేష్టమని, విశేష ఫలితాలు దక్కుతాయన్నారు. తొలుత విఘ్నేశ్వర పూజ అనంతరం వరలక్ష్మీ వ్రతం కొనసాగింది. కళాశాల విద్యార్థినులు ప్రత్యేక పూజల్లో ఆసక్తిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య సతీమణి లావు నిర్మల, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వృక్ష జాతులకు చెందిన మొక్కలు నాటడం ఉపయోగ కరం : ఎమ్‌బివి

**యడ్లపాడు, అగష్టు 30, ప్రభాతవార్త :** స్థానిక వృక్ష జాతులకు చెందిన మొక్కలు నాటడం ద్వారా జీవ వైవిధ్యాన్ని, నేల అరోగ్యాన్ని సంపూర్ణంగా కాపాడవచ్చునని, తద్వారా పర్యావరణ సమతుల్యత, మానవ అరోగ్యాన్ని కాపాడిన వాళ్లమవుతాం అని కళాశాల సెక్రటరీ ఎమ్‌బివి సత్యనారాయణ పేర్కొన్నారు. మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలో ఉన్న మిట్టపల్లి కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఏక్ పేడ్ మా కే నామ్ మరియు వన మహోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్ధులు, విద్యార్ధినులు, అధ్యాపక బృంధం కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపి కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ



అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని, అ మొక్కను అమ్మను చూసుకున్నట్లు జాగ్రత్తగా చూసుకోవాలని, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి ఈ ప్రచారాన్ని ప్రారంభించారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఎవో సిహెచ్ శ్రీనివాసరావు, ఎన్‌ఎస్‌ఎస్ విభాగ అధిపతి యం సుజన్ కుమార్, వివిధ విభాగాదిపతులు, విద్యార్ధిని, విద్యార్ధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సతీమణికి శుభాకాంక్షలు చెబితే తప్పేముంది

## -నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం

**చిలకలూరిపేట,ఆగష్టు30,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే సతీమణికి పుట్టినరోజు సందర్బంగా అధికారులు శుభాకాంక్షలు చెబితే తప్పేముంది అని నవరతం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి సతీమణి వెంకటకుమారికి అధికారులు శుభాకాంక్షలు తెలియచేయడంపై ఇటీవల వివాద స్పదంగా వచ్చిన సంఘటనలకు ఆయన ఖండించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ మహిళగా, శాసనసభ్యుని భార్యగా ఎంతోమందికి ఎన్నో సంవత్సరాల నుండి ఆమె ప్రజలకు సేవలు అందించారని తెలిపారు. ఆమెకు శుభాకాంక్షలు తెలియచేయటాన్ని కొందరు వివాదస్పదం చేయడం బాధాకరమని అన్నారు. కూటమి ప్రభుత్వంలో పార్టీలు, అధికారుల మధ్య సమన్వయం అవసరమని తెలిపారు.

# ఎడతెరప లేని వర్షం..చిగురిస్తున్న రైతన్న అశలు..

**యడ్లపాడు, అగస్టు 30, ప్రభాతవార్త :** బంగాళ ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం కారణంగా మండలంలో ఎడతెరపని వర ్షం శుక్రవారం ఉదయం నుండి పడుతుంది. ఉదయం నుండి పడుతున్న వర్షంకు పొలాలు జలమైనాయి. అంతే కాకుండా ఇప్పటి వరకు అతి ఉష్ో ్ణగ్రతల కారణంగా సరిఅయిన వర ్షం లేక వడలిపోతున్న పంటలకు ప్రాణంపోసిన విధంగా ఉందని రైతులు అంటున్నారు. ఎడతెరపని విధంగా కురుస్తున్న వర్షాలకు



పొలాలలో ఉన్న చిన్నపాటి గుంటలు నీటితో కళకళలాడుతన్నాయి. అదేవిధంగా పొలాలకు నీరు సంవృద్ధిగా సరిపోవటంతో పల్లపు పొలాలలో నీరు నిల్వ అవుతుందని రైతులు తెలుపుతున్నారు.

# రూరల్ ఎస్సైగా కిరణ్‌బాబు

**పొన్నూరు, ఆగస్టు 30,ప్రభాతవార్త:** పొన్నూరు రూరల్ ఎస్సైగా గండు కిరణ్‌బాబు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా నెల్లూరు పట్టణం సంతపేట ఎస్సైగా పనిచేస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేసిన బండ్ల భార్గవ్ నగరం ఎస్సైగా బదిలీ అయ్యారు. కిరణ్‌బాబు గతంలో సుమారు పదేళ్ళ క్రితం పొన్నూరురూరల్ ఎస్సైగా పనిచేశారు. ఆ తర్వాత నగరంపాలెం, రేపల్లె, స్పెషల్ బ్రాంచి, డిసిఆర్‌లలో పనిచేశారు. ఈ సందర్భంగా కిరణ్‌బాబు మాట్లాడుతూ పొన్నూరు మండలంపై కొంత అవగాహన ఉందని, ప్రజలందరికీ అందుబాటులో ఉండి సమ్యలను పరిష్కరిస్తానన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్ధాలను విక్రయించినా, వాడినా శిక్షార్హులు అవుతారని చెప్పారు. పేకాట, జూదం, కోడి పందాలు తదితర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. ప్రజల సమస్యలను స్వయంగా కలిసి పరిష్కరించుకోవచ్చున్నారు. ప్రజలు కూడా సహకరిస్తే సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తానన్నారు.

# లోతట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మున్సిపల్ కమీషనర్

**వినుకొండ,ఆగస్టు30,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురుస్తున్న అధిక వర్షాలు కారణంగా పట్టణ ప్రజలు,లోతట్ ్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు ముఖ్యంగా వృద్దులు, పిల్లలు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాదులు ప్రభలే అవకాశం ఉన్నందున్న కాలిచల్లార్చిన నీరు, వేడి ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించాలని ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.



# ఘనంగా వనమహోత్సవం

**పొన్నూరు, ఆగస్టు 30,ప్రభాతవార్త:** పట్టణ, మండల పరిధిలో శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ఖాళీప్రదేశాలు, రోడ్ల మార్జిన్లు తదితర చోట్ల మొక్కలను నాటారు. పర్యావరణ సమతుల్యత పాటించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొని మొక్కలను నాటారు. రాష్ట్రంలో గుబురుశాతాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 29శాతం ఉన్న గుబురుశాతాన్ని 50శాతానికి పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పర్యావరణ సమతుల్యత పాటిస్తేనే ఈ భూమిపై సకల జీవరాశులు మనుగడ



సాగిస్తాయన్నారు. నాలుగు, ఐదు వార్డుల్లో పఠాన్ పిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్‌లు, పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొని మొక్కలను నాటారు.

# సంగం డెయిరీ సేవలు సద్వినియోగం చేసుకోండి

## -సంగం డెయిరీ డైరెక్టర్ రామారావు


పొన్నూరు, ఆగస్టు 30,ప్రభాతవార్త: పాల ఉత్పత్తిదారులు సంగం డెయిరీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లోని పాడి రైతులకు సంగం డెయిరీ బోనస్ పంపిణీ చేసింది. ఈ



సందర్భంగా రామారావు మాట్లాడుతూ సంగం డెయిరీకి పాలు పోయడం ద్వారా ఉత్పత్తిదారులకు నాణ్యమైన దాణా అతి తక్కువ ధరకు సరఫరా చేయడంతోపాటు, పాలు పోసిన రైతులకు బోనస్‌కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తోట రామచంద్రయ్యవెండర్‌లో 44మంది రైతులకు రూ.1,44,719లు, తోట హైమావతి వెండర్ నందు 39మందికి రూ.1,28,492, పెదపాలెంలో 31మందికి రూ.48,650, పెద ఇటికంపాడులో 55మంది రైతులకు రూ.55,455లు బోనస్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అప్పికట్ల చిల్లింగ్ సెంటర్ మేనేజర్ కాట్ర నరేష్‌బాబు, పీల్డ్ సూపర్‌వైజర్ టి.గంగాధర్, పాల ఉత్పత్తిదారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆజాద్‌నగర్ వాసులకు మౌలిక వసతులు కల్పించండి సారూ...

**వినుకొండ,ఆగస్టు30,ప్రభాతవార్త:** పట్టణం లోని ఆజాద్‌నగర్ నందు మౌలిక వసతులు కల్పించాలని అక్కడ నివాసం ఉంటే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సెక్రటేరియట్ నందు రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కలిసి



వినతిపత్రం ఇవ్వడం జరిగింది. భూ పోరాటాలు చేసి ఇల్లు లేని పేదలు కాలనీలో ఇల్లు నిర్మించుకోవడం జరిగిందని 19ఏళ్ళు అయినా ఎటువంటి మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించలేదని వినతిపత్రంలో తెలియజేశారు. కార్యక్రమంలో సీపీఐ వినుకొండ నాయకులు బూదాల శ్రీను, ఉలవలపూడి రాము, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**పొన్నూరు, ఆగస్టు 30,ప్రభాతవార్త:** ఆర్టీసి ఉద్యోగులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, వారి సమస్యలు పరిష్కరించే విధంగా ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టిపెట్టాలని కోరుతూ డిపో ఆవరణలో సమస్యల పరిష్కారానికి ప్లకార్డులు ధరించి కొద్దిసేపు నిరసన తెలిపారు. కండక్టర్లకు, డ్రైవర్లకు నైట్ అవుట్ అలవెన్సులను పునరుద్దరించాలని, జీవో నెం.114లోని అలవెన్సును అమలు చేయాలని, పిటిడి రిటైర్డు ఉద్యోగులకు గ్రాట్యూటి, ఆర్జితలీవుల బకాయి చెల్లించాలని, సర్వీసులో ఉన్న ఉద్యోగుల వేతన బకాయి అరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. సర్వీసులో



చనిపోయిన ఉద్యోగులకు అంత్యక్రియల ఖర్చు రూ.25వేలు ట్రెజరీ ద్వారా ఇప్పించాలని, పెండింగ్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్(2022,2023) డబ్బులు ఖాతాలో జమచేయాలని,అర్హులైనవారికి ఎఎస్‌లు ఇంక్రిమెంట్ అరియర్స్ ఇప్పించాలన్నారు.మెడికల్ రీఎంబర్స్‌మెంట్ బిల్లులు ఇప్పించాలని, ఏపిజిఎల్‌ఐ బిల్లులు ఇప్పించాలని, జిఐఎస్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పివి రమణారెడ్డి, వై.శ్రీనివాసరావు, ఎంఎస్ రెడ్డి, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ధాన్యాధివాసం కార్యక్రమం

పొన్నూరు, ఆగస్టు 30,ప్రభాతవార్త: మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో ఈ నెల 31వ తేదీన ప్రతిష్టించనున్న హనుమత్ సీతాలక్ష్మణ గణపతి సుబ్రహ్మణ్యసహిత శ్రీరామ చంద్రమూర్తి విగ్రహాలతో పాటు 12అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహాలకు శుక్రవారం ధాన్యాధివాసం నిర్వహిం చారు. తొలుత గోపూజ, నిత్యవిధి, మహాశాంతి, నయనోన్మేళనము, విశేష ద్రవ్య స్నపన, ధాన్యాధివాసం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రికి శయ్యాధివాసము, స్థిరాహుతి, స్మర్శాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిష్టాచార్యులు



శైవాచస్పతి అష్టశతాధిక ప్రతిష్ఠాచార్య వడ్లమూడి సంగమేశ్వర దీక్షితులు యాజ్ఞీకత్వంలో 25మంది రుత్తిక్కులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటి సభ్యులు ఏర్పాట్లు చేశారు.

# శుక్రవారం డ్రై డేగా పాటించాలి

**నూజెండ్ల,ఆగస్టు30,ప్రభాతవార్త:** వారంలో ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని సిహెచ్‌ఓ సరిత అన్నారు. మండలంలోని పమిడిపాడు గ్రామంలో ఆరోగ్య సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. దోమల వ్యాప్తి నివారించడానికి నీటి కుంటలు, టైర్లు, బకెట్లు, కాళీ కొబ్బరి బోండాలు, పూలకుండీల్లో నీరు నిల్వలేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం



నీరు నిల్వ ఉన్న చోట సిబ్బంది చేత బ్లీచింగ్ స్ప్రే చేయించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రాధా, ఆశా కార్యకర్త సంతోషం తదితరులు పాల్గొన్నారు.

# నేడు సామాజిక పింఛన్లు పంపిణీ

**నూజెండ్ల,ఆగస్టు30,ప్రభాతవార్త:** సెప్టెంబర్ నెల 1వ తేది ఆదివారం సెలవు కావడంతో ఈ నెల 31వ తేది శనివారం సామాజిక పింఛన్లు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఎంపిడివో వీరభద్రాచారి తెలిపారు. శుక్రవారం ఈ మేరకు బ్యాంకుల నుంచి సొమ్ము డ్రా చేసి సచివాలయ సిబ్బందికి అందజేసినట్లు చెప్పారు. ఉదయం 5 గంటల నుంచే పింఛన్లు పంపిణీ చేయాలని



సాధ్యమైనంత వరకు శనివారమే నూరుశాతం పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. శనివారం అందుబాటులో లేని వారికి 2వ తేది సోమవారం అందజేయాలని చెప్పారు. లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# సిఎం చంద్రబాబుకు ఆర్యవైశ్యుల కృతజ్ఞతలు

**సత్తెనపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త :** ఎన్నికలకు ముందు ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీలలో ఒకటైన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆర్యవైశ్యులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం సిఎం చంద్రబాబు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ చిత్రపటాలకు వారు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చౌట శ్రీనివాసరావు, సింగారి మధుసూదనరావు, ఎం.నాగరమేష్, మద్ది వెంకటేశ్వరరావు, కొత్త రామకృష్ణ, దివ్వెల శ్రీనివాసరావు, పెరుమాళ్ల లక్ష్మిశివన్నారాయణ, రామకోటేశ్వరరావు, నరసింహారావు, రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన

**దుర్గి, ఆగస్టు 30, ప్రభాతవార్త :** ముటుకూరు ఎస్సీ కాలనీ మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల నందు సీజనల్ వ్యాదుల పట్ల అవగాహన కార్యక్రమం జరిగింది. ముటుకూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సీజన్‌లో ప్రతి ఒక్కరూ ఆరోగ్య విషయాలలో జాగ్రత్తగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమకాటు వలన సంక్రమించే మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, మెదడువాపు వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. కలుషిత ఆహారం, నీరు త్రాగటం వలన టైఫాయిడ్ జ్వరాలు సంక్రమిస్తాయన్నారు. వీటి విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. దోమల బారిన పడకుండా దోమ తెరలు



వాడాలని, సంక్రమించే వ్యాదుల లక్షణాలపై అవగాహన కల్పించారు. అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్యశిబిరంలో 50మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీబియస్‌యస్ రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్, పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటి చైర్మన్లు కుక్కమూడిమరియదాసు, మాచర్ల రవింద్రబాబు, ఆరోగ్య సిబ్బంది వెంకటేశ్వర్లు, సామ్రాజ్యం, అన్నమ్మ, పద్మ, ఆశా కార్యకర్తలు నాగమణి, మరియమ్మ, వెంకమ్మ, సైదమ్మ, లక్ష్మీ, పాఠశాల హెచ్.యం రమాదేవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చెంచుల అభివృద్ధికి ఐటీడీఏ కృషి

**కారంపూడి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** చెంచుల మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మండల స్థాయి అధికారులు తెలిపారు. శుక్రవారం



మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో గురజాల రోడ్డులో నివాసముంటున్న చెంచుకాలనీలో గ్రామసభలు నిర్వహించారు. చెంచుల అభివృద్ధికి ఐటీడీఏ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. చెంచులు పడుతున్న ఇబ్బందులు, వారికి కావలసిన వసతులను గ్రామసభలో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి, కల్వర్టు ఏర్పాటు చేయాలని, దీంతో మురుగునీరు నిల్వ లేకుండా పారుదల ఉంటుందని తెలిపారు. విద్యుత్తు లైట్లు సక్రమంగా లేవని, లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. కొందరికి గ్యాస్ కనెక్షన్లు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని తక్షణమే గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని వారు కోరారు. మరికొన్ని సమస్యలను చెంచులు గ్రామసభల అధికారుల దృష్టికి తీసుకురావడంతో వారి సమస్యలను జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, శ్రీశైలం పీఓ దృష్టికి తీసుకెళ్తామని, సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామసభలో సర్పంచ్ పుష్పలత, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, తహశీల్దారు ప్రసాద్, మండల విస్తరణాధికారి సత్యప్రసాద్, విద్యుత్తు ఏఈ కోటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, సీహెచ్ఓ మల్లయ్య, కార్యదర్శి భూకేశ్వరరెడ్డి, వీఆర్వో కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# సినీ పరిశ్రమకు వన్నె తెచ్చిన వ్యక్తి బాలకృష్ణ

**కారంపూడి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** సినీ పరిశ్రమకు వన్నె తెచ్చిన వ్యక్తి నటసింహం నందమూరి బాలకృష్ణ అని పట్టణ తెదేపా అధ్యక్షుడు కటికల బాలకృష్ణ అన్నారు. శుక్రవారం తెదేపా కార్యాలయంలో బాలకృష్ణ 50 సంవత్సరాల సినీ పరిశ్రమను పూర్తి చేసుకున్న సందర్భంగా కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీ పరిశ్రమలో నటనకు జీవం పోసి పలువురికి ఆదర్శంగా నిలిచారని ఆయన అన్నారు. ప్రజల ఆదరాభిమానాలు పొందారని తెలిపారు. బసవ తారకం క్యాన్సర్ ఆసుపత్రికి ముఖ్య భూమిక పోషిస్తూ, ఎందరో క్యాన్సర్ రోగులకు వైద్యసేవలు అందిస్తున్నారని అన్నారు. మరిన్ని సినిమాలు తీయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు తండా మస్తాన్‌జాని,



ఎస్పీఆర్ కృష్ణ, నాగరాజు, నాగారపు రాముడు, ఇండ్ల శ్రీనివాసరావు, బాలునాయక్, కాసుల శంకర్, కాల్వ పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పొలాల్లో సోలార్ సబ్‌స్టేషన్లు

**కారంపూడి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** మండలంలో అయిదు ఎకరాలు మించిన రైతుల పొలాల్లో అద్దెకు సోలార్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు విద్యుత్తు శాఖ ఏఈ కోటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లోని సబ్‌స్టేషన్ల పరిధిలో అద్దెకు సోలార్ సబ్ స్టేషనన్ల నిర్మాణానికి ఉత్తర్వులు అందాయని తెలిపారు. సంవత్సరానికి ఎకరానికి రూ.30 వేలు అద్దె చెల్లించి ప్రతి సంవత్సరం 5 శాతం అద్దె కూడా పెంచనున్నట్లు తెలిపారు. అద్దెకు పొలం ఇచ్చే రైతులు సుమారు 20 సంవత్సరాలు కచ్చితంగా విద్యుత్తు శాఖకు అద్దెకు ఇవ్వాలని, బీడు భూములు, మెట్ట పొలాలు అయిదు ఎకరాలకు మించి ఉంటే రైతులు అద్దెకు పొలాలు ఇవ్వాలని కోరారు. పొలాలు అద్దెకు ఇచ్చే రైతులు విద్యుత్తు శాఖ అధికారులను సంప్రదించాలని ఏఈ కోటేశ్వరరావు తెలిపారు.

# విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు

**రెంటచింతల, ఆగస్టు 31 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రెంటచింతలతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో దోమల దాడి రోజు రోజుకూ అధికంగా ఉంది. ఈ దోమల దాడితో జనంపై అంటురోగాలు పంజా విసురుతున్నాయి. దీంతో ప్రజలు పలు రోగాలతో బాధపడుతూ ఆసుపత్రుల పాలవుతున్నారు. సకాలంలో వైద్యం అందక పలుమార్లు ప్రాణాలు కోల్పోతున్నారు. మండలంలోని గ్రామాల్లో కొద్ది రోజుల క్రితం డెంగ్యూ, మలేరియా వంటి భయంకరమైన జ్వరాల భారినపడి పలువురు మృతిచెందిన సందర్భాలు కూడా ఉన్నాయి. చాలా కాలంగా ఆయా గ్రామాల్లో దోమల నివారణకు తగు చర్యలు తీసుకోని కారణంగా ఈ దోమల భారిన పడి జనం రోగాల పాలవుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ అధికంగానే ఉంటోంది. ముఖ్యంగా గ్రామాల్లో చెత్త నిల్వ ఉన్న చోట, కాలువల్లో మురుగునీరు పేరుకున్న ప్రదేశాల్లో దోమలు గుడ్లు పెడుతూ తమ సంతతి పెంచుకుంటూ ఉన్నాయి. ఇలా పెరుగుతున్న దోమలు ప్రజలపై పడి దాడి చేస్తూ ఉండడంతో ప్రజలు రోగాల భారిన పడుతున్నారు. పాలకులు, అధికారులు దోమల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, పాలకులు దోమల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రసాయన ఎరువులు తగ్గించండి : ఏవో డీఆర్పీ ప్రవీణ

రెంటచింతల, ఆగస్టు 30 ప్రభాతవార్త: వాతావరణం ఆధారంగా వ్యవసాయంలో కూడా మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఏవో డీఆర్పీ ప్రవీణ చెప్పారు. శుక్రవారం జిల్లా వనరుల శాఖ మండలంలోని మిట్టగుడిపాడు రైతు సేవా కేంద్రంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ పెరుగుతున్న పరిశ్రమలు, వాహన, వ్యవసాయం నుంచి విడుదలయ్యే హరిత వాయువులు వలన కాలుష్యం భూతాపం పెరగడం జరుగుతుందన్నారు. రైతులు నేలలో కర్బన్ శాతం పెరిగే విధంగా వ్యవసాయం చేయాలన్నారు. జిల్లా వనరుల కేంద్రం డీడీఏ శివకుమారి మాట్లాడుతూ రైతులు ఎరువుల వాడకం తగ్గించి భూసారాన్ని పెంచవచ్చు అని చెప్పారు. కంది పంటలో, వరి పంటలలో పాటించాల్సిన యాజమాన్య పద్దతులను వివరించారు. రైతులు విత్తే ముందు విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. కొద్ది కొద్దిగా ఎరువులను తగ్గిస్తూ ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని కోరారు. ఏడీఏ బద్దుల జగదీశ్వరరెడ్డి మాట్లాడుతూ రైతులందరు ఈ పంట నమోదు చేయించుకో వాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఏవో బోయపాటి బ్రహ్మారెడ్డి, వీఏఏలు జగన్, వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

# పాషావలి సేవలు అభినందనీయం : ఎంఈవో సురేష్

**మాచర్ల, ఆగస్టు 30 ప్రభాతవార్త:** అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షుడు షేక్ పాషావలి సేవలు అభినందనీయమని ఎంఈవో అల్లి సురేష్ కొనియాడారు. శుక్రవారం పట్టణంలోని జెండా చెట్టు వద్ద గల ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు సేవా సమితి ఆధ్వర్యాన నోట్ బుక్స్, పరీక్షా ప్యాడ్లు అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో సురేష్ చేతుల



మీదుగా ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో సురేష్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి అబ్దుల్ కలాం ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమలో మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ అబ్దుల్ జలీల్, టీడీపీ నేత మదార్‌సాహెబ్, పఠాన్ బాబుఖాన్, షేక్ మస్తాన్‌వలి, అంజిబాబు, శంకర్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగకు సింగిల్ విండో క్లియరెన్స్ తప్పనిసరి

**రెంటచింతల, ఆగస్టు 31 ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మండపం ఏర్పాటు చేసే ప్రజల కోసం ప్రత్యేకంగా సింగిల్ విండో క్లియరెన్స్ విధానం ప్రభుత్వం తీసుకొచ్చిందని ఎస్ఐ నాగార్జున శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతకు ముందు వినాయక మండపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపకశాఖ, పంచాయతీ రాజ్, విద్యుత్, పోలీసు శాఖల నుంచి ఎన్‌వోసి పత్రం తీసుకోవాల్సి ఉండేదన్నారు. దీని కోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. ప్రజల వెసులుబాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకొచ్చిందన్నారు. ఇందులో భాగంగా ప్రజలు 7995095800 నంబరుకు వాట్సాప్ ద్వారా హాయ్ అనే సందేశం పంపిస్తే నిరభ్యంతర పత్రం కోసం అనుసరించాల్సిన ప్రక్రియ మొత్తం వాట్సాప్ ద్వారా ప్రజల మొబైల్‌కు వస్తుందన్నారు. ఈ తరువాత ప్రజలు జిఎఎన్ఈఎస్‌హెచ్‌టిఎస్ఎవి.ఎన్ఈటి అనే వెబ్‌సైట్‌లో గణేష్ మండపం ఏర్పాటు చేయదలచిన కమిటి సభ్యుల వివరాలు, మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, ఏ పోలీస్‌స్టేష్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ట ఏ రోజు జరుగుతుంది, నిమజ్జనం ఎక్కడ ఏ సమయంలో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు సంబంధిత పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్ఎ ోకు వెళ్తుందన్నారు. ఎస్‌హెచ్‌వో ఆధ్వర్యాన పంచాయతీరాజ్, అగ్ని మాపక, విద్యుత్ శాఖల సిబ్బంది ఒక బృందంగా ఏర్పడి మండపం ఏర్పాటు చేసే ప్రదేశాన్ని సందర్శించి ఏర్పాట్లను



పరిశీలించి సానుకూలంగా ఉంటే క్యూఆర్ కోడ్‌తో కూడిన నిరభ్యంతర పత్రం జారీ చేస్తారన్నారు. అనుమతిని అవసరమైన వివరాలు తెలియజేస్తారన్నారు. ఈ పత్రాన్ని ప్రింట్ తీసి గణేష్ మండపంలో ఉంచాలన్నారు. పోలీసుల సందర్శన సమయంలో క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేసి తనిఖీ చేస్తారని చెప్పారు.

# సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

రెంటచింతల, ఆగస్టు 30 ప్రభాతవార్త: సేవ చేసేందుకు.. మంచి అనిపించుకునేందుకే రాజకీయాల్లో వచ్చానని, సంపాదించుకునేందుకు కాదని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, పాదర్శకమైన పాలన అందించేందుకు నియోజకవర్గంలో కృతనిశ్చయంతో కృషి చేస్తానని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానం దరెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలు, అక్రమాలు ఈ ప్రభుత్వంలో జరగకూ డదని, జరిగేల కూటమి నేతలు ఎవరూ ఒత్తిళ్లు తేవద్దని, ఆస్థులు ఈరోజు వస్తాయి.. రేపు పోతాయి.. కీర్తి మాత్రం కలకలాం



మిగులుతుందన్నారు. మనం చేసిన సేవ కలకాలం ఉంటుందని, అదే మన బిడ్డలకు మిగులుతుందని, ఆ దిశగా మనందరం ప్రయత్నిద్దామని చేసిన వ్యాఖ్యలకు కార్యకర్తలు, నాయకులు, అధికారులు జై జై ద్వానాలు పలుకుతున్నారు. ప్రభుత్వంలో 42 శాఖలు ఉన్నాయని 42 శాఖలకు సంబంధించిన సంబంధిత శాఖ అధికారులు సమగ్ర నివేదికలతో సిద్ధం చేసుకోవాలని సూచించినట్లు తెలుస్తోంది. నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య ఉన్నా తన వద్దకు వస్తే సమస్య పరిష్కరిచేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానని తెలపడంతో అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా బాలకృష్ణ బాలకృష్ణ సినీ స్వర్ణోత్సవ వేడుకలు

**మాచర్ల, ఆగస్టు 30 ప్రభాతవార్త:** సినీ ఇండస్ట్రీలో చరిత్ర సృష్టించాలన్నా, దాన్ని తిరిగి రాయాలన్నా బాలకృష్ణకే సాధ్యమని టీడీపీ సీనియర్ నేత, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. బాలకృష్ణ సినీ రంగ ప్రవేశం చేసి 50 యేళ్లు పూర్తయిన సందర్భంగా పట్టణంలో శుక్రవారం కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ లక్షలాధి మంది క్యాన్సర్ బాధితులకు దేశ చరిత్రలోనే కొత్త విధానానికి నాంది పలికి లక్షల్లో ఖర్చయ్యే క్యాన్సర్ వైద్యాన్ని కూడా ప్రతి ఒక్కరికీ బాలకృష్ణ ఉచితంగా అందిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని చిత్రాల్లో నటించి తండ్రికి తగ్గ తనయుడిగా చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గానీ, బావ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గానీ అధికారంలో జోక్యం చేసుకోకుండా క్రమశిక్షణ, నైతిక విలువలతో చిన్న అవినీతి మచ్చ కూడా లేకుండా హిందూ పురం నుంచి మూడుసార్లు హ్యాట్రిక్ విజయాలు సాధించారా న్నారు. బాలకృష్ణ నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారో గ్యాలతో ఎప్పటికీ చల్లగా ఉండాలని కోరుకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.



# వివేకానంద ఆశ్రమంలో వనమహోత్సవం

**మాచర్ల, ఆగస్టు 30 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు పట్టణంలోని స్వామి వివేకానంద ఆశ్రమంలో శుక్రవారం మనమహోత్సవం కార్యక్రమం నిర్వహించా రు. ఆశ్రమ నిర్వాహకుడు మెట్టు గోవిందరెడ్డి చిన్నారులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని చెట్లు, పంట



పొలాలు, సెలయేర్లు ప్రకృతి మనకిచ్చిన సంపదన్నారు. చిన్నారులు పుట్టిన రోజున ప్రతి ఒక్కరూ మొక్కలను నాటిని వాటిని సంరక్షించాలన్నారు. అనంతరం చిన్నారులచే ప్రతిజ్ఞ చేయించారు.

# కనకదుర్గ అమ్మవారికి సారె సమర్పణ

గురజాల, ఆగస్టు 30 ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీరాంపురంలో వేంచేసియున్న కనకదుర్గమ్మ అమ్మవారికి శ్రావణమాసం నాలుగో శుక్రవారం సందర్భంగా పట్టణ మహిళలు సారేను సమర్పించారు. సారెలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు.



# ఘనంగా వన మహోత్సవం

గురజాల, ఆగస్టు 30 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శుక్రవారం గురజాల నగర పంచాయతీ పరిధిలోని ప్రభుత్వోన్నత పాఠశాల, జంగమహేశ్వరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమిషనర్ కె చిన్నయ్య ఆధ్వర్యాన వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ చెన్నయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి ముందు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటాలని, మొక్కలు పెంచడం వలన పర్యావరణం కాపాడుకోవచ్చని, మొక్కలను కాపాడితే అవి మన ఆరోగ్యాన్ని కాపాడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ఏఈ కాశీం, భీమరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం

**సత్తెనపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 27వ వార్డులో గల మండల ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద కరిముల్లా, విద్యా కమిటీ ఛైర్మన్ షేక్.ఖాశిం, స్కూల్ హెచ్ఎం వెంకటేశ్వరరావు, తెలుగుయువత నాయకులు




షేక్.మీరా హుస్సేన్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, 27,29 వార్డుల సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

పెదకూరపాడు, ఆగస్టు 30 ప్రభాతవార్త : మతిస్థిమితం లేని బాలికపై అత్యాచారం చేసిన



నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గార్లపాటి దాసు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో మతిస్థిమితం లేని మైనర్ బాలికపై పది నెలలుగా నిందితుడు, వారి స్నేహితులు అత్యాచారం చేశారని తెలిపారు. బాలికపై అత్యాచారాన్ని వీడియోలు తీసి లైంగికంగా వేధించారన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా ఫలితం లేకుండా పోతుందన్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత చేసే ప్రకటనలకు జరుగుతున్న సంఘటనలకు పొంతన లేకుండా పోతుందని గార్లపాటి దాసు విమర్శించారు. కార్యక్రమంలో కంచర్ల అచ్యుతరావు, మందడపు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.


# రాజుపాలెం పిహెచ్‌సిలో వన మహోత్సవం

**రాజుపాలెం, ఆగస్టు 30 ప్రభాతవార్త :** వన మహోత్సవం కార్యక్రమాన్ని మండల కేంద్రమైన రాజుపాలెం పిహెచ్‌సి సెంటర్‌లో శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ కృష్ణకుమార్, హెల్త్ పర్యవేక్షకులు జీవన్‌రావు, ఉషారాణి, ఏఎన్ఎంలు లక్ష్మి తిరుపతమ్మ, రాజ్యలక్ష్మి, ఫార్మసిస్ట్ శివ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. మొక్కలు పెంచడం పర్యావరణానికి ఎంతో మంచిదని తెలియజేశారు. కాలుష్యాన్ని నియంత్రించి ఆరోగ్యాలను కాపాడుకునేందుకు మొక్కలను పెంచడం ప్రతి ఒక్కరూ భావించాలని వక్తలు ఈ సందర్భంగా కోరారు.



# తెదేపాలో చేరిన మాచర్ల ఉప ఎంపీపీ మనీషా

**మాచర్ల, ఆగస్టు 31 ప్రభాతవార్త:** మాచర్ల మండల ఉప ఎంపీపీ మనీసా తన భర్త ఏసోబుతో



కలిసి వైసీపీని వీడి టీడీపీలో చేరారు. గురువారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్వగృహంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి వారిని పార్టీలో సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుత ూ మాచర్ల మండల అభివృద్ధికి అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామన్నారు. మనీషా మాట్లాడుతూ టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని, పంచాయతీ నిధులు కూడా విడుదల చేశారని అన్నారు.

# నేడు పింఛన్ల పంపిణీ

**రెంటచింతల, ఆగస్టు 31 ప్రభాతవార్త:** సెప్టెంబరు 1వ తేదీన అందించాల్సిన పింఛన్లు శనివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందిస్తారని ఎంపీడీవో వై మహాలక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపడుతున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమం సెప్టెంబరు 1వ తేదీన అందించాల్సిన వృద్ధాప్య, వితంతు, వికలాంగ తదితర పింఛన్లను ఆదివారం కావడంతో ఈనెల 31వ తేదీన ఉదయం 6 నుంచి సాయంత్రం 5 గంటల వరకు లబ్ధిదారుల ఇంటి వద్దే సచివాలయ సిబ్బంది అందించనున్నారని, కావున దూర ప్రాంతంలో ఉన్న లబ్ధిదారులు శనివారం అందుబాటులో ఉండాలన్నారు. ఆదివారం సిబ్బంది సెలవు కావడంతో ఏ కారణం చేతనైనా పింఛన్ అందని లబ్ధిదారులకు సెప్టెంబరు 2వ తేదీన అందిస్తారని చెప్పారు. నూరు శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.

# యూనివర్శిటీ బోర్డు మెంబర్‌గా కృష్ణవేణి అధ్యాపకులు యోగేశ్వరరావు నియామకం

నరసరావుపేట టౌన్, ఆగస్టు 30 ప్రభాతవార్త : కృష్ణవేణి డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ డి.యోగేశ్వరరావును ఆచార్య నాగార్జున యూనివర్శిటీ బోర్డు మెంబర్‌గా నియమించారు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు యోగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రసాయనశాస్త్రం లో బోర్డు ఆఫ్ స్టడీస్ మెంబర్‌గా యోగేశ్వరరావు నియమితులయ్యారన్నారు. యూనివర్శిటీ రసాయనశాస్త్రంలో రూపొందించే సిలబస్ మార్పులకు ఆయన తన సహకారం అందిస్తారన్నారు. అదే విధంగా కొత్త కోర్సులకు సంబంధించిన సలహాలు, సూచనలు, సంప్రదింపులు బోర్డు మెంబర్‌గా అధ్యాపకులు యోగేశ్వరరావు అందిస్తారని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు వివరించారు. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కె.నాసరయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఇస్సపాలెం అమ్మవారి దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతం

**నరసరావుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో



వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం నందు శ్రావణమాసం సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని శుక్రవారం నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారని ఆలయ ఈవో టి.సుధాకరరెడ్డి తెలియజేశారు. ఈ వ్రతానికి సంబంధించిన పూజా సామాగ్రి అన్నీ ఉచితంగా భక్తులకు అందించామన్నారు. మొత్తం 125 మంది వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో గణపతిపూజ, అమ్మ వారికి అష్టోత్తర కుంకుమార్చన, వరలక్ష్మివ్రతం నిర్వహించామన్నారు. వ్రతంలో పాల్గొన్న భక్తులకు పూజా ద్రవ్యాలు, శేషవస్త్రం, ప్రసాదాలు అందజేశామని ఆలయ నిర్వహణాధికారి టి.సుధాకరరెడ్డి తెలియజేశారు.

# పింఛన్ల పంపిణీలో తెదేపా నాయకులు పాల్గొనాలి : కొమ్మాలపాటి

**నరసరావుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త :** పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొనాలని జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ఆగస్టు 31వతేదీన రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం పెన్షన్లను పంపిణీ చేస్తుందన్నారు. సెప్టెంబర్ 1వతేదీన ఆదివారం కావడంతో రాష్ట్రం అంతటా ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో అధికారుల ద్వారా పింఛన్ల పంపిణీ జరుగుతుందన్నారు. మండల, టౌన్ పార్టీ అధ్యక్షులతో పాటు నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్లు పంపిణీ చేయాలని జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.

# ఘనంగా దివ్య రుమటాలజీ సెంటర్ ప్రారంభం

**నరసరావుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త :** పట్టణంలోని బ్యాంక్ వీధిలో దివ్య రుమటాలజీ సెంటర్‌ను ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సెంటర్‌ను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమానికి ఛైర్మన్ యనమదల వెంకట్రావు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యేలు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, దర్శి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య, ప్రముఖ వైద్యులు రవీంద్ర, ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ నాగోతు ప్రకాష్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, ప్రముఖులు డాక్టర్ రామలింగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి,




డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వరరావులు పాల్గొని మాట్లాడారు. పల్నాడు జిల్లాలో ఇటువంటి సెంటర్‌ను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషమన్నారు. ప్రజలకు ఆధునిక వైద్యసేవలు నరసరావుపేట నుండి అందించడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులు అత్యుత్తమ వైద్య విధానాలతో ముందుకు రావడం జరుగుతుందన్నారు. వైద్యులు సేవా భావంతో చికిత్స చేయాలని పలువురు కోరారు. దివ్య రుమటాలజీ సెంటర్ అధినేత డాక్టర్ మన్నె దివ్య, డాక్టర్ గౌతమ్‌లు హాజరైన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# కాపునాడు నియోజకవర్గ కన్వీనర్‌గా జక్కా వెంకటేశ్వర్లు

**నరసరావుపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త :** నరసరావుపేట నియోజకవర్గానికి కాపునాడు కన్వీనర్‌గా జక్కా వెంకటేశ్వర్లును నియమించారు. జాతీయ అధ్యక్షులు మల్లెల శివనాగేశ్వరరావు వెంకటేశ్వర్లుకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాపునాడు కమిటీకి వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన వారికి అభినందనలు తెలిపారు. పల్నాడు జిల్లాలో కాపుల సంక్షేమం కొరకు కృషి చేస్తానన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను విజయవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. కాపుల సమస్యలపై పోరాటం చేస్తానని కన్వీనర్ జక్కా వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ‘ఓహ్!’ మూవీ టీజర్ విడుదల

జీవిత బడుగు సమర్పణలో ఏకారి ఫిలిమ్స్ పతాకంపై రఘురామ్ హీరోగా, శృతిశెట్టి, నైనా పాఠక్ హీరోయిన్స్‌గా ఇదివరకే పలు చిత్రాలకి దర్శకత్వం వహించిన సత్యనారాయణ ఏకారి స్వీయ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రం “ఓహ్!”. కులుమనాలి, ఆగ్రా, గోవా, హైదరాబాద్, వరంగల్ వంటి అందమైన ప్రదేశాలలో షూటింగ్ పూర్తి చేసుకుంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధమైన సందర్భంగా చిత్ర టీజర్ ఆవిష్కరణ వేడుక హైదరాబాద్‌లో ఇటీవల ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ప్రముఖ సినీ గేయ రచయిత భాష్యశ్రీ చిత్ర టీజర్‌ను లాంచ్ చేశారు. అనంతరం చిత్ర సమర్పకురాలు బి.ఆర్.గ్రూప్స్ అధినేత్రి శ్రీమతి జీవిత బడుగు మాట్లాడుతూ “మేం మా బిజినెస్ లో కస్టమర్స్‌కు అద్భుతమైన క్వాలిటీ అందిస్తున్నారు” అన్నారు. దర్శక నిర్మాత సత్యనారాయణ ఏకారి మాట్లాడుతూ “ఐదు చిత్రాలను నిర్మించిన అనుభవంతో ఒక కొత్త జోనర్‌లో, క్రోమో ఫోబియోని పాయింట్‌గా తీసుకొని ఈ చిత్రం రూపొందించాం. కాశ్మీర్ ప్రాంతంలో పూర్తి షూట్ చేసాం” అని తెలిపారు. హీరో రఘురామ్ “ఓహ్” మూవీలో మీ అందరి ముందుకు వస్తున్నాను. సిల్వర్ స్క్రీన్ మీద ఇంత వరకు రానటువంటి అందమైన ప్రేమకావ్యంతో సాక్షాత్ ఆ పరమ శివుడు కొలువై ఉన్న హిమాలయాలు అంతా స్వచ్ఛమైన చిత్రమిది” అని అన్నారు. సినీ రచయిత భాష్యశ్రీ “మూవీ టైటిల్‌తో పాటు టీజర్ చాలా బాగుంది. కాశ్మీర్ మంచుకొండలలో హీరోయిన్ అందాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా కెమెరా వర్క్ చాలా బాగుంది” అన్నారు. హీరోయిన్ పాయల్ మాట్లాడుతూ “యూత్‌కి కావాల్సిన అన్ని హంగులు, రొమాన్స్ కూడా ఇందులో ఉన్నాయి. మీరు తప్పకుండా ఎంజాయ్ చేస్తారు” అని అన్నారు. రఘురామ్, శృత్తిశెట్టి, నైనా పాఠక్ ముఖ్య పాత్రల్లో నటిస్తుండగా కల్పగురి భిక్షపతి, మనోజ్, కరణ్ తదితరులు సహాయ పాత్రల్లో నటిస్తున్నారు.




# ‘శ్వాగ్’ టీజర్ లాంచ్ ఈవెంట్

కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు వైవిధ్యమైన పాత్రలతో అదరగొడుతున్నారు. ఎంటర్టైన్మెంట్‌తోఆకట్టుకునే సబ్జెక్ట్‌లను బ్యాలెన్స్ చేయడంలో పేరు పొందిన శ్రీవిష్ణు సూపర్ హిట్ ‘రాజ రాజ చోర’ తర్వాత డైరెక్టర్ హసిత్ గోలీతో తన సెకెండ్ కొలాబరేషన్‌గా ‘శ్వాగ్’తో అలరించబోతున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మేకర్స్ ఈ రోజు ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. శతాబ్దాల క్రితం పురుషుల ఉనికికే ముప్పు పొంచి ఉన్న కాలంలో, వింజమర వంశానికి చెందిన రాణి రుక్మిణీ దేవి పురుషులపై తీవ్రమైన ద్వేషాన్ని పెంచుకుంది. తనకు ఒక కొడుకు పుడితే చంపడానికి కూడా వెనకాడదు. అయితే రాజవంశంపై ఒక శాపం చివరికి పరిస్థితి రివర్స్ చేస్తుంది. ఇది క్రమంగా మార్పుకు దారితీస్తుంది. అక్కడ పురుషులు స్త్రీలపై ఆధిపత్యం చెలాయించడం ప్రారంభిస్తారు. శ్రీవిష్ణు, హసిత్ గోలీ కాంబినేషన్‌లో ఎంటర్‌టైన్మెంట్ గ్యారెంటీగా ఉంటుంది. ఈసారి, వారు యూనిక్ బ్యాక్ డ్రాప్‌లో బలమైన కథతో ఎంటర్‌టైన్ చేయబోతున్నారు. ఇండియన్ సినిమాలో ఇంతకు ముందు టచ్ చేయని ఎలిమెంట్స్ ఈ సినిమాలో ఉంటాయి. అవి నెక్స్ట్ ప్రమోషనల్ మెటీరియల్‌లో రివీల్ అవుతాయి. శ్రీవిష్ణు.. కింగ్, భవభూతి, సింగ, యయాతి వంటి విభిన్నమైన పాత్రలలో అద్భుతంగా అలరించారు. క్వీన్ రుక్మిణీ దేవిగా రీతూ వర్మ మెప్పించింది. టీజర్‌లో మీరాజాస్మిన్, సునీల్, దక్ష నాగార్కర్, శరణ్య ప్రదీప్ వంటి ఇతర పాత్రలు కూడా కీలకంగా ఉన్నాయి. వేదరామన్ శంకరన్ కెమెరా పనితనం ఇంపాక్ట్‌ఫుల్‌గా ఉంది. వివేక్ సాగర్ ఆకట్టుకునే స్కోర్‌తో ప్రతి ఎలిమెంట్‌ను ఎలివేట్ చేశాడు. జిఎం శేఖర్ ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ని నిర్వహిస్తుండగా, నందుమాస్టర్ స్టంట్స్‌ను పర్యవేక్షిస్తున్నారు. క్రేజీ అండ్ ఫన్‌ఫుల్ టీజర్ విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమాపై మంచి అంచనాలను పెంచింది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో

## హీరో శ్రీవిష్ణు

హీరో శ్రీవిష్ణు.. మగ మహారాజులకు, మకుటం లేని మహారాణులకు స్వాగనిక వంశానికి స్వాగతం. టీజర్ మీ అందరికీ నచ్చినందుకు చాలా ఆనందంగా వుంది. ఇలాంటి కథ నాకు ఇచ్చిన హసిత్‌కు చాలా థాంక్స్. చాలా గొప్ప కథ. ఇండియన్ స్క్రీన్‌లో ఇప్పటివరకూ రాలేదు. ఇది మన అందరి ఇళ్లలో వున్న పాయింట్ అయినా స్క్రీన్‌పైకి ఇప్పటి వరకూ రాలేదు. ఇలాంటి కంటెంట్‌ని సినిమా చేయడానికి ముందుకు వచ్చిన నిర్మాత విశ్వప్రసాద్‌కి థాంక్‌యూ. ఇలాంటి సినిమా చేయాలంటే చాలా దమ్ముండాలి. టీంలో అందరికీ థాంక్ యూ. త్వరలోనే రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తాం అన్నారు. నిర్మాత టి.జి. విశ్వప్రసాద్.. శ్రీవిష్ణు, హసిత్‌తో కలిసి రాజరాజ చోర సినిమా చేశాం. ఇది మా సెకండ్ మూవీ. ఇది కంటెంట్ డ్రివెన్ వెరైటీ మూవీ. కమల్‌హాసన్ ఇంద్రుడు చంద్రుడు సినిమా చూసిన ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. ఒక మంచి వెరైటీ కంటెంట్‌ని ఇస్తున్నామని అనుకుంటున్నాం’ అన్నారు. డైరెక్టర్ హసిత్ గోలి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. టీజర్‌తో కొంత అర్ధమై వుంటుంది. జనరేషన్‌గా వస్తున్న జెండర్ వార్ టచ్ చేసి వుంది. టీజర్‌లో కొంచెం చెప్పాం. ఇది అచ్చతెలుగు సినిమా. కంటెంట్ చాలా మాట్లాడుతుంది. ఇండియన్ కంటెంట్‌లో ఇప్పటి వరకూ రాలేదు. తాతలు ముత్తాతలతో పాటు చూడ గలిగే సినిమా. విష్ణు గ్రేట్ పెర్ఫార్మర్. అన్ని క్యారెక్టర్స్ అద్భుతంగా చేశారు. ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమా అవుతుంది. ఇలాంటి యూనిక్ కంటెంట్‌కి సపోర్ట్ చేసిన విశ్వగారికి చాలా థాంక్ యూ అన్నారు. సినిమాటోగ్రాఫర్‌గా వేద రామన్ శంకరన్ మాట్లాడుతూ, హలో ఆల్. వెల్ కం టూ వరల్డ్ ఆఫ్ శ్వాగ్. ఎంజాయ్ అన్నారు. ఎడిటర్ విప్లవ్ మాట్లాడుతూ, టీజర్ చిన్న పార్ట్. మూవీలో దీనికి వందరెట్లు చూస్తారు. ఒక్కొక్క క్యారెక్టర్ ఒక్కొక్క ప్రపంచం. చాలా ఎంజాయ్ చేస్తారు అన్నారు. నటీనటులు: శ్రీవిష్ణు, రీతూవర్మ, మీరా జాస్మిన్, దక్ష నాగార్కర్, శరణ్య ప్రదీప్, సునీల్, రవిబాబు, గెటప్ శ్రీను, గోపరాజు రమణ. సాంకేతిక సిబ్బంది: నిర్మాత టి.జి. విశ్వప్రసాద్, రచన అండ్ దర్శకత్వం: హసిత్ గోలి, సహనిర్మాత: వివేక్ కూచిబొట్ల, క్రియేటివ్ ప్రొడ్యూసర్: కృతిప్రసాద్, సినిమాటోగ్రాఫర్: వేదరామన్ శంకరన్, సంగీతం: వివేక్ సాగర్, ఎడిటర్: విప్లవ్ నైషధం, ఆర్ట్ డైరెక్టర్: జిఎమ్ శేఖర్,స్టైలిస్ట్: రజనీ, కొరియోగ్రఫీ: శిరీష్‌కుమార్, స్టంట్స్: నందుమాస్టర్, పబ్లిసిటీ డిజైన్స్: భరణి ధరన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అనునాగవీర, లిరిక్స్: భువన చంద్ర, రామజోగయ్య శాస్త్రి, జొన్న విత్తుల, నిఖిలేష్ సుంకోజీ, స్వరూప్ గోలి, సౌండ్ డిజైన్: వరుణ్ వేణుగోపాల్, కోడైరెక్టర్: వెంకీ సురేందర్ (సూర్య) విఎఫ్ఎక్స్ అండ్ డిఐ: దక్కన్ డ్రీమ్స్, కలరిస్ట్: కిరణ్, విఎఫ్ఎక్స్ సూపర్ వైజర్: వి మోహన్ జగదీష్ (జగన్), డైరెక్షన్ టీం: ప్రణీత్, భరద్వాజ్, ప్రేమ్, శ్యామ్, కరీముల్లా.



# ‘కూలీ’ నుంచి సైమన్‌గా కింగ్ నాగార్జున పరిచయం

సూపర్‌స్టార్ రజనీకాంత్ ‘జైలర్’ బ్లాక్ బస్టర్ తర్వాత ప్రస్తుతం తన ఎల్‌సియు నుండి బ్లాక్ బస్టర్‌లతో అదరగొడుతున్న సెన్సేషనల్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో ‘కూలీ’ సినిమా చేస్తున్నారు. ఇది రజనీకాంత్‌కి 171 మూవీ. సన్‌పిక్చర్స్ నిర్మిసోనతన్న ఈ సినిమా టైటిల్ రివీల్ టీజరర్ కు మ్యాసీవ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రంలో సత్యరాజ్ సాబిన్ షాహిర్, ఉపేంద్ర, శృతిహాసన్, మహేంద్రన్ ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. మరింత స్టార్ పవన్‌ను జోడించడానికి మేకర్స్ కింగ్ నాగార్జున ప్రత్యేక పాత్రలో పోషించినట్లు నాగార్జున పుట్టిన రోజు అనౌన్స్ చేశారు. నాగార్జునను సైమన్ పరిచయం చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ డైనమిక్ అవతార్‌ను ప్రజెంట్ చేస్తోంది. స్టైలిష్ షేడ్స్ మెరుస్తున్న గోల్ట్ వాచ్‌తో కనిపించిన ఫస్ట్‌లుక్ అదిరిపోయింది. నాగార్జున చేరికతో స్టార్ పవర్‌నెక్స్‌కి వెళ్లింది. రజనీకాంత్, నాగార్జున అభిమానులకు ఇది గ్రేట్ టీట్. నాగార్జున పాత్రకు సంబంధించిన మర్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో టప్ టెక్నీషియన్లు పని చేస్తున్నారు. అనిరుద్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. గిరీష్ గంగాధర్ కెమెరామ్యాన్‌గా పని చేస్తున్నారు. ఫిలోమిన్ రాజ్ ఎడిటర్. ఈసినిమా 2025 విడుదల కానుంది. తారాగణం: రజనీకాంత్, నాగార్జున, సత్యరాజ్, సాబిన్ షాహిర్, ఉపేంద్ర, శృతి హసన్, మహేంద్రన్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: లోకేష్ కనగరాజ్, నిర్మాత: కళానిధి మానన్, బ్యానర్: సన్ పిక్చర్స్, సంగీతం: అనిరుద్ రవిచం దర్, డీవోపీ: గిరిష్ గంగాధరన్.



# కొత్త ఎన్‌టిఆర్ రంగంలోకి..

తెలుగు చిత్ర సీమలో విశిష్టమైన నందమూరి వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకువెళుతూ, లెజెండరీ శ్రీ ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు, దివంగత శ్రీ జానకిరామ్ తనయుడు యంగ్ చాప్ నందమూరి తారకరామారావు ఫిలిమ్స్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. ఈ చిత్రంలో తెలుగమ్మాయి వీణ రావ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. డైనమిక్ డైరెక్ట్ వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌ని ‘న్యూ టాలెంట్‌రోర్స్’ బ్యానర్ పై యలమంచిలి గీత నిర్మించనున్నారు. కింగ్ అక్కినేని నాగార్జున సెలబ్రేట్ చేసుకుంటూ, తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన ముఖ్యమైన అప్డేట్ ఇచ్చారు. ఈ సినిమా 1980 నేపథ్యంలో వుంటుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి మాట్లాడుతూ, సభకు నమస్కారం ఈ సినిమాకి సంబంధించిన మొదటి ఈవెంట్ మీ అరాధ్య దైవం నందమూరి తారక రామారావు అబ్బాయి నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజున జరుపుకున్నాం. రెండో ఈవెంట్ నేను మిత్రుడిగా భావించే సూపర్ స్టార్ మహేష్‌బాబు బర్త్‌డే సందర్భంగా జరుపుకోవడం అక్కినేని నాగార్జున నాలో ప్రతిభని గుర్తించి దర్శకుడిగా జన్మినిచ్చారు. ఆయన నాకు గాడ్‌ఫాదర్. ఆయన బర్త్‌డేని పురస్కరించుకొని ఈ మూడో వేడుక జరుపుకోవడం ఆనందంగా ఉంది. అన్నారు. లిరిక్ రైటర్ చంద్రబోస్ మాట్లాడుతూ, ‘తెలుగు భాష తియ్యదనం. తెలుగు జాతి గొప్పతనం. తెలుసుకున్న వాళ్లకి తెలుగే ఒక మూలధనం అని ఒక పాటలో రాశారు. ప్రపంచంలో అత్యంత మధురమైన భాషల్లో రెండోవది తెలుగు. ప్రపంచంలో అత్యంత సుందరమైన లిపి కలిగిన భాష తెలుగు. రెండు రాష్ట్రాల ప్రజలు మాట్లాడే భాష తెలుగు. తెలుగు భాషలో మాధుర్యం, సౌందర్యం చాటి చెప్పేలా ఎందరో కవులు చక్కని పాటలు రాశారు. ఈ సినిమాలు మరిం అందమైన అర్థవంతమైన పాటలు రాసే అవకాశం రాబోతోంది. ఈ సినిమా ద్వారా మరిన్ని మంచి పాటలు తెలుగు సినిమాకి భాషకి అందిస్తాననే విశ్వసం వుంది అన్నారు. డైలాగ్ రైటర్ మాధవ్ బుర్రా మాట్లాడుతూ, అందరికీ తెలుగు భాషా దినోత్సవం శుభాకాంక్షలు. చౌదరి చాలా మంది నటీనటులతో పాటు నిర్మాతని కూడా పరిచయం చేస్తున్నారు. తెలుగు భాస గొప్పదనం గురించి తెలుగువాళ్లకు చెప్పడం విచిత్రమైన పరిస్థితి. తెలుగు భాష బ్రతకుతెరుకుకాదు. తెలుగంటే అమ్మ. తెలుగు గొప్ప భాష. పద్యం తెలుగుకే సొంతం. ఇప్పుడున్న సమాజంలో మార్పు రావాలంటే తల్లితండ్రులు ఉపాధ్యాయులు పిల్లలకు తెలుగు నేర్పించండి అని కోరారు. నిర్మాత యలమంచి మాట్లాడుతూ, రమేష్ నేను కలిసి ఈ బాధ్యతని సక్సెస్ ఫుల్‌గా నిర్వహిస్తామని నమ్ముతున్నాం. వైవి చౌదరి, కీరవాణి, చంద్రబోస్, సాయి మాధవ్ బుర్రాతో అసోసియేట్ కావడం ఆనందంగా వుందిఅన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రమేష్ అత్తిలి మాట్లాడుతూ, అందరికీ తెలుగు భాషా దినోత్సవం శుభాకాంక్షలకు. చౌదరి చాలా మందిని పరిచయం చేశారు. ఇప్పుడు ఈ ప్రొడక్షన్ హౌసళ్ ద్వారా మమ్మల్ని పరిచయం చేస్తున్నారు. సినిమా అనేది ఒక విశ్వవిద్యాలయం.




# ‘క్యూ జి’ కొటేషన్ గ్యాంగ్ వాయిదా

జాకీ ష్రాఫ్, ప్రియ మణి, సన్నీ లియోన్, సారా అర్జున్ ప్రధాన పాత్రల్లో నటించిన మూవీ ‘క్యూజీ గ్యాంగ్ వార్’ ఎన్జీఆర్ శ్రీను సమర్పణలో వస్తున్న ఈ మూవీకి సంబంధించి తెలుగు వరల్డ్ వైడ్ రిలీజ్ హక్కులను రుషికేశ్వర్ ఫిల్మ్స్ బ్యానర్ కింద నిర్మాత వేణుగోపాల్ సొంతం చేసుకున్నారు. విడుదల కావాల్సిన ఈ సినిమా కొన్ని సాంకేతిక ఇబ్బందుల వల్ల విడుదల వాయిదా పడింది. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తామని మూవీ టీం తెలపడం జరిగింది. నటీనటులు: జాకీ ష్రాఫ్, ప్రియమణి, సన్నీలియోన్. సారా అర్జున్. సాంకేతిక నిపుణులు: నిర్మాతలు: ఎం. వేణుగోపాల్ కన్నన్, గాయిత్రి సురేష్, డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ: అరుణ్ పద్మనాభన్, డైరెక్టర్:వివేక్ కుమార్ కన్నన్, సంగీతం: డ్రమ్స్ శివమణి,ఎడిటర్: కె.జె.వెంకట రమణన్, డిజిటల్ మీడియా: డిజిటల్ దుకాణం, పీఆర్ఓ: మధు విఆర్.



# ‘స్టేట్ వర్సెస్ నో బడీ’ లాంచ్

నాని ప్రజెంట్స్, ప్రియదర్శి, రామ్ జగదీష్, ప్రశాంతి తిపిర్నేని, వాల్ పోస్టర్ సినిమాస్ ఫిల్మ్ టైటిల్ కోర్టు స్టేట్ వర్సెస్ ఎనోబడీ గ్రాండ్‌గా లాంచ్ సెప్టెంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం వాల్‌పోస్టర్ సినిమా కమర్షియల్‌గా విజయం సాధించడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు కూడా పొందాయి. బ్యానర్ నుంచి వచ్చిన ప్రాజెక్టుకు నాని ప్రజెంట్‌గా,సపోర్ట్ ఇస్తున్నారు. ప్రియదర్శి లీడ్ రోల్ రామ్ జగదీష్ దర్శకుడిగా పరిచయమవుతున్న న్యూ మూవీని అనౌన్స్ చేశారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్న ఈ చిత్రానికి కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ అనే ఇంట్రస్టింగ్ టైటిల్ పెట్టారు. బోనులో న్యాయదేవత, శాంతి చిహ్నాలుగా ఎగురుతున్న పావురాలు వున్న టైటిల్ లుక్ పోస్టర్ చాలా క్యూరియాసిటీ పెంచింది. అన్యాయంగా ఓ కేసులో ఇరికించి ఓ కుర్రాడి కోసం జరిగే న్యాయ పోరాటం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఇందులో ప్రియదర్శి లాయర్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. ఈ సినిమా పూజా కార్యక్రమంతో గ్రాండ్‌గా లాంచ్ అయింది. ప్రియదర్శిపై షూట్ చేసిన ముహూర్తపు సన్నివేశానికి నాని క్లాప్ కొట్టగా, నిర్మాత ప్రశాంతి కెమెరా స్విచాఫ్ చేశారు. తొలిషాట్ జెమినీ కిరణ్ దర్శకత్వంవహించారు. సెప్టెంబర్ రెగ్యులర్‌షూటింగ్ ప్రారంభమవుతుంది. ఈ చిత్రంలో శివాజీ, సాయికుమార్, రోహిణి, హర్షవర్ధన్, హర్షరోషన్, శ్రీదేవి, కీలకపాత్రలు పోషిస్తున్నారు. టాలెంటెడ్ టెక్నిషియన్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. దినేష్ పురు షోత్తమ్ నిర్వహిస్తుండగా విజయ్ బుల్గాని సంగీతం అందిస్తున్నారు. విఠల్ కోసనం ఆర్ట్ డైరెక్టర్.



# టీజర్ గ్రాండ్ లాంచ్ ‘ఉద్వేగం’

కళా సృష్టి ఇంటర్నేషనల్, మని దీప్ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్ పై మహిపాల్ రెడ్డి తెరకెక్కిస్తున్న చిత్రం ఉద్వేగం ఫస్ట్‌కేసు. ఈ చిత్రానికి శంకర్‌లు కలువు మధు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. త్రిగున్ ప్రధాన పాత్రలో, శ్రీకాంత్ అయ్యంగార్ విభిన్న పాత్రలో నటిస్తున్న ఉద్వేగం చిత్రానికి సంబంధించిన టీజర్ తాజాగా విడుదలైంది. ప్రముఖ సెన్సేషనల్ డైరెక్టర్ రామ్‌గోపాల్ వర్మ చేతులు మీదుగా ఈ చిత్రం టీజర్ రిలీజైంది. ఈ చిత్రంలో త్రిగున్, శ్రీకాంత్ భరత్, సురేష్‌నాయుడు, పరుచూరి గోపాల కృష్ణ, శివకృష్ణ, ఐడ్రీమ్ అంజలి తదితరులు నటిస్తున్నారు. ఈసందర్భంగా రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ, కోర్టు రూమ్ డ్రామాతో తెలుగులో చాలా తక్కువ సినిమాలు వచ్చాయి. ట్రైలర్ చూసిన తరువాత చాలా సిన్సియర్ అటెప్ట్ అనిపించిందని ఆర్జీవి అన్నారు. అంతేకాకుండా చాలా సహజంగా యాక్టింగ్ చేసినట్లు ట్రైలర్ చూస్తుంటే అర్థం అవుతుంది. ఈ చిత్రం కచ్చితంగా తెలుగు పరిశ్రమలో వండర్ క్రియేట్ చేయబోతుందని పేర్కొన్నారు. ముందుగానే సినిమా దర్శక నిర్మాతలకు శుభాకాంక్షలు తెలిపారు. సినిమా విడుదల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. అలాగే యాక్టర్ ఆదిత్య 25వ చిత్రం, అలాగే త్రిగున్ సైతం 25వ చిత్రం ఉద్వేగం అని, శ్రీకాంత్ అయ్యంగార్ లాంటి యాక్టర్ ఈ చిత్రంలో పని చేయడం గ్రేట్ అని ఆర్జీవీ పేర్కొన్నారు. కోర్టు రూమ్ డ్రామాలు విజువల్‌గా చూడడానికి చాలా అద్భుతంగా ఉంటాయని, ఈ చిత్రం ట్రైలర్ చూసినప్పుడు అదే ఉద్వేగాన్ని కలిగించదని ఆర్జీవీ తెలిపారు. కోర్టు డ్రామాల్లో మంచి సస్పెన్స్ ఉంటుంది. తెలుగులో వచ్చిన వకీల్ సాబ్ చిత్రం తరువాత అంత డ్రామా, సస్పెన్స్ ఉన్న చిత్రం ఉద్వేగం అవుతుందని తెలుస్తుంది. టీజర్ చూస్తే కచ్చితంగా ఎమోషన్స్ సైతం ఉన్నట్లు టీజర్ చూస్తే అనిపిస్తుంది. ఇక లాను బేస్ చేసుకొని తెరకెక్కుతున్న చిత్రం కాబట్టి ప్రేక్షకులకు ఎంటర్‌టైన్మెంట్‌తో పాటు నాలెడ్జ్ కూడా అందిస్తుందని అర్థం అవుతుంది. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్ అందిస్తామని చిత్ర బృందం వెల్లడించింది. చిత్రం: ఉద్వేగం, నటీనటులు: త్రిగున్, శ్రీకాంత్ , భరత్,సురేష్ నాయుడు, పరుచూరి గోపాల కృష్ణ, శివకృష్ణ, ఇడ్రీమ్ అంజలి తదితరలు. సంగీతం: కార్తీక్ కొడగండ్ల, సినిమాటోగ్రఫీ: అజయ్, ఎడిటర్: జశ్వీన్ ప్రభు, పీఆర్ఓ: హారిష్, దినేష్, నిర్మాత: శంకర్‌లు కలవు మధు, దర్శకుడు: మహిపాల్ రెడ్డి.




సాయి పల్లవి న్యూ లుక్

# మహిళా భద్రత చట్టాలు కఠినంగా అమలు చేయాలి

### రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** పశ్చిమబెంగాల్ హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో దేశంలో మహిళల భద్రత చట్టాలు ఇంకా ఎంతో చేయాల్సి ఉందని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం తీవ్ర యోచన చేస్తోందని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టారు. అత్యాచారం వంటి నేరాలకు మరణశిక్ష విధించేలా చట్టాలను సవరించాం. ఆ చట్టాలను కఠినంగా అమలుచేయాలి. దేశంలో మహిళలపై జరుగుతోన్న అఘాయిత్యాలు, నేరాలు చూస్తుంటే ఇంకా చేయాల్సింది ఎంతో ఉందనిపిస్తోంది. మహిళలపై జరుగుతోన్న నేరాలపై కేంద్ర ప్రభుత్వం కఠిన వైఖరిని అవలంభిస్తోంది. ఆ దిశగా కొన్ని రాష్ట్రాలు చిత్తశుద్ధితో వ్యవహరించడంలేదు. ఇటీవల కోల్‌కతాలో జరిగిన ఘటన అమానవీయమైనది అని మంత్రి పోస్టు పెట్టారు. అలాగే తిరువనంతపురంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన రాజ్‌నాథ్ మహిళల భద్రత అంశాన్ని ప్రస్తావించారు. అభివృద్ధిలో స్త్రీ భాగస్వామ్యం తమ ప్రభుత్వంహయాంలో భారీగా పెరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమం గురించి ప్రస్తావించారు. తమ ప్రభుత్వం తీసుకున్న చొరవ వల్ల హర్యానా వంటి రాష్ట్రాల్లో లింగ నిష్పత్తిలో మెరుగుదల కనిపించిందని చెప్పారు. స్వాతంత్ర్యం తర్వాత ఈ దేశ అభివృద్ధిలో మహిళలకు తగిన ప్రాధాన్యం లభించలేదు. కానీ ఇప్పుడు ఈ పరిస్థితిలో అనూహ్య మార్పు వస్తోంది. దేశ భద్రతా బలగాల్లో మహిళల పాత్ర పెరుగుతుండటమే అందుకు నిదర్శనం అన్నారు. కొన్ని రోజుల క్రితం బెంగాల్‌లోని ఆసుపత్రిలో రాత్రి సమయంలో విధుల్లో ఉన్న జూనియర్ వైద్యురాలిపై అఘాయిత్యం జరిగింది. ఆ మరుసటి రోజు ఉదయం ఆసుపత్రి సెమినార్ హాలులో అర్ధనగ్నస్థితిలో శవమై కనిపించారు. ఈ కేసులో పోలీసు వాలంటీర్ అయిన నిందితుడు సంజయ్‌రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం ఈ కేసును కోల్‌కతా హైకోర్టు సిబిఐకి బదిలీ చేసింది. దీనిపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని విపక్షాలు, పలు సంఘాలు డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో బెంగాల్ ప్రభుత్వం అత్యాచారాల నిరోధానికి కొత్త బిల్లు తీసుకురాబోతోంది. కఠిన నిబంధనలతో రూపొందిస్తున్న ఈ బిల్లు ప్రకారం దోషులుగా తేలిన వ్యక్తులకు మరణదండన విధించే అవకాశం ఉంటుందని శాసనసభ వ్యవహారాల మంత్రి సోవన్‌దేవ్‌ఛటోపాధ్యాయ వెల్లడించారు. బిల్లును సభలో సమగ్రంగా చర్చించి ఆమోదించడం కోసం సెప్టెంబర్ 2నుంచి అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నట్లు స్పీకర్ బిమన్ బెనర్జీ తెలిపారు.

# కమలాహారిస్ ప్రచారానికి తండ్రి డొనాల్డ్ హారిస్ దూరం?



**వాషింగ్టన్, ఆగస్టు 30:** అమెరికా అధ్యక్ష పదవికి పోటీ పడుతున్న కమలాహారిస్ తరచూ తన తల్లిదండ్రుల గురించి సమావేశాల్లో చెబుతుంటుంది. తనను భయపడకుండా ముందుకువెళ్లమని తండ్రి చెప్పేవాడని ఇటీవల షికాగో డిఎన్‌సి ప్రసంగంలో కూడా పేర్కొంది. ట్రంప్ వంటి వారు తరచూ మార్క్సిస్టు తండ్రి నుంచే కమలా కమ్యూనిజం వంటబట్టించుకొందని విమర్శిస్తుంటారు. వాస్తవానికి శ్వేతసౌధంలో కమలా ఆఫీస్‌కు కేవలం మైలు దూరంలోనే నివాసం ఉంటున్న ఆమె తండ్రి ఒక్కసారి కూడా కుమార్తెను చూడటానికి రాలేదు. తండ్రీ-కుమార్తెల మధ్య దూరం మాటల్లేనంతగా పెరిగిపోయినట్లు తెలుస్తోంది.

**జమైకా నుంచి వచ్చి..** కమలా తండ్రి డొనాల్డ్ జె.హారిస్ 1938లో జమైకాలోని బ్రౌన్స్ టౌన్‌లో జన్మించారు. ఇక్కడే ప్రముఖ గాయకుడు బాబ్ మార్లే కూడా పుట్టాడు. ఆ తర్వాత డొనాల్డ్ హారిస్ లండన్‌కు వెళ్లి విద్యాభ్యాసం చేశారు. తిరిగి కాలిఫోర్నియాకు వచ్చి పిహెచ్‌డి పూర్తి చేశారు. 1962లో బెర్క్‌లీలో తొలిసారి శ్యామలా గోపాలన్‌ను కలిశారు. ఆమె భారత్ నుంచి అక్కడికి వచ్చి కేన్సర్‌పై పరిశోధనలు చేస్తోంది. వారి మధ్య ప్రేమ చిగురించి పెళ్లి చేసుకొన్నారు. వీరికి పుట్టిన తొలి కుమార్తె కమలా, రెండో కుమార్తె మాయా. కమలాకు ఏడేళ్ల వయసులోనే తల్లి శ్యామల, తండ్రి హారిస్‌ల మధ్య తీవ్ర విభేదాలు వచ్చాయి. దీంతో వారు విడిపోయారు. కమలా తల్లి వద్దే కెనడా, ఇల్లినాయిస్‌లో పెరిగారు. ఆతర్వాత కాలిఫోర్నియాకు వలస వెళ్లారు. ఆ తర్వాత నుంచి ఇరువురి మధ్య పెద్దగా సంబంధాలు లేకుండా పోయాయి.

**మైలు దూరంలోనే ఉన్నా మాటలు లేవు..** 1972లో స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో డొనాల్డ్ హారిస్ ఆర్థికశాస్త్ర ప్రొఫెసర్‌గా పనిచేశారు. అప్పట్లో ఆయనకు మార్క్సిస్టు ఎకానమిస్ట్‌గా పేరొచ్చింది. ఈ తర్వాత కొన్నాళ్లు విస్కన్సిన్ విశ్వవిద్యాలయంలో కూడా పని చేశారు. టీచింగ్ నుంచి ఆయన 1998లో పదవీ విరమణ చేశారు. తన కుమార్తె కమలా హారిస్ దేశ ఉపాధ్యక్షురాలైనా ఆయన నుంచి పెద్దగా స్పందన లేదు. ఎక్కడా కుమార్తె ప్రస్తావనను ఆయన తీసుకురారు. 2009లో కమలా తల్లి శ్యామలా పెద్దపేగు కేన్సర్‌లో మరణించారు. ఆ తర్వాత కమలాకు మిగిలింది తండ్రి డొనాల్డ్ ఒక్కరే. ఆయన నివాసం కూడా శ్వేతసౌధంలోని ఐసన్ హోవర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీస్‌కు కేవలం మైలు దూరంలో ఉంటుంది. ఏనాడు ఆయన తన కుమార్తెను కలిసేందుకు ఆ కార్యాలయానికి వచ్చినట్లు రికార్డులు లేవు. చివరికి ఆమె 2020లో ప్రమాణస్వీకారం చేసినప్పుడు కూడా డొనాల్డ్ హాజరుకాలేదు.

## బిజెపిలో చేరిన జార్ఖండ్ మాజీ సీఎం చంపయిసోరెన్



**రాంచి, ఆగస్టు 30:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి జెఎంఎం మాజీ సీనియర్‌నేత చంపయి సోరెన్ ఎట్టకేలకు పార్టీని వీడి కాషాయ కండువా కప్పుకున్నారు. కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ, జార్ఖండ్ బిజెపి అధ్యక్షుడు బాబూలాల్ మరాండి సమక్షంలో ఆయన బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. గత బుధవారం నాడే జెఎంఎంకి రాజీనామా చేసారు. అధ్యక్షతరహా పనితీరు, రాజకీయాలు కారణంగా తప్పనిసరై ఎన్నో ఏళ్లుగా సేవలందించిన జెఎంఎంను విడిచిపెటానని తెలిపారు. ఎమ్మెల్యే పదవికి రాష్ట్రమంత్రి వర్గానికి కూడా ఆయన రాజీనామా చేసారు. జెఎంఎం సుప్రీం శిబుసోరెన్‌కు చంపయి సోరెన్ ఒకలేఖ సైతం రాస్తూ జెఎంఎంను విడిచిపెట్టాల్సి వస్తుందని కలలో కూడా భావించలేదని, జెఎంఎంను తన కుటుంబ పార్టీగా భావించానని గత కొద్ది రోజులుగా చోటుచేసుకున్న పరిణామాలతో పార్టీని వీడాల్సి వచ్చిందని తెలిపారు. సిద్ధాంతాలకు జెంఎంఎం తిలోదకాలు ఇచ్చిందని చెప్పడానికి విచారం వ్యక్తంచేస్తున్నట్లు తెలిపారు. పార్టీలో ఎవరికీ తమ ఆవేదన చెప్పుకునేందుకు ఒక వేదిక లేదన్నారు. ఆరోగ్యసమస్యల కారణంగా చురుకైన రాజకీయాలకు శిబుసోరెన్ దూరంగా ఉన్నప్పటికీ మీరే నాకు మార్గదర్శకంగా కొనసాగుతారని ఆలేఖలో చంపయి సోరెన్ చెప్పారు. హేమంత్‌సోరెన్ రాజీనామా నేపథ్యంలో గత ఫిబ్రవరి రెండున చంపయి సోరెన్ జార్ఖండ్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు. ఐదునెలల తర్వాత బెయిల్‌పై హేమంత్ విడుదలకావడంతో చంపయి సోరెన్ రాజీనామా చేసి తిరిగి హేమంత్‌కు సిఎం పగ్గాలు అప్పగించారు. ఈ అనూహ్య పరిణామం చంపయి సోరెన్‌ను తీవ్ర అసంతృప్తికి గురిచేయగా ఎట్టకేలకు ఆయన జెఎంఎంను వీడి బిజెపిలో చేరారు.



మాజీ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ జయంతి సందర్భంగా పార్లమెంటు సెంట్రల్‌హాలులోని ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

# నైట్‌షిఫ్ట్‌లంటేనే భయపడుతున్న మహిళా వైద్యులు: ఆన్‌లైన్ సర్వేలో వెల్లడి



**కోల్‌కత్తా, ఆగస్టు 30:** వైద్యవిద్యార్థిని హత్యాచారం ఘటనతో యావత్ దేశం ఉలిక్కిపడింద. ఇవిధుల్లో ఉన్న సమయంలోనే ఆమపై అత్యంత పాశవికదాడి జరగడం వైద్యుల్లోనూ తీవ్ర అలజడిరేపింది. ఈ క్రమంలో రాత్రిసమయాల్లో విధులు నిర్వర్తించేందుకు కొందరు వైద్యులు భయపడుతున్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడయింది. ముఖ్యంగా మహిళా డాక్టర్లు ఇందుకు వెనకడుగు వేస్తున్నారని తేలింది. ఆత్మరక్షణ కోసం విధులకు వచ్చేటపుడు ఆయుధాలను వెంట తెచ్చుకోవాలని భావిస్తున్నట్లు మరికొందరు లేడీ డాక్టర్లు చెప్పడం గమనార్హం. కోల్‌కత్తాలోని ఆర్జికర్ ఆసుపత్రిలో ఇటీవలి సంఘటన నేపథ్యంలో వైద్యుల భద్రతపై సమస్యలు అంచనా వేసేందుకు భారతీయ వైద్యులమండలి ఆన్‌లైన్‌సర్వేచేసింది. 22 రాష్ట్రాలకు చెందిన 3885 మంది ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు పాల్గొన్నారు. వీరిలో 85శాతం మంది 35 ఏళ్లలోపువారే. 61శాతం మంది ఇంటర్న్‌లు లేదా పిజివైద్య విద్యార్థులే. సర్వేలో వారు వెల్లడించిన విషయాలను పరిశీలిస్తే 24.1శాతం మంది నైట్ డ్యూటీలో సురక్షితంగా భావించడంలేదని మరో 11.4శాతంమంది అత్యంత ఆందోళన వ్యక్తంచేసినట్లు తేలింది. ఇలా భయపడుతున్నవారిలో అత్యధికులు మహిళా వైద్యులు, వైద్యవిద్యార్థినులే ఉన్నారు. నైట్‌షిఫ్టుల్లో డ్యూటీరూమ్‌లేదని సర్వేలోపాల్గొన్న 45శాతంమంది పేర్కొన్నారు. డ్యూటీ రూమ్‌లు ఉన్నవారు మాత్రం అత్యంత సురక్షితంగా ఉన్నట్లు చెప్పారు. డ్యూటీరూమ్‌లు ఉన్నచోట అవి సరిపోవడంలేదని గోప్యత లేకపోవడం తాళాలు లేకపోవడంతో ప్రత్యామ్నాయ ప్రదేశాలను ఎంచుకోవాల్సి వస్తోందని చాలామంది చెప్పారు. మూడింట ఒకవంతు డ్యూటీ రూమ్‌లలో అటాచ్డ్ బాత్‌రూమ్‌లు లేవని తేలింది. వాటికోసం చాలాదూరం వెళ్లాల్సివస్తోందని చెప్పారు. 53శాతం డ్యూటీరూమ్‌లు, వార్డులు, అత్యవసర చికిత్సా విభాగాలకు చాలా దూరంలో ఉన్నాయని తేలింది. శిక్షణ పొందిన భద్రతా సిబ్బంది, సిసికెమేరాలు, అవసరమైన చోట విద్యుత్ దీపాలు, సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్టు అమలు రోగి బంధువుల సంఖ్యను నియంత్రించడం సైరన్ వ్యవస్థల ఏర్పాటు, కనీస వసతులతో డ్యూటీరూమ్‌లు ఏర్పాటు వంటివి సర్వేలో సూచించినట్లు ఐఎంఎ వెల్లడించింది.

## అధ్యక్షుడిగా గెలిస్తే ఉచిత ఐవిఎఫ్ చికిత్స



### డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన

**మిషిగన్, ఆగస్టు 30:** రెండోసారి అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. తాను గెలిస్తే మహిళలకు ఉచిత ఐవిఎఫ్ చికిత్సను అందించాలనుకుంటున్నట్లు తెలిపారు. దీన్ని ఎలా అమలు చేయనున్నారు? నిధులను ఎలా సమకూరుస్తారనే వివరాలను మాత్రం వెల్లడించలేదు. 'ట్రంప్ పాలనలో ఐవిఎఫ్ చికిత్సకు సంబంధించిన అన్ని ఖర్చులను ప్రభుత్వమే చెల్లిస్తుంది. లేదా మీ బీమా కంపెనీ తప్పనిసరిగా చెల్లించాల్సి ఉంటుంది' అని మిషిగన్‌లో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో ప్రకటించారు. ఐవిఎఫ్ చికిత్స అత్యంత ఖర్చుతో కూడుకొన్నది. అమెరికాలో ఒక దఫాకు పదివేల డాలర్ల వరకు ఖర్చవుతుందని అంచనా. ఈ చికిత్స ఫలవంతమయ్యే అవకాశాలు తక్కువగా ఉన్నందున బహుళ దఫాల్లో తీసుకోవాల్సి రావొచ్చు. 1973లో రో వర్సెస్ వేడ్ కేసులో అనివార్య పరిస్థితుల్లో గర్భవిచ్ఛిత్తి చేయించుకునే హక్కు మహిళలకు ఉందని అమెరికా సుప్రీం కోర్టు తీర్పు వెలువరించింది. అదే అత్యున్నత న్యాయస్థానం ఆ తీర్పును కొట్టివేస్తూ గత యేడాది మరో తీర్పు చెప్పింది. ఈ నేపథ్యంలో గర్భవిచ్ఛిత్తి విధానంపై ట్రంప్ కొంతకాలంగా భిన్నస్వరాలు వినిపించాయి. చివరకు ఈ అంశాన్ని రాష్ట్రాలకు వదిలేయాలని ప్రతిపాదించారు. దీంతో ఈ విషయమై ట్రంప్‌ను ఉద్దేశించి డెమోక్రాట్లు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ తరుణంలో తాజా ప్రకటన రావడం గమనార్హం. సంతానలేమితో బాధపడుతున్న ఎంతోమందిని కృత్రిమ గర్భధారణ పద్ధతులు ఆదుకుంటున్నాయి. సంతాన భాగ్యాన్ని ప్రసాదిస్తున్నాయి. వీటిల్లో ఎక్కువగా వాడకంలో ఉన్నది ఐవిఎఫ్ పద్ధతే. ప్రయోగశాలలో అండాన్ని, శుక్రకణాలను ఫలదీకరణ చెందించి, అభివృద్ధి చెందిన పిండాన్ని మహిళల గర్భసంచిలో ప్రవేశపెట్టడం దీనిలోని కీలకాంశం. దీంట్లో వెంటనే గర్భం వస్తుందని, సంతానం కలుగుతుందని చాలామంది భావిస్తుంటారు. నిజానికి అందరికీ తొలిసారే సంతానం కలగకపోవచ్చు. రెండు, మూడు సార్లూ ప్రయత్నించాల్సి రావొచ్చు. కొందరికి సఫలం కాకపోవచ్చు కూడా. అందుకే ఈ చికిత్స చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం.

## ఢిల్లీ అల్లర్లపై కేసు విచారణ షురూ..




**న్యూఢిల్లీ, ఆగస్టు 30:** దేశరాజధాని ఢిల్లీలో 1984లో జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్లకు సంబంధించి హత్యలకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్‌నేత జగదీశ్‌టైట్లర్‌పై హత్య, ఇతర నేరాలపై అభియోగాలు నమోదు చేయాలని ఢిల్లీ సిబిఐ ప్రత్యేకన్యాయస్థానం సిబిఐని ఆదేశించింది. ఈ మేరకు సిబిఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి రాకేశ్ సియాల్ ఆదేశాలు జారీ చేసారు. ఆయనపై విచారణచేపట్టేందుకు సరిపడా సాక్ష్యాధారాలు ఉన్నాయన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హత్యానంతరం సిక్కు వ్యతిరేక అల్లర్లకు సంబంధించి గతంలో ఒక ప్రత్యక్ష సాక్షి వాంగ్మూలం ఇచ్చారు. 1984 నవంబరు ఒకటిన టైట్లర్ తెలుపు అంబాసిడర్ కారులోనుంచి దిగి అల్లరిమూకలను రెచ్చగొట్టినట్లు తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. మన తల్లిని చంపేసిన వారిని చంపేయండి అంటూ అక్కడున్నవారిని ప్రేరేపించారని ఆ సాక్షి వెల్లడించారు.

# ఎన్సీపీ అంటేనే మాకెంతో వికారం..

### అజిత్‌పవార్ వర్గంపై శివసేన షిండేనేత విసుర్లు



**ముంబయి, ఆగస్టు 30:** మహారాష్ట్రలో మరికొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో మహారాష్ట్ర అధికార కూటమిలో లుకలుకలు బయలుదేరాయి. అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీపై ఏక్‌నాథ్‌శిండే నేతృత్వంలోని శివసేన నేత అభ్యంతరకర వ్యాఖ్యలు చేసారు. వారి పక్కన ఉన్నపుడు వికారంగా అనిపిస్తుందని శివసేన నేత తానాజీ సావంత్‌చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. నేను శివసైనికుడినని, మాకు కాంగ్రెస్ ఎన్సీపీతో ఎప్పుడూ పొసగదని వారితో ఉంటే అలర్జీగా ఉంటుందని ప్రస్తుతం మేం ఎన్సీపీతో పొత్తులో ఉన్నాం కానీ వారితో సామీప్యత వికారం కలిగిస్తుందని, మా ఇద్దరి సిద్ధాంతాలు వేరని, సంకీర్ణ ధర్మాన్ని పాటించేందుకే మేం మౌనంగా ఉన్నామని వ్యాఖ్యలుచేసారు. అయితే ఇలా వివాదాస్పదంగా వ్యవహరించడం సావంత్‌కు కొత్తేమీ కాదు. ఒక ఇన్‌స్పెక్టర్‌ను బదిలీచేయాలని పోలీసు శాఖ ఉన్నతాధికారిపై ఆయన ఒత్తిడిచేసినట్లుగా ఉన్న విడియో ఒకటిగతంలో వైరల్ అయింది. దాంతో అప్పుడు ఆయనపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇపుడు ఆయన చేసిన వ్యాఖ్యలపైనా ఎన్సీపీ నేతలు మండిపడుతున్నారు. అయితే వాటిమధ్య పొసగడంలేదని పలు సార్లు వార్తలు వెలువడ్డాయి. అదే సమయంలో ఎన్నికలు జరుగుతున్నవేళ ఛత్రపతి శివాజీ విగ్రహం కూలిన ఘటన ప్రభుత్వంపై ఒత్తిడితెస్తోంది. దీనికి ముందు విగ్రహం కూలడంపై డిప్యూటి సీఎం అజిత్ పవార్ మౌనంగా నిరసన వ్యక్తం చేసారు.

## మమతకు పిల్లలుంటే ఆ బాధ తెలిసేది..

### కోల్‌కతా వైద్యురాలి తల్లి ఆవేదన



**కోల్‌కతా, ఆగస్టు 30:** వైద్య విద్యార్థినిపై హత్యాచారానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున విద్యార్థులు ఆందోళన చేపడుతున్నారు. 12 గంటల పాటు పశ్చిమబెంగాల్ బంద్‌కు బిజెపి ఇచ్చిన పిలుపు పలు చోట్ల ఉద్రిక్తతలకు దారి తీసింది. కాగా ఈ విషయంపై మృతురాలి తల్లి స్పందించారు. ఈ నిరసనలకు వ్యతిరేకంగా బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యలను ఆమె ఖండించారు. మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు నాకు నచ్చలేదు. నా కూతురిపై జరిగిన అఘాయిత్యానికి వ్యతిరేకంగా వాళ్లంతా న్యాయం కోసం పోరాడుతున్నారు. నిందితులకు శిక్ష పడేవరకు విద్యార్థులు విశ్రమించరు. ఈ విషయంలో ప్రపంచం మొత్తం నా కూతురికి అండగా నిలుస్తోంది. కన్నబిడ్డను కోల్పోయిన బాధలో ఉన్న మమ్మల్ని మమత చేసిన వ్యాఖ్యలు మరింత బాధించాయి. ఆమెకు పిల్లలు లేరు. అందుకే వారిని కోల్పోతే ఆ బాధ ఎలా ఉంటుందో తెలియదు అని పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ఛాత్ర పరిషత్ ఆవిర్భావ దినోత్సవంలో సిఎం మమతా బెనర్జీ ప్రసంగించారు. అత్యాచార నిందితులకు మరణశిక్ష విధించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు శనివారం నుంచి రాష్ట్రస్థాయిలో తృణమూల్ పార్టీ ఉద్యమం చేపడుతుందని ప్రకటించారు. ఆందోళన చేపట్టిన జూనియర్ వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని ఆమె కోరారు. మమత ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అందులో పేర్కొన్నారు. వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని, విదేశాలకు వెళ్లి చదువుకోవడానికి పాస్‌పోర్ట్, వీసా కూడా లభించదని వ్యాఖ్యానించారు. బెంగాల్‌లో అశాంతి చెలరేగితే అస్సాం, ఈశాన్యం, ఉత్తర ప్రదేశ్, బీహార్, ఝార్ఖండ్, ఒడిశా, ఢిల్లీలపైనా దాని ప్రతికూల ప్రభావం ఉంటుందని ఆమె హెచ్చరించారు. కాగా ఈ కేసులో హత్యాచారం జరిగిన అనంతరం ఆర్జికర్ ఆసుపత్రి వర్గాలు బాధితురాలి తల్లిదండ్రులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు చేసినట్లుగా మూడు ఆడియో కాల్స్ తాజాగా బహిర్గతమయ్యాయి. ఉద్దేశపూర్వకంగానే మృతురాలి తల్లిదండ్రులకు తప్పుడు సమాచారం ఇచ్చారనే వాదనలు వ్యక్తమవుతున్నాయి.

## వెనెజులాలో అనేక ప్రాంతాలకు విద్యుత్‌బ్రేక్



**కారకస్, ఆగస్టు 30:** వెనెజులాదేశంలో అనేక ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. రాజధాని కారకస్‌తోపాటు అనేక రాష్ట్రాల్లో శుక్రవారం తెల్లవారుజాము నుంచి కరెంటు సమస్య మొదలయింది. ఉదయం 4.50 నుంచి దేశంలో అనేక చోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని ఇది విధ్వంసకారుల చర్యేనని అధ్యక్షుడు నికోలస్ మాడ్యురో తెలిపారు. వెనెజులాలోని అన్ని రాష్ట్రాల్లో ఈసమస్య కనిపించిందని సమాచారమంత్రి ఫ్రెడ్డీ నానెజ్ అన్నారు. అధ్యక్షుడిని లక్ష్యంగాచేసుకుని ప్రత్యర్థులుచేసిన కుట్రగా భావిస్తున్నామన్నారు. దీనిని అధిగమించేందుకు కేంద్రం మొత్తం క్రియాశీలకంగా పనిచేస్తోందన్నారు. విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామన్న ఆయన దేశ ప్రజల శాంతి సామరస్యాన్ని ఎవ్వరూ దెబ్బతీయలేరన్నారు. 2019 నుంచి రాజకీయ అస్థిరతను ఎదుర్కొంటున్న వెనెజులాలో విద్యుత్ అంతరాయాలు నిత్యకృత్యంగా మారాయి. అయితే ఇది ప్రత్యర్థుల పనేనని ప్రభుత్వం చెపుతున్నప్పటికీ నిపుణులు మాత్రం విద్యుత్ పంపిణీతో పాటు వ్యవస్థతోపాటు జలవిద్యుత్‌మౌలిక సదుపాయాల నిర్వహణ లోపాల కారణంగానే ఇవిచోటు చేసుకుంటున్నట్లు చెపుతున్నారు.

# విగ్రహం కూలిన ఘటనపై ప్రధాని మోడీ క్షమాపణలు



**ముంబయి, ఆగస్టు 30:** మహారాష్ట్రలో ఛత్రపతి శివాజీ భారీ విగ్రహం కూలిన ఘటనపై విపక్షాలు తీవ్రనిరసనలు వ్యక్తంచేస్తున్న క్రమంలో ప్రధానిమోడీ స్పందించారు. తాను ఇక్కడికు వచ్చిన వెంటనే విగ్రహం కూలడంపై శివాజీకి క్షమాపణలు చెప్పాను. ఈ ఘటన వల్ల బాధకు గురైనవారికి నా క్షమాపణలు తెలియజేస్తున్నాను అని వెల్లడించారు. ఛత్రపతిశివాజీ మహరాజ్‌ను తమ దైవంగా భావించేవారు ఈఘటనతో తీవ్ర వేదనకు గురయ్యారు. నా తలవంచి వారికి క్షమాపణలు చెపుతున్నా. మనకు ఈ దైవంకంటే గొప్పది ఏమీలేదన్నారు. మహారాష్ట్రలోని పాల్ఘర్‌లోపర్యటించిన సందర్భంగా ఆయన ఈ విధంగా స్పందించారు. ఛత్రపతి శివాజీ భారీ విగ్రహం కొద్దిరోజుల క్రితం కుప్పకూలిపోయింది. 35 అడుగుల ఎత్తున్న ఈ విగ్రహాన్ని గత ఏడాది డిసెంబరు నాలుగున నౌకాదళ దినోత్సవంద సందర్భంగా ప్రధానిమోడీ ఆవిష్కరించారు. రాష్ట్రంలో కురిసిన వర్షాల కారణంగానే విగ్రహం కూలినట్లు భావిస్తున్నామని అసలు కారణాన్ని నిపుణులు త్వరలోనే వెల్లడిస్తారని అధికారులు తెలిపారు. కాగా తొమ్మిది నెలలు పూర్తికాకుండానే విగ్రహం కూలిపోవడం పట్ల ప్రతిపక్షాలు మండిపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రచారం మీద ఉన్న దృష్టి నాణ్యత మీదలేదని దుయ్యబట్టాయి. కాగా విగ్రహం నిర్మాణానికి చేపట్టిన కన్సల్టెన్సీపైనా, కాంట్రాక్టర్‌పైనా ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నట్లు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కాగా ఈ విగ్రహం కూలిన ఘటనలో నిర్మాణ సలహాదారును అరెస్టు చేసారు. క్రైమ్‌బ్రాంచ్ స్థానిక పోలీసులు సంయుక్తంగాచేపట్టిన గాలింపుచర్యల్లో కొల్హాపూర్‌కు చెందిన సలహాదారు చేతన్‌పాటిల్‌ను శుక్రవారం తెల్లవారుఝామున అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే మాల్వాన్ పోలీస్‌స్టేషన్‌లో ఆతనిపై కేసునమోదు చేసామన్నారు. అయితే విగ్రహం నిర్మాణపరంగా ప్లాట్‌ఫారమ్‌పై పనిచేయడం మాత్రమే తనకు అప్పగించారని, థానేకు చెందిన ఒక కంపెనీ విగ్రహం పనులు చేసిందని చేతన్‌పాటిల్ తెలిపారు.

## అనుమతి ఆరు.. ఏర్పాటు చేసింది 35 అడుగుల విగ్రహం!



**ముంబయి, ఆగస్టు 30:** మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లాలో శివాజీ విగ్రహం కూలడం వెనుక వైఫల్యాలు మెల్లగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ విగ్రహాన్ని ప్రధాని మోడీ ఆవిష్కరించడంతో ప్రస్తుతం ప్రతిపక్షాలు దీనిపై విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టాయి. తాజాగా అసలు ఇక్కడ 35 అడుగుల శివాజీ విగ్రహానికి అనుమతులు ఇవ్వలేదని మహారాష్ట్ర డైరెక్టరేట్ ఆఫ్ ఆర్ట్ సంస్థ సంచాలకులు రాజీవ్ మిశ్రా వెల్లడించారు. తమకు తమకు కేవలం 6 అడుగుల మట్టి విగ్రహం డిజైన్ చూపించారని పేర్కొన్నారు. అసలు విగ్రహం 35 అడుగుల ఎత్తుంటుందని తమకు వెల్లడించలేదని పేర్కొన్నారు. ఆ విగ్రహంలో స్టీల్ ప్లేట్లు వాడుతున్న విషయం కూడా చెప్పలేదన్నారు. సింధ్‌దుర్గ్ జిల్లాలో ఈ విగ్రహం ఏర్పాటుకు రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ నుంచి భారత నౌకాదళానికి రూ.2.44 కోట్లు నిధులను బదిలీ చేశారు. దీనికోసం నేవీ ఒక శిల్పి, కన్సల్టెంట్‌ను నియమించింది. డిజైన్‌కు తుదిరూపు ఇచ్చాక వారి అనుమతుల కోసం డైరెక్టరేట్ ఆఫ్ ఆర్ట్‌కు పంపించారు. ఆ తర్వాత దాని ఎత్తున చాలా రెట్లు పెంచేశారు. నిర్మాణం కూడా నాసిరకంగా చేపట్టారు. ఇటీవల పిడబ్ల్యుడి ఈ విగ్రహం నట్లు, బోల్టులకు తప్పు పట్టిందని నేవీకి లేఖ రాసింది. అసలు తమకు ఈ విగ్రహం నాణ్యత, స్థిరత్వాన్ని తనిఖీ చేసే అవకాశమే లేకపోయింది. ఈ విగ్రహానికి నేవీ, అది నియమించిన శిల్పి, కన్సల్టెంట్‌లదే బాధ్యతని పిడబ్ల్యుడి అధికారులు తేల్చి చెబుతున్నారు. డైరెక్టరేట్ ఆఫ్ ఆర్ట్ సంస్థ సంచాలకులు రాజీవ్ మిశ్రా మాట్లాడుతూ ఇప్పటికైనా కళాకారులు అనుమతుల కోసం మట్టి మోడల్‌ను కాకుండా అసలు మోడల్‌ను పంపించాలని కోరారు. గతేడాది నేవీ డే సందర్భంగా రాజ్‌కోట్‌లో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రారంభించారు. ఈ విగ్రహం కూలినఘటనలో నిర్మాణ సలహాదారును అరెస్టు చేశారు. క్రైం బ్రాంచ్, స్థానిక పోలీసులు సంయుక్తంగా చేపట్టిన గాలింపు చర్యల్లో భాగంగా కొల్హాపూర్‌కు చెందిన సలహాదారు చేతన్ పాటిను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని మాల్వాన్ పోలీసు కస్టడీకి తరలించారు.

31-8Pg6exHMNWJQE.qxd:31-8Pg6exHMNWJQE.qxd 01/01/01 9:27 AM Page 1



# వంశపారంపర్య ధర్మకర్తలతో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**సచివాలయం,ఆగస్టు 30,ప్రభాతవార్త :** దేవాలయాల ఖ్యాతిని ఇనుమడింపచేసేలా వంశపారంపర్య ధర్మకర్తల పనితీరు ఉండాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచించారు. శుక్రవారం అమరావతి లోని సచివాలయంలో మంత్రి రామనారాయణ రెడ్డి పలు ఆలయాల వంశపారంపర్య ధర్మకర్తలను కలిశారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయాల వైభవ పరిరక్షణకు వంశపారంపర్య ధర్మకర్తలు కృషిచేయాలని ఈ సందర్భంగా మంత్రి రామనారాయణరెడ్డి కోరారు.

ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఆయన వివరించారు. దేవాదాయ శాఖ కమీషనర్ ఎస్. సత్యనారాయణ, అదనపు కమీషనర్ రామచంద్రమోహన్, పలువురు వంశపారంపర్య ధర్మకర్తలు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో శ్రావణ శుక్రవార వ్రతం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 30, ప్రభాత'వార్త' :** శ్రావణమాసం 4వ శుక్రవారం సందర్భంగా దుర్గమ్మ ఆలయం భక్తులరద్దీతో కిటకిటలాడింది. దుర్గమ్మవారికి నిర్వహించే సుప్రభాతం, లక్షకుంకుమార్చన, శాంతికళ్యాణం, చండీహోమం, శ్రీచక్రనవణార్చన, ఖడ్గమాలార్చన తదితర పూజాదికాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**- అమ్మవారి అన్నప్రసాదం పరమాద్భుతం:** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న శాశ్వత అన్నదానంలో దేవస్థానం వారు వడ్డిస్తున్న భోజన పదార్థాలు బాగున్నాయంటూ భక్తజనం ఇఒ కెఎస్ రామారావుకు శుక్రవారం తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిర్వహించే నిత్యాన్నదానంలో భక్తులకు పెద్దఎత్తున అన్నదానం జరగటానికి వీలుగా, శ్రీ అమ్మవారి దర్శనానికి వచ్చిన ప్రతి భక్తుడు శ్రీ అమ్మవారి భోజన ప్రసాదాన్ని స్వీకరించేలా ఇఒ చర్యలు తీసుకున్నారు. ఇప్పటివరకు మహామండపం లోని 2వ అంతస్తులో మాత్రమే నిర్వహిస్తున్న అన్నదానంను మొదటి అంతస్తులో కూడా ఇఒ చొరవ తీసుకుని ఏర్పాటు చేయడంతో భక్తులకు క్యూలో నిలుచోవాల్సిన సమయం తగ్గిపోయి ఎక్కువమందికి త్వరత్వరగా భోజన ప్రసాదం అందిస్తున్నారు. దీంతో భక్తజనం ఆనందం చెందారు. ఇఒ ఈ సందర్భంగా అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులను స్వయంగా కలిసి పరిశీలించి వారితో ముచ్చటించారు. నాణ్యత, రుచి వివరాలపై భక్తులు స్పందిస్తూ చాలా బాగున్నాయంటూ కితాబునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నప్రసాదం ఏఇఒ పి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**- నిత్యాన్నదాన పథకానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే శాశ్వత అన్నదాన పథకానికి విజయవాడకు చెందిన చక్రాతి చెన్నకేశవరావు, సన్ఆఫ్ రామారావు, తమ కుటుంబసభ్యులతో కలిసి రు.1,01,116ల విరాళాన్ని శుక్రవారం అందించారు. గుంటూరుకు చెందిన దాసరి కస్తూరి, కుటుంబసభ్యులు రు.5లక్షల విరాళాన్ని దుర్గమ్మవారి శాశ్వత అన్నదాన పథకానికి అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.



వజ్రాల సత్తును కానుకగా అందించిన దాతలు

**- ప్రవచానమృతంతో అలరింపు:** దుర్గమ్మ ఆలయంలో ధర్మంపథంలో భాగంగా కళావేదికపై శుక్రవారం కొవ్వూరుకు చెందిన యనమండ్ర శ్రీనివాస శర్మ అందించిన ప్రవచనామృతం భక్తజనాన్ని అలరించింది. దేవి తత్త్వం ప్రధానాంశంగా శ్రీ అమ్మవారి అవతారాల విశేషం, దుర్గమ్మవారి వైభవం, భక్తజనాన్ని దుర్గమ్మ రక్షించిన తీరును వర్ణిస్తూ ఆద్యంతం అద్భుతరీతిలో వివరిస్తూ ప్రవచాన్ని అందించారు.

**- దుర్గమ్మకు బంగారు వజ్రాల సత్తు కానుక:** దుర్గమ్మ వారి అలంకారం కోసం వజ్రాలతో కూడిన బంగారు సత్తును విజయవాడకు చెందిన ప్రత్యూష గొట్టిపాటి, వారి కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం కానుకగా అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

# రాష్ట్రంలో పలువురికి నాన్‌కేడర్ ఎస్పీలు, ఎస్పీలుగా పదోన్నతులు

విజయవాడ, ఆగస్టు 30, ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో పలువురికి నాన్‌కేడర్ ఎస్పీలుగా పదోన్నతులు లభించాయి. ఆ మేరకు హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేసారు. ఏఎస్పీలుగా ఉన్న ఏడుగురికి నాన్ కేడర్ ఎస్పీలుగా పదోన్నతులు లభించాయి. ఎం. కృష్ణమూర్తి నాయుడు. శోభామంజిరి, బి. ప్రసాదరావు, వర్మ, సోమశేఖర రావు, కేవీఆర్కే ప్రసాద్, రాజశేఖర్‌రావుకు పదోన్నతులు లభించాయి.

ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీగా ఎం, కృష్ణమూర్తి నాయుడికి పదోన్నతి లభించింది. ఆర్టీసీ ఎస్పీగా శోభామంజరి, విజిలెన్స్ ఎస్పీగా ప్రసాదరావు, మెరైన్ ఎస్పీగా వర్మ, కాకినాడ మూడో బెటాలియన్ కమాండెంట్‌గా సోమశేఖరరావు, ఏపీ ట్రాన్స్‌కో విశాఖ ఎస్పీగా కేవీఆర్కే ప్రసాద్, ఏసీబీ ఎస్పీగా రాజశేఖరరావు,

సీఐడీ ఎస్పీగా చక్రవర్తి పదోన్నతులు పొందారు. 32మంది డీఎస్పీలకు నాన్‌కేడర్ ఏఎస్పీలుగా పదోన్నతులు లభించాయి.

# చెట్లను పెంచి ఆయుష్షు వృద్ధి చేసుకోండి!

## జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర



వనమహోత్సం కార్యక్రమంలో మొక్కలు నాటుతున్న జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, బాలికల గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు.

**జగ్గయ్యపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త :** సమాజంలోని సకల జీవరాశికి అవసరమైన ఆక్సిజన్ సక్రమంగా అందాలంటే, కాలుష్యం బారినుండి కాపాడుకోవాలంటే చెట్లను పెంచి తద్వారా ఆయుష్షును వృద్ధి చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, కోదాడ రోడ్‌లోగల తిరంగ పార్కులోని 150 అడుగుల ఎత్తున ఎగురుతున్న జాతీయ జెండా ప్రాంగణాల్లో వనమహోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో చైర్మన్ రాఘవేంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతికి మనం ఎంతగా సహకరిస్తే అది అంతగా మనకు ఉపకరిస్తుందన్నారు. మొక్కలు నాటటమే కాకుండా వాటిని నిత్యం సంరక్షిస్తూ అవి పెద్దవి అయ్యేవరకు బాధ్యత వహించాలని సూచించారు. కాగా కార్యక్రమంలో

మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత, వైఎస్ఆర్‌సిపి నేతలు కాశీ కిషోర్, చిరంజీవి, అటవీశాఖ అధికారులు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరి ఎటిఎంలో చోరీ

**చంద్రగిరి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** స్థానిక కొత్తపేట బస్టాండ్ వద్ద ఓ కాంప్లెక్స్‌లో గల ఎస్‌బిఐ ఏటిఎంలో గురువారం రాత్రి చోరీ జరిగింది. దీంతో ఎస్పీ సుబ్బరాయుడు ఇక్కడికి చేరుకుని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. చోరీ కేసును ఛేధించేందుకు ఎస్పీ రెండు టీమ్‌లను ఏర్పాటు చేశారు. ఎస్‌బిఐ అధికారుల ఫిర్యాదు మేరకు.. శుక్రవారం క్రైమ్ డిఎస్పీ రమణకుమార్, లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్పీ నాగభూషణరావు, సిఐ రామయ్య ఏటిఎం వద్దకు చేరుకుని పరిశీలించారు. గుర్తు తెలియని వ్యక్తి సెక్యూరిటీ దుస్తులు ధరించి చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. ఏటిఎం లాకర్‌ను పగులగొట్టి చోరీకి పాల్పడినట్లు భావిస్తున్నారు. క్లూస్ టీమ్ ఏటియం వద్ద వేలిముద్రల నమూనాలను సేకరించి వెళ్ళారు. రూ.39 లక్షలు దోచుకుపోయినట్లు తెలిసింది.

# 'రాగం-తానం,పల్లవి'ని ఆవిష్కరించిన సుద్దాల అశోక్ తేజ



**విజయవాడ, ఆగస్టు30, ప్రభాతవార్త ప్రతినిధి:** సామాజికంశాలను సృజిస్తూ చేసే ప్రతిరచన జనాన్ని కదిలిస్తూందని జాతీయ చలన చిత్ర అవార్డు గ్రహీత సుద్దాల అశోక్‌తేజ అన్నారు. స్థానిక ఐలాపురం సమావేశ ప్రాంగణంలో డాక్టర్ ఎం, ప్రభాకర్ చలన చిత్ర సాహితవేత్తల. రచయితల, సంగీత దర్శకుల జీవనంశాలపై రచించిన "రాగం–తానం, పల్లవి" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఎంతో లబ్దప్రతిష్టులను అక్షరాల్లో బందించి, మంచి వ్యాసాలు రాయడం అభినందనీయమన్నారు. మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ అధ్యక్షుడు కలిమికొండ సాంబశివరావు(కలిమిశ్రీ), జనసేన సాహిత్య విభాగం నాయకుడు మహేశ్వరరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యాసంస్థలపై నిర్లిప్తత, కాలేజీలపై పర్యవేక్షణ లోపం

## మాజీ సిఎం జగన్



**విజయవాడ, ఆగస్టు 30, ప్రభాతవార్త ప్రతినిది:** ప్రతిపక్షాల బురదజల్లుడు వ్యవహారాలు, రెడ్‌బుక్ రాజ్యాంగం అమల్లో ప్రభుత్వం పెద్దలు, యంత్రాంగమంతా మునిగిపోయి పాలన గాలికొదిలేసారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి "ఎక్స్" వేదికగా ఆరోపించారు. ఈ కూటమి ప్రభుత్వం పాలనాపరమైన అలసత్వం కారణంగానే విద్యావ్యవస్థలన్ని దెబ్బ తిన్నాయన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలపై నిర్లిప్తత, కాలేజీలపై పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందన్నారు. గుడ్లవల్లేరులో ఆడపిల్లల హస్టళ్లలో రహస్య కెమెరాలు పెట్టడం దారుణమన్నారు. విద్యార్థినిలు ఈ అంశాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకుని వెళ్ళినా, సామాజిక మాధ్యమాల్లో పోస్టింగులు పెట్టినా స్పందించకపోవడం అత్యంతదారుణమన్నారు. విద్యార్థినీలు ఆందోళన దిగినా చాలా ఆలస్యంగా స్పందించారన్నారు. ముఖ్యమంత్రి విద్యాశాఖా మంత్రి కావడంతో అసలు ఏమీ జరుగ లేదన్నట్టుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. పిల్లలకు నాణ్యతతో, రోజు మెనూతో పెట్టే మధ్యాహ్నం భోజనం, గోరుముద్ద పథకాన్ని అత్యంత ఘోరమైన కార్యక్రమంగా మార్చేశారన్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటీతో పాటు, ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో కలుషితాహారం కారణంగా వందల మంది విద్యార్థులు అనారోగ్యం పాలవు తున్నారన్నారు. వీటిపై ప్రభుత్వ స్పందన అత్యంత దారుణంగా ఉందన్నారు.

# శుక్రవారం నమాజ్‌కు ఇచ్చే రెండు గంటలు బ్రేక్ రద్దు

## అసోం సిఎం హిమంతబిశ్వశర్మ

**దిస్పూర్, ఆగస్టు 30:** అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ మరో సంచలన నిర్ణయం ప్రకటించారు. రాష్ట్ర అసెంబ్లీలో ప్రతి శుక్రవారం రెండుగంటల పాటు ఇచ్చే నమాజ్ విరామం రద్దుచేస్తున్నట్లు శుక్రవారం అసెంబ్లీలో ప్రకటించారు. సభా కార్యక్రమాల ఉత్పాదకతను పెంచడంతోపాటు వలసకాలం నాటిపద్ధతులను తొలగించేందుకు ఈనిర్ణయం ప్రకటించామని ఆయన అన్నారు.

కాలం చెల్లిన జుమ్మా విరామాన్ని రద్దుచేసేందుకు మద్దతు ఇచ్చిన అసెంబ్లీ స్పీకర్ ఇతర శాసనసభ్యులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీలో శుక్రవారం అనుసరించే రెండు గంటల విరామ సమయాన్ని 1937లో ముస్లిం లీగ్‌కు చెందిన సయ్యద్ సాదుల్లాప్రవేశపెట్టారు. కాగా ఇందుకు ముస్లిం వివాహాలు, విడాకులను తప్పనిసరిగా రిజిస్టర్‌చేయాలనే బిల్లును కూడా హిమంత్‌బిశ్వశర్మ ప్రభుత్వం ఆమోదించారు.

# శరవేగంగా సికిందరాబాద్ స్టేషన్ ఆధునీకరణ

## విమానాశ్రయంలా రైల్వేస్టేషన్ అభివృద్ధి

## 2025లోగా పునర్నిర్మాణం పూర్తి

## రూ. 700 కోట్లతో త్వరితగతిన పనులు

**హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 30, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సికిందరాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పునరాభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. రైళ్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలుగకుండా దశలవారిగా రైల్వే స్టేషన్ ఆధునికరణ పనులు చేపడుతున్నారు. రాబోయే 40 యేళ్ల వరకు ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా మౌళిక సదుపాయాల కల్పనకు రైల్వే శాఖ అభివృద్ది పనులను చకచకా చేపడుతున్నారు. గత ఏప్రిల్ 8న ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈ భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఎప్పటికప్పుడు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రైల్వేశాఖ సహాయ మంత్రి రవణీత్ సింగ్, దక్షిణ మధ్యరైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్, ఇతర సీనియర్ రైల్వే అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారు. తక్కువ సమయంలో ఇప్పటికే 27 శాతం పనులను పూర్తిచేశారు. ఈ ప్రాజెక్టును 2025 చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వేగంగా నిర్ధారిత గడువులోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ స్టేషన్ సుమారు రూ.700 కోట్లతో పునరాభివృద్ధి చేయబడి ఆధునిక నిర్మాణం, ప్రపంచ స్థాయి ప్రయాణికుల సౌకర్యాలు అందించనున్నారు. ఈ ప్రాజెక్టు విమానాశ్రయాలతో సమానంగా తీర్చిదిద్దుతామని ఇప్పటికే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, రవణీత్‌సింగ్ పేర్కొన్నారు.

**స్టేషన్‌లో 26 లిఫ్టులు ఆధునిక సౌకర్యాలు**

పునరాభివృద్ధి చేస్తున్న ఈ స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు, 2 ట్రావెలేటర్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం తూర్పు, పశ్చిమ మెట్రో స్టేషన్‌లతోలపాటు బస్‌స్టేషన్‌కు మల్టీమోడల్ కనెక్టివిటీ కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. విశాలమైన రూఫ్ ప్లాజా, ఫలహార శాలలు, వినోద సౌకర్యాలు, రిటైల్ దుకాణాలు ప్రధానంగా స్థానిక ఉత్పత్తులకు ప్రోత్సాహం కల్పిస్తామని అధికారులు వెల్లడించారు.

**ఐకానిక్ స్టేషన్ భవనం**

40 నుంచి 60 సంవత్సరాల మన్నికకు అనుగుణంగా డిజైన్ చేశారు. విశాలమైన రూఫ్ ప్లాజా, రెండు వైపులా భవనాలు, అన్ని ప్లాట్‌ఫాంలను అనుసంధానించే వినోధ సౌకర్యాల ఏర్పాటు. ప్రయాణికుల రద్దీ సాఫీగా సాగేందుకు తగిన పార్కింగ్ సౌకర్యాలు. విడివిడిగా ప్రయాణికుల రాకపోకలకు ద్వారాల ఏర్పాటు. దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలు. సీసీ టీవిల ఏర్పాటు. సౌరశక్తి, నీటీ సంరక్షణ, రీసైక్లింగ్ వంటి ఏర్పాట్లు చేస్తున్నారు.

# హైదరాబాద్ అభివృద్ధికి రూ. పదివేల కోట్లు

## నగర భద్రతలో ప్రైవేటు భాగస్వామ్యంపై డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క హర్షం




బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో జరిగిన నేషనల్ ఫిజికల్ సెక్యూ రిటీ 2024 సమ్మిట్‌లో పాల్గొన్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క. చిత్రంలో కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** హైదరాబాద్ భద్రతలో ప్రైవేటు భాగస్వామ్యంపై డిప్యూటీసిఎం మల్లు భట్టివిక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధికి పదివేల కోట్ల రూపాయలను కేటాయించామని, ఇది గతంలో జరిగిన కేటాయింపులకన్నా అధికమని ఆయన అన్నారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ ఆడిటోరియంలో శుక్రవారం హైదరాబాద్‌సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ ఫిజికల్ సెక్యూరిటీ 2024 సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటైన యాంటి నార్కొటిక్ బ్యూరో, సైబర్ సెక్యూరిటీ బ్యూరో విభాగాలు మరింత బలోపేతం అయ్యేందుకు ఎక్కువ నిధులు ఇచ్చామని తెలిపారు. ఈ రెండు విభాగాలు బలోపేతం అవడం వల్ల మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు వీలుంటుందని, ఇదే సమయంలో సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు అవకాశం వుంటుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో భద్రత విషయంలో ప్రైవేటు సెక్యూరిటీ సంస్థల పాత్ర అమోఘంగా ఉందని ఆయన కొనియాడారు. పోలీసుల వద్ద వున్న గణాంకాల ప్రకారం 15 వేల ఏజెన్సీల ద్వారా నాలుగు లక్షల మంది సెక్యూరిటీ గార్డులు రాష్ట్రవ్యాప్తంగా

ప్రభుత్వరంగ, ప్రైవేటు సంస్థల్లో గార్డులుగా పని చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్ పోలీసు విభాగం ఆధ్వర్యంలో వున్న హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ నగర భద్రతకు తీసుకుంటున్న చొరవను మంత్రి ప్రశంసించారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ అనేక అంశాలపై చేపట్టిన కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని ఆయన కొనియాడారు.

ఇక ప్రైవేటు సెక్యూరిటీ సంస్థలకు మంత్రి భట్టి విక్రమార్క కీలక సూచనలు చేశారు. నిరుద్యోగులను భర్తీ చేసుకుని వారికి కొంతమేర శిక్షణ ఇచ్చిన తరువాత ఉద్యోగాల్లో చేర్చుకుంటున్న తీరు బాగానే వుందని, అయితే వారికి ఒప్పందం మేరకు వేతనాలు ఇవ్వాలని కోరారు. భద్రత విషయంలో పోలీసు విభాగం ప్రైవేటు సెక్యూరిటీ సంస్థలు కలిసి పనిచేయాలని, రాష్ట్రం ఈ విషయంలో దేశంలోనే రోల్ మాడల్‌గా నిలవాలని ఆయన సూచించారు. హైదరాబాద్ నగరం మరింత వేగంగా అభివృద్ధి చెందుతోందని, రాబో యే రోజుల్లో అనేక రంగాల్లో కొత్త పరిశ్రమలు రానున్న నేపథ్యంలో భద్రత కీలకంగా మారనుందని మంత్రి అన్నారు. ఈ క్రమంలో పోలీసు విభాగం ప్రైవేటు సెక్యూరిటీ సంస్థలు కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రైవేటు సెక్యూరిటీ సంస్థలు కూడా టెక్నాలజిని అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు. కాగా సాయంత్రం జరిగిన ముగింపు వేడుకల్లో ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో అనేక ప్రభుత్వ రంగ, ప్రైవేటు సంస్థలకు ప్రైవేటు సెక్యూరిటీ సంస్థలు అందిస్తున్న భద్రతను కొనియాడారు. కార్యక్రమంలో సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డితోపాటు అదనపుకొత్వాల్ విక్రంసింగ్‌మాన్ హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శేఖర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ కల్నల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సహజ వనరుల పునరుద్ధరణ కోసమే హైడ్రా

## మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టీకరణ

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** ప్రకృతి ప్రసాదించిన సహజ వనరులను రక్షించుకోకపోతే పర్యావరణ విధ్వంసానికి దారి తీస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు హెచ్చరించారు. నదులు, చెరువులు, వాగులు, అడవులు ప్రతీది మానవాళి మనుగడకు అవసరమైనదే అని ఆయన అన్నారు. శుక్రవారం బంజారాహిల్స్‌లో జరిగిన గృహ పర్యావరణ సంస్థ నిర్వహించిన సదస్సులో ఆయన ప్రసంగించారు.

మనం సాధించిన అభివృద్ధితో పాటు జీవావరుణానికి అపార నష్టం జరుగుతోందని ఇప్పటికే ప్రపంచ దేశాలన్ని గుర్తించాయన్నారు. వేగంగా జరుగుతున్న పర్యావరణ మార్పులను నియంత్రించేందుకు వ్యక్తిగత స్థాయిలో, ప్రభుత్వ పరంగా నియంత్రణ చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. చెరువులు, వర్షపు నీటి నాలాలు, నదులను కాపాడేందుకు సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం హైడ్రా విభాగాన్ని ఏర్పాటు చేసి దిద్దుబాటు చర్యలకు పూనుకుంటోందని వెల్లడించారు. నాలాలు, చెరువులు, ఆక్రమణలకు గురికావడం వల్ల వరద నీటి ముంపు సమస్య తలెత్తుతోందని తెలిపారు. నిర్లక్ష్యం చేస్తేఈ సమస్య మరింత తీవ్ర రూపం దాల్చి పరిస్థితి చేయిదాటి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఫ్యూచర్ సిటీ అత్యాధునిక టెక్నాలజీతో కార్బన్ రహిత నగరంగా రూపొందుతుందని వెల్లడించారు.

ఫ్యూచర్ సిటీఇ సహకారం అందించాల్సిందిగా మహీంద్ర యూనివర్సిటీని కోరామని గృహ సంస్థ కూడా చేతులు కలిపి పర్యావరణహిత నగరానికి దోహదపడాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఇదంతా కొత్త ఉద్యోగాల సృష్టికి, స్థిరమైన అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. నవోదయ విద్యాసమితీ సంస్థలు రూపొందించిన సస్టెయినబుల్ ఇనిషియేటీవ్స్ సంకలనాన్ని మంత్రి ఆవిష్కరించారు. బెంగుళూరు మెట్రో రైల్ ప్రాజెక్టు డైరక్టర్ రాధాకృష్ణ రెడ్డి మాట్లాడుతూ తమ అవసరాలకు తగిన స్థాయిలో పునరుత్పాదక ఇంధనాన్ని సోలార్ ఎనర్జీ రూపంలో తయారు చేసుకుంటున్నామన్నారు. గృహ సంస్థ ప్రతినిధులు సంజయ్ సేథ్, షబానా బస్సీలు ఈ సందర్భంగా ప్రసంగించారు.

# జమ్మూకాశ్మీర్ ఓటర్లు వేర్పాటువాదమా? అభివృద్ధా?

## రెండింటిలో ఏదో ఒకటి ఎంచుకోవాలి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కశ్మీర్ ఒకప్పుడు ఏర్పాటు వాదం, ఉగ్రవాదానికి కేంద్రంగా ఉండేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జమ్మూలో విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ జమ్ముకశ్మీర్‌ను భవిష్యత్తులో అంధకారంలోకి నెట్టేందుకు కుట్ర జరుగుతుందన్నారు.

దీని వెనుక ఎవరు ఉన్నారో అందరికి తెలుసునన్నారు. వారి కుట్రలను బిజెపి ఓడిస్తుందన్నారు. యువత ప్రయోజనాల కోసం మా పార్టీ పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఎన్‌సి ఉపాధ్యక్షులు ఒమర్ అబ్దుల్లా మధ్య పొత్తులో తీవ్రవాదం ఏర్పాటు వాదాన్ని పునరుద్దరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

సమాజంలోని వివిధ వర్గాల ప్రజలతో సంప్రదింపులు జరిపి జమ్ముకశ్మీర్ కోసం బిజెపి మేనిఫెస్టోను సిద్దం చేస్తుందన్నారు.

సమాజంలోని ప్రతి వర్గానికి సాధికాతర కల్పించాలని బిజెపి భావిస్తుందన్నారు. మేనిఫెస్టోలో మహిళలు, రైతులు, పేదలు అణగారిన వర్గాలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నది

మా ప్రాధాన్యత అన్నారు.

వలస వచ్చిన కశ్మీర్ పండిట్లహక్కులను పునరుద్దరించడం కూడా పార్టీ ఏజెండాలో అగ్రస్థానంలో ఉందన్నారు.

ఈ ఎన్నికలు పాకిస్టాన్ డిజైన్‌లు, పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా జనిగిన మిషన్ అన్నారు.

ఆర్టికల్ 370ని రద్దు చేసిన తరువాత మొదటి అసెంబ్లీ ఎన్నికలు అన్నారు.

# బిఆర్ఎస్ రైతులకు చేసింది శూన్యం




గాంధీభవన్‌లో శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ తొమ్మిదిన్నర యేళ్ల పాలనలో చేసింది శూన్యం అని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శించారు. గాంధీభవన్‌లో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలోకి కెసిఆర్ రావడం అంటే నవ్వొస్తున్నదని అధికారంలో ఉండగా ఎప్పుడైనా నువ్వు ప్రజలను కలిశావా అని నిలదీశారు. ప్రతిపక్షంలో ఉండి ప్రజల సమస్యలను కూడా గుర్తించడంలేదని తెలంగాణలో రివర్స్ పాలిటిక్స్ నడుస్తున్నాయని ఆయన భాష్యం చెప్పారు. ప్రజలను కెసిఆర్ కలువలేదు ఆయన మంత్రి మండలినే కలవకపోయేదని ఆయన గుర్తుచేశారు. తొమ్మిదిన్నర ఏళ్ళలో ఎన్ని సార్లు మీరు సచివాలయంలోకి వచ్చారని ఆయన ప్రశ్నించారు? తొమ్మిది నెలలలో సచివాలయంకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చిది ఎన్నిసార్లు అనేది లెక్క తేల్చుదామా?అని ఆయన ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించేందుకు అసెంబ్లీ పెట్టుమని ప్రతిపక్షనేత అడుగాలి, కానీ సిఎం రేవంత్‌రెడ్డి శాసనసభ సమావేశపరిచి సభలకు ప్రతిపక్షనేత హాజరుకావాలని ప్రజల పక్షాన వాకాల్తా తీసుకోవాలని కోరినా కెసిఆర్ హాజరుకావడంలేదు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో ప్రతిపక్ష నేతలకు కనీసం కలిసే అవకాశం కూడా ఇవ్వలేదని ఆయన ఆవేదన చెందారు. రుణమాఫి సమస్యలకు కెసిఆర్ కారణం అని ఆయన ఆరోపించారు. రైతుకు మేలు చేసేందుకు ఇంటింటికి సర్వేచేస్తున్నదని 12వేల కోట్లు రుణం తీర్చడానికి బ్యాంకుల వద్ద ఉన్నాయని ఆయన తెలిపారు. రాహుల్‌గాంధీని హరీష్‌రావు కొండగల్‌రా ఇటురా అటురా అని పిలిచే స్థాయా అని జగ్గారెడ్డి నిలదీశారు. నీకు సమాధానం చెప్పడానికి మా సిద్దిపేట రైతులు లేరా మా స్టేట్ లీడర్లు లేరా రాహుల్‌గాంధీ కావాలా కోదండరెడ్డి అన్వేష్‌రెడ్డిలను సిద్దిపేటకు పంపిస్తాం ఏం కావాలో చెప్పుకో అని నిలదీశారు. రాహుల్‌గాంధీ గురించి మళ్లీ మాట్లాడితే నా లాంగ్వేజి మారు తుంది అని ఆయన అన్నారు. హరీశ్‌రావుకు లెక్కలు రావు ఫైనాన్స్ మినిస్టర్ అయిండు. మేనమామ చెప్పింది చేయడమే హరీశ్‌రావు పని అని ఆయన అన్నారు. రాహుల్‌గాంధీ వరంగల్ వస్తారు అసలు సంబరాలు అక్కడే జరుగుతాయి అని ఆయన తెలిపారు. తొమ్మిదిన్నరేళ్లలో వ్యవసాయ శాఖను బిఆర్ఎస్‌పాలను దెబ్బతీశారు.



కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి

## పాఠ్య ప్రణాళికపైనే ఆధారపడిన దేశాభివృద్ధి

### ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి

**హైదరాబాద్ (చార్మినార్), ఆగస్టు 30, ప్రభాతవార్త :** పాఠ్య ప్రణాళికపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ సిటీ కళాశాలలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అధ్యాపకులకు ఆరు రోజుల పాటు నిర్వహించిన ఫ్యాకల్టీ దెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచమంతా వేగంగా మారుతున్నప్పుడు విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళికలకు అనుగుణంగా మన పాఠ్య ప్రణాళికలు మార్చుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఆచార్య పార్థ సారథి మాట్లాడుతూ సివిల్ సర్వీస్ పరీక్షలో విద్యార్థులు ఎక్కువ మంది పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌ని ఐచ్ఛిక అంశంగా ఎంపిక చేసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్, కన్వీనర్ డా.శంకర్, డి.విప్లవ దత్ శుక్లా, డి.యాదయ్య, డి.ఆది రమేష్, డి.రవీంద్ర బాబుతో పాటు నలబై మంది అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పిఇసెట్-2024 ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్

### 3 వరకు దరఖాస్తుల స్వీకరణ.. 4, 5 తేదీల్లో వెబ్‌ఆప్షన్లు

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ (పీఈ) సెట్-2024 ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగి నేటి(ఆగస్టు 31) నుంచి ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 3 వరకు అభ్యర్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు పీఈసెట్-2024 అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 3న కౌన్సెలింగ్‌కి అర్హత కలిగిన వారి పేర్లను ప్రకటిస్తారు. సెప్టెంబర్ 4,5 తేదిల్లో వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి అవకాశమిచ్చారు. సెప్టెంబర్ 6న వెబ్ ఆప్షన్లకి ఎడిట్ సౌకర్యం కల్పించారు. సెప్టెంబర్ 8న ఫైనల్ ఫేజ్ సీట్ల అలాట్‌మెంట్ చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు సెప్టెంబర్ 9 నుంచి 12 వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ట్యూషన్ ఫీజు చెల్లించి కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని తెలిపారు.

## ఇంటర్ అడ్మిషన్ల గడువు మరోసారి పొడిగింపు

### సెప్టెంబరు 7 వరకు అవకాశం

### ప్రభుత్వ కాలేజీల్లో ఇప్పటివరకు 90వేలు చేరిక

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకి రెండో విడత అడ్మిషన్లకి మరోసారి గడువు పొడిగించారు. ఇప్పటికే రెండో విడతలో గడువును రెండుసార్లు పొడిగించగా.. ఇప్పుడు మూడోసారి పొడిగిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 90 వేల మంది విద్యార్థులు చేరారు. ఇంటర్ మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియ జూన్ 30తో ముగిసింది. దాంతో రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియను జులై 31 కొనసాగిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకోగా.. అడ్మిషన్లకి ఎక్కువ విద్యార్థులు గడువు కోరుతున్నారని రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియను ఈ నెల 20 వరకు పొడిగించారు. ఆ తరువాత గడువును రెండోసారి ఈ నెల 31 వరకు గడువును పెంచగా ఇప్పుడు మూడోసారి సెప్టెంబర్ 7 వరకు గడువును పెంచినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లు పూర్తయి.. జూన్ 1 నుంచే క్లాసులను కూడా ప్రారంభించాయి. కానీ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ల ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉంది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలే జీల్లో 2024-25లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం మే 8న ఇంటర్ బోర్డు అడ్మిషన్ల షెడ్యూల్‌ను జారీ చేసింది.. అప్పటి నుంచి అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతూనే ఉంది.

## ఆహార పంటల వృద్ధి రేట్‌లో తెలంగాణ టాప్

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** ఆహార పంటల ఉత్పత్తిలో తెలంగాణ 16.42 శాతం వృద్ధి రేటును సాధించి దేశంలో అగ్రస్థానంలో నిలిచింది. ఆహార పంటలను అత్యధికంగా పండించే పంజాబ్, హర్యానా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలను వెనక్కి నెట్టి తెలంగాణ వాటి స్థానాన్ని ఆక్రమించింది. 2018-19 నుండి 2023-24 వరకూ వ్యవసాయ పంటల ఉత్పత్తికి వృద్ధి రేటుకు సంబంధించిన నివేదికను కేంద్రం విడుదల చేసింది. ఈ నివేదికలో వెల్లడించిన వివరాల ప్రకారం ఆహార పంటల ఉత్పత్తి వృద్ధి రేటులో 7.11 శాతంతో తర్వాత రెండో స్థానంలో మహారాష్ట్ర నిలిచింది. మిగిలిన బీహార్‌లో 5.14 శాతం, మధ్యప్రదేశ్ 4.35 శాతం, కర్నాటక 3.18 శాతం, ఉత్తరప్రదేశ్ 1.65 శాతం, పంజాబ్ 0.66 శాతం, హర్యానా 0.34 శాతం, పశ్చిమబెంగాల్ 0.14 శాతంవృదిధ రేటును నమోదు చేశాయి.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య



నవీన్(ఫైల్)

**సిద్దిపేట రూరల్ (దుబ్బాక), ఆగస్టు 30, ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందులతో జీవి తంపై విరక్తిచెంది ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాకలోని శుక్రవారం చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్ఐ వి.గంగ రాజు వివరాల ప్రకారం.. దుబ్బాకలో నివాసముంటున్న తుమ్మ రాజలింగం అనే వ్యక్తి బీడీ ప్యాకింగ్‌చేస్తూ భార్య, కుమారుడు నవీన్‌తో జీవనం సాగిస్తు న్నారని తెలిపారు. నవీన్‌కు 4 యేండ్ల క్రితం వివాహం జరగగా నవీన్ కుటుంబపోషణ కోసం వివిధ పనులు చేసినప్పటికీ సరైన ఆదాయం రాలేదు. దీంతో అప్పులు చేసినట్లు తెలిపారు. గురువారం రాత్రి ఇంట్లో తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసిన అనంతరం తన గదిలోకి వెళ్లి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం తల్లిదండ్రులు ఎంతగా పిలిచినా గది తలుపులు తీయకపోవడంతో స్థానికుల సహాయంతో గది తలుపులు తెరవగా ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ డంతో పోలీసులకు సమాచారం అందించారు. మృతుని తండ్రి రాజలింగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## మెట్రో ప్రయాణికులకు ఉచిత పార్కింగ్ సౌకర్యాన్ని కల్పించండి

### ఎండి ఎన్వీఎస్‌రెడ్డికి ఎఐవైఎఫ్, డివైఎఫ్ఐ, పివైఎల్ యువజన సంఘాల వినతి




మెట్రోరైలు ఎండి ఎన్వీఎస్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందిస్తున్న యువజన సంఘాల నేతలు

**హైదరాబాద్ (బేగంపేట) ఆగస్టు 30, ప్రభాతవార్త:** మెట్రోరైలు ప్రయాణీకుల నుంచి ఎలాంటి పార్కింగ్ ఛార్జీలు వసూళ్లను మెట్రో సంస్థ, ఎల్ అండ్ టీ సంస్థలు తక్షణమే ఉపసంహరించు కోవాలని, మెట్రో ప్రయాణీకులకు పార్కింగ్ సౌకర్యాన్ని ఉచితంగా కల్పించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర, వర్కింగ్ ప్రసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోటా రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జావీద్, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రదీప్‌లు డిమాండ్ చేసారు. బేగంపేట లోని మెట్రో కార్యాలయంలో శుక్రవారం మెట్రో మేనేజింగ్ డైరక్టర్ ఎన్వీఎస్ రెడ్డిని కల్సి యువజన సంఘాల బృందం వినతిపత్రం అంద జేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్రో ప్రయాణీకులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత మెట్రో సంస్థదే అని అన్నారు. ప్రభుత్వ భూములను ఉచితంగా తీసుకుని వాటిలో ఎటువంటి కనీస వసతులు కల్పించకుండా, ప్రయాణీకులు వాహనాలు నిలిపితే పార్కింగ్ ఛార్జీల పేరుతో దండుకోవడం సరికాదన్నారు. ప్రయాణీకుడు అప్పటికే వందల రూపాయలు ఛార్జీలు మెట్రో ట్రైన్‌కి చెల్లిస్తున్నారని, మళ్లీ పార్కింగ్ పేరుతో ఛార్జీలు వసూలే చేయడం అది కూడా రవాణా ఛార్జీలతో సమానంగా అధిక మొత్తంలో వసూలు చేయడం దుర్మార్గమని వారు పేర్కొన్నారు. తక్షణమే నాగోల్ మియాపూర్ మిగిలిన అన్ని స్టేషన్లలో ఉచిత పార్కింగ్ కల్పించాలని వారు డిమాండ్ చేసారు. దీనిపైన సానుకూల నిర్ణయం తీసుకోకుంటే యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఎల్ అండ్ టీ సంస్థ పరిధిలో అనుబంధ సంస్థ అయిన ట్రాన్సిట్ ఓరియెంటెడ్ డెవలప్‌మెంట్ ద్వారా మెట్రో రైలు సౌకర్యాల నిర్వహణకు సంబంధించిన బాధ్యతలు చూస్తుందని, వారు అన్నారు. అయితే మెట్రో సంస్థ ఎల్ అండ్ టీ సంస్థకు 30 సంవత్సరాల లీజు అగ్రిమెంట్ ఇచ్చిందని, నిబంధనలకు లోబడే నిర్వహణ విషయంలో ఎల్‌అండ్‌టీ వ్యవహరించాలి కానీ నిబంధనలకు విరుద్దంగా పార్కింగ్ ఛార్జీలు వసూళ్లు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఛార్జీలు వసూళ్లు చేయాలంటే పార్కింగ్ స్థలంలో పూర్తి స్థాయి మౌళిక సదుపాయాలు కల్పించాలని, షెడ్డు, సీసీ కెమెరాలు, టాయ్‌లెట్లు, సెక్యూరిటీ తదితర సౌకర్యాలు కల్పించకుండా ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అయినా వసూళ్లపై వెనక్కి తగ్గకపోతే సెప్టెంబరు 1న ఛలో నాగోల్ మెట్రో స్టేషన్ పిలుపు నిచ్చి ఆందోళణ చేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మెట్రో నిర్వహణ సంస్థ ఎల్ అండ్‌టీ యాజమాన్యంతో చర్చిస్తామని, సానుకూలంగా ప్రయా ణికుల అభిప్రాయం మేరకు నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్, అనిల్‌కుమార్, హష్మీబాబు, రవి కుమార్, బిఎస్ కృష్ణ, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## రిమాండ్ ఖైదీ ఆత్మహత్య

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), ఆగస్టు 30, ప్రభాతవార్త:** రిమాండ్ ఖైదీ ఆత్మహత్య చేసుకున్న సంఘటన బోరబండ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చర్లపల్లి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ప్రశాంత్ గత రెండు రోజుల క్రితం అనారోగ్య సమస్యలతో ఎర్రగడ్డ ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు వార్డులో ఎవరూలేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆసుపత్రి సిబ్బంది బోరబండ పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమితనతం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## డెంగ్యూ జ్వరంతో మహిళ మృతి

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తడకపల్లి గ్రామానికి చెందిన సుతారి కనకలక్ష్మి(28) డెంగ్యూజ్వరంతో మృతి చెందినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. రెండు నెలల క్రితం డెంగ్యూ జ్వరంతో బాధ పడుతున్న కనకలక్ష్మికి సిద్దిపేట ప్రైవేటు ఆసుపత్రిలో చిక్సిత అందించారు. అయినా జ్వరం తగ్గకపోవడంతో హైదారాబాద్‌లోని వివిధ ప్రైవేటు అసుపత్రుల్లో చికిత్స అందించిన జ్వరం తగ్గకపోవడంతో గురువారం రాత్రి మృతి చెందారు. కనకలక్ష్మి ప్రాణాన్ని కాపాడుకోవడానికి రూ.25 లక్షల కుపైగా అప్పుచేసి చికిత్సలు చేయించిన ఉపయోగం లేకపోయింది. మృతురాలికి ఇద్దరు కుమారులు సాత్విక్(9), చేతన్(7) భర్త నర్సింలు ఉన్నారు.

## బిసి గురుకుల వ్యవసాయ మహిళా డిగ్రీ కాలేజీలో అడ్మిషన్ల నోటిఫికేషన్

### రేపటి నుంచి 31 వరకు

### ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు అవకాశం

### బిసి గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ వ్యవసాయ మహిళా డిగ్రీ కాలేజీలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం దరఖాస్తు గడువును పెంచారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను సెప్టెంబర్ 15 వరకు స్వీకరించనున్నట్టు బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బి సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 12 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించడం ప్రారంభించారు. మొదట దరఖాస్తులను ఈ నెల 31 వరకు స్వీకరించనున్నట్టు ప్రకటించినప్పటికీ.. విద్యార్థినులు, వారి తల్లిదండ్రుల నుంచి విజ్ఞప్తులు రావడంతో బీఎస్సీ (హానర్స్)లో ప్రవేశాలను చేపట్టడానికి సెప్టెంబర్ 15 వరకు గడువును పెంచి నట్టు తెలిపారు. బీఎస్సీ(హానర్స్)లో ప్రవేశాలకోసం 2024-25లో ప్రభు త్వం నిర్వహించిన ఈఏపీ సెట్-2024లో అర్హత సాధించిన విద్యార్థినులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈఏపీ సెట్- 2024లో వచ్చిన ర్యాంక్ ఆధారంగా రిజర్వేషన్ల ప్రకారం అడ్మిషన్లను ఫైనల్ చేయను న్నారు. కరీంనగర్, వనపర్తిలో ఉన్న మహిళా డిగ్రీ కాలేజీల్లో అడ్మి షన్లను చేపడుతున్నట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారి తల్లి దండ్రుల వార్షికాదాయం రూ. 1,50 లక్షలకి.. పట్టణ ప్రాంతాల్లో నివసించే వారి వార్షికాదాయం రూ. 2 లక్షలకి మించకుండా ఉన్నవారు దరఖాస్తుకు అర్హులుగా ప్రకటించారు. దరఖాస్తు చేసుకోవడంలో ఏమైనా సందేహాలు ఉంటే కార్యాలయ పనివేళల్లో 040-23328266 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బి సైదులు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.



బాధితుల నుంచి వివరాలు సేకరిస్తున్న పోలీసులు

## రుద్రారంలో దొంగల బీభత్సం

### మాజీవైస్ యంపిపి ఇంట్లో 19 తులాల బంగారం, 10 తులాల వెండి చోరీ

**పెద్దేముల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలోని రుద్రారంలో గురువారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. మాజీ మునిసిపల్ చైర్మన్, ప్రస్తుత తట్టెపల్లి పిఏసిఎస్ చైర్మన్ పి.లక్ష్మారెడ్డి సోదరుడు రుద్రారం గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపిపి పి.గోపాల్‌రెడ్డి అతని భార్య తుంగభద్రతో కలిసి ఈ నెల 28న బుధవారం ఉదయం 6 గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరారు. అక్కడ ఆసుపత్రిలో చూపించుకుని, ఆ తర్వాత యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి బయలుదేరారు. బుధవారం రాత్రి యాదగిరిగుట్టలోనే ఉండి గురువారం సాయంత్రం బయలుదేరారు. అర్ధరాత్రి 12:30 గంటలకు గ్రామానికి చేరుకున్నారు. అయితే అప్పటికే ఇంటితాళం తీసి ఉండటంతో కంగారు పడుతూ మొదటి అంతస్తులోని బెడ్‌రూమ్‌కు వెళ్లి చూడగా బీరువా తాళం పగులకొట్టి అందులో ఉన్న బంగారు అభరణాలు మూడున్నర తులాల నెక్లెస్, మూడున్నర తులాల కంకణాలు, తులం చైన్, మూడున్నర తులాల కొత్త నెక్లెస్, ఆరు తులాల మిరాలదండ, తులం బేబిగాజులు, మూడు మాసాల కమ్మలు, మూడు మాసాల ఉంగరంతోపాటు 10 తులాల వెండి వస్తువులు చోరి అయ్యాయని తెలిసి గోపాల్‌రెడ్డి, అయన భార్య తుంగభద్ర పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాండూరు డిఎస్‌పి బాలకృష్ణరెడ్డి, రూరల్ సిఐ అశోక్‌గౌడ్‌తోపాటు ఎస్ఐ గిరి ఘటనాస్థలాన్ని పరిశీలించారు. అనంతరం డాగ్ స్కాడ్, క్లూస్‌టీంతో ఆయా పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అయితే దొంగలు చోరీ చేసిన తరువాత వెనుక భాగం గోడపై నుంచి దూకి పారిపోయారు.

వికారాబాద్ జిల్లా సిసిఎస్ (సెంట్రల్ క్రైమ్ స్పెషల్) సిఐ బలవంతయ్య సిబ్బందితో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. దొంగతనానికి సంబందించి వివరాలను బాధితులను అడిగి తెలుసు కున్నారు. అయితే సీసీ కెమేరాలు ఏర్పాటు చేసి ఉంటే దొంగలు త్వరగా దొరికే వారని పలువురు చెబుతున్నారు. భాధితుడు గోపాల్‌రెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఇంజినీరింగ్ విద్యార్థులకు స్కిల్స్ పెంపుపై ప్రత్యేక దృష్టి

### త్వరలో ప్రిన్సిపాళ్లు, డీన్‌లతో ఉన్నత విద్యామండలి సమావేశం

### యుజిసి, ఎఐసిటిఇ చైర్మన్లతో ఉన్నత విద్యామండలి చైర్మన్ భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకి నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యను అందించడం కోసం తెలంగాణ ఉన్నత విద్యా మండలి చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల ప్రిన్సిపాల్స్, డీన్స్‌లతో ఏఐసీటీఈ ఉన్నతాధి కారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయనుంది. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ ఢిల్లీ వెళ్లి యూజీసీ ఛైర్మన్‌తోపాటు బార్ కౌన్సిల్ అధికారులతోపాటు ఏఐసీటీఈ ఛైర్‌పర్సన్‌ను కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలను వారితో చర్చించినట్టు తనను కలిసిన విలేకరులతో ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి పంచుకున్నారు. తెలంగాణలో ఇంజనీరింగ్ విద్యలో ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని.. ఈ నేపథ్యంలో విద్యార్థులకి నాణ్యమైన విద్యను అందించడం కోసం కృషి చేయాలని భావిస్తున్నారు. ఇందుకుకోసం ఏఐ సీటీఈ ఉన్నతాధికారుల సహాయం కోరగా.. అందుకు వారు కూడా అంగీకరించినట్టు తెలిపారు. రాష్ట్రంలోని ఇంజి నీరింగ్ విద్యార్థుకి వారి స్కిల్స్ పెంపొందించేలా రాబోయే రోజుల్లో ఇంటర్న్‌షిప్స్, ప్రాజెక్టులు, అలాగే పరిశ్రమలతో ఇంజనీరింగ్ కాలేజీల అనుసంధానం తదితర అంశాలను చర్చించను న్నారు. ఇందుకు కోసం జాతీయస్థాయిలోని ఏఐసీటీఈ ఉన్నతాధికారులతో ఇంజనీరింగ్ కాలేజీల ప్రిన్సిపాల్స్, డీన్స్‌కి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. అలాగే పీహెచ్‌డీ అడ్మిషన్లలో ఉన్న సమస్యలను యూజీసీ ఛైర్మన్‌తో చర్చించినట్టు తెలిపారు. పీహెచ్‌డీ అడ్మిషన్లతోపాటు గైడ్ల ఏర్పాటు అంశాలను కూడా వారితో చర్చించినట్టు తెలిపారు. కొన్ని డిస్టెన్స్ యూనివర్సిటీలకీ జారీ చేస్తున్న సర్టిఫికెట్స్‌కి గుర్తింపు లేకపోడాన్ని కూడా వారు ఈ సందర్భంగా ప్రస్తావించారు. అలాగే రాష్ట్రంలోని కొన్ని లా కాలేజీలకి సంబంధించిన అప్రూవల్స్ పెండింగ్‌లో ఉన్న విషయాలను బార్ కౌన్సిల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా అందుకు వారు సానుకూలంగా స్పందించినట్టు ఛైర్మన్ లింబాద్రి తెలిపారు.

## సాగుకు 4 వేల మెగావాట్ల సౌరవిద్యుత్

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** తెలంగాణలో వ్యవసాయం నిమిత్తం 4 వేల మెగా వాట్ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్ యూనిట్ల ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అన్ని రాష్ట్రాలకూ కలిసి ఇంత వరకూ 8112 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ప్లాంట్లకు అనుమతి ఇవ్వగా, అందులో అత్యధికంగా తెలంగాణకు 4 వేల మెగావాట్ల యూనిట్లను మంజూరు చేసింది. ఒక్కో రైతు లేక ఇతర రైతులతో కలిసి 0.5 మెగా వాట్ల నుండి 2 మెగా వాట్ల వరకూ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన యూనిట్లను ఏర్పాటు చేసుకునే వీలుంది. ఇందుకు అనుగుణంగా తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు సబ్ స్టేషన్ల వారీగా ఎంత సామర్థ్యం వరకూ రైతులు సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునే అవకాశం ఎంత వరకూ ఉందో అనే వివరాలను తమ వెబ్ సైట్లలో అందుబాటులో ఉంచాల్సి ఉంటుంది. ఇక అసక్తి కలిగిన రైతులు మెగా వాట్‌కు 5 వేల రూపాయలకు మించకుండా పీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను వ్యవసాయ వినియోగానికి పోను మిగిలిన కరెంట్‌ను తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థలు రైతుల వద్ద నుండి విధిగా కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇందుకు గాను యూనిట్ విద్యుత్‌కు 3.13 రూపాయల చొప్పున రైతులకు పంపిణీ సంస్థలు చెల్లించాల్సి ఉంది.



ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుదారులను కలిసి సమస్యలు తెలుసుకుంటున్న డా.జి.చిన్నారెడ్డి.

## 'ప్రజావాణి'కి 680 దరఖాస్తులు


**హైదరాబాద్(బేగంపేట) ఆగస్టు 30, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 680 దరఖాస్తులు అందాయని అధికారులు తెలియజేసారు. శుక్రవారం వచ్చిన దరఖాస్తులలో ఎస్సీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 215 దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సంబంధించి 98, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 94, మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 90, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 64, ఇతర శాఖలకు సంబంధించి 119 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## ఎక్సైజ్ శాఖ యంత్రాంగానికి టి-న్యాబ్ మార్గదర్శనం

### నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై దాడులు

### తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు

**హైదరాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలని ఇచ్చిన ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ హైదరాబాద్, రంగారెడ్డి ఎస్టీఎఫ్ టీంలకు టీజీ న్యాబ్ ఎస్పీలు చైతన్య, సీతారామ్ పలు సూచనలు, సలహాలు అందించారు. శుక్రవారం ఆబ్కారీ భవన్‌లో ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. డ్రగ్స్ కోసం దాడులు, తనిఖీలు నిర్వహించే సమయంలో నేరస్తులను ఎలా గుర్తించాలి, డ్రగ్స్‌ను ఎలా వినియోగిస్తారు, ఎక్కడ తీసుకుంటారు, డ్రగ్స్ తీసుకున్న వారి ప్రవర్తన ఏ విధంగా ఉంటుంది. వారిని ఎలా గుర్తించాలి వారిపై 12 బ్యారెల్ డ్రగ్ డిటెక్షన్ కిట్స్‌తో ఎలా పరీక్షలు నిర్వహించాలి అనే విషయాలను టీజీ న్యాబ్‌కు సంబంధించిన అధికారులు వివరించారు. డ్రగ్స్ డిటెక్షన్ కిట్‌తో పరీక్షలు నిర్వహించినప్పుడు పాజిటివ్ వస్తే ఏమి చేయాలి నెగెటివ్ వస్తే ఏమి చేయాలి అనే విషయంపై కూడా ఎక్సైజ్ పోలీసులకు వివరించారు. వీటితో పాటు డ్రగ్స్‌పై టీజీ న్యాబ్‌తో కలిసి ఎక్సైజ్ శాఖ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించడానికి అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని డైరెక్టర్ అధికారులను ఆదేశించారు. తనిఖీలు చేస్తున్నప్పుడు వారిలో మహిళలు ఉంటే మర్యాదగా వ్యవహరించాలనీ, దాడులు చేసే సమయంలో మహిళా కానిస్టేబుల్స్‌తో మాత్రమే తనిఖీ చేయాలని సూచించారు. తనిఖీలకు వెళ్లే ముందు పరిసరాలను తమ ఆధీనంలోకి తీసుకోవాలనీ, ఎంట్రెన్స్, ఎగ్జిట్‌ను ఆధీనంలోకి తీసుకున్న తరువాత పార్కింగ్ ప్రదేశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. టీజీ న్యాబ్ ఇచ్చిన సూచనలను ఎక్సైజ్ శాఖ యంత్రాంగం అవగాహన చేసుకోని మంచి ఫలితాలను సాధించాలన్నారు.




**KYC స్టేటస్ పరీక్షించేందుకు సులువైన అంచెలు:**

1. మీ మ్యూచువల్ ఫండ్ యొక్క వెబ్‌సైట్‌ని లేదా mutualfundssahihai.comని సందర్శించండి
2. 'KYC స్టేటస్' లింకుపై చూడండి
3. మీ పెర్మనెంట్ అకౌంట్ నెంబర్ (PAN) వేయండి
4. మీ 'KYC స్టేటస్' చూపబడుతుంది

సందర్శించండి: mutualfundssahihai.com

మమ్మల్ని ఫాలో కండి:

'కెవైసి స్టేటస్'
చెక్ చేసేందుకై
స్కాన్ చెయ్యండి

MUTUAL FUNDS
నిజమే మరి

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు మార్కెట్‌లోని సంక్షోభాలకు లోబడి ఉంటాయి, స్కీముకి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్‌నీ జాగ్రత్తగా చదవండి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14